సంపుటము IV
నెం. 2

21 మార్చి, 1990
బుధవారము
(శక సం. 1911,
ఫాల్గు.౨౦ - 30)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | .. | 103 |
| 2. | స్వల్ప వ్యవధి ప్రశ్న | .. | 150 |
| 3. | సభా కార్యక్రమము | .. | 61 |
| 4. | రూలు - 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము: తిరుమల తిరుపతి దేవస్థానము హుండీ నుండి నగదు, బంగారు నగల అపహరణ గురించి. | .. | 64 |
| 5. | సభా సమక్షమున వుంచిన పత్రములు | .. | 168 |
| 6. | ప్రభుత్వ రంగ సంస్థల సమితి (1989-90) నివేదికలను సభా సమక్షములో వుంచుట. | . | 168 |
| 7. | 1990-91 సంవత్సరానికి బడ్జెట్‌పై సాధారణ చర్చ. | .. | 169 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది

1991.

J. No. 73

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | | శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకటస్వామిరెడ్డి |
| | | శ్రీ డి. శ్రీపాదరావు |
| | | శ్రీ కె. కళావెంకటరావు |
| | | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | | శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | | శ్రీ పి.జి.కె.ఎల్.ఎన్.వి. రాఘవ శర్మ |
| | | శ్రీ వి.కె. భాస్కరరావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ ఏ. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | | శ్రీ జి.వి. రామారావు |
| | | శ్రీ కె. రంగారెడ్డి |
| | | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ ఎం. హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(రెండవ సమావేశము: ఆరవ రోజు)

బుధవారము, 21 మార్చి, 1990

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద అనుబంధ పథకాలు

61–

*294– శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నీటిని పొదుపుచేసి, చిట్టచివరి ప్రాంతములకు అందించుటకై శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద అనుబంధ పథకాలను చేపట్టుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, ఈ పథకములు ఎప్పటికి కార్యరూపమునకు వచ్చును?

ముఖ్యమంత్రి తరఫున, పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఆర్· చెంగారెడ్డి):–

(అ) అవునండీ·

(ఆ) సవివరమైన పరిశీలనలు, అంచనాలు తయారు చేయడం పూర్తయిన తర్వాత పథకాలను చేపట్టడం జరుగుతుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, శ్రీరామసాగర్ ప్రాజెక్టు క్రింద దాదాపు 80 శాతం నీళ్ళు వృధాగా గోదావరిలో కలుస్తోంది· అనుబంధ పథకాలను తీసుకోవడం కోసం మంత్రిగారు ఒప్పుకొన్నారు· అందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· ఇది వరకే కొన్ని స్కీమ్స్ ఇన్వెస్టిగేషన్ కాబడి శ్రీరామసాగర్ ప్రాజెక్టు సి·ఇ· గారి వద్ద ఉన్న స్కీముల సంఖ్య ఎంత? వీటి కొరకు ఎంత డబ్బు ఈ బడ్జెటులో కేటాయించారు?

శ్రీ ఆర్· చెంగారెడ్డి:– ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు 15 సప్లిమెంటేషన్ స్కీమ్స్ తీసుకోవడం జరిగింది· వాటిని ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ కొరకు పంపించడం కూడా జరిగింది· ఆ మొత్తం 15 స్కీముల వివరాలు నా వద్ద ఉన్నాయి· చదివి వినిపిస్తాను·

* An Asterisk before the name indicates confirmation by the Member.

# LIST OF SUPPLEMENTATION SCHEMES SO FAR IDENTIFIED IN THE SRIRAMASAGAR PROJECT COMMAND AREA

1. Constructing Feeder Channel from Venkatadri Cheruvu, Yamapur (v) on D/25 at Ch. 170 to feed the tailend ayacut.

2. Constructing Anicut across waste water of Tadlavarse for Venkatraopet (v).

3. Constructing Anicut across surplus course of Ellamma Cheruvu and Diversion of waste water into D/40.

4. Constructing Bund on Kudidila Vagu for supply of water to the village of Paidimadugu.

5. Supplementation Scheme to feed the tailend ayacut under 13 R of D/53 in Gullapet (v), Thakkallapally (v) of Jagtial (M).

6. Diversion of water from D/53 to Somanapally (v) of Jagtial (M).

7. Supply of water to the tailend ayacut Nizamabad and Karimnagar Districts.

8. Supplementation Scheme by way of Diverting the surplus waste water of Pedda Cheruvu Erdandi (v) to feed tailend ayacut of D/24.

9. Yeshwantharaopet Scheme for Gopalpur (v) Diversion of surplus water from Yeshwantharaopet Project to feed Bollicheruvu and tailend ayacut of D/53.

10. Supplementation Schemes from Mogilpet Tank to Kindi Cheruvu, Oblapur and Link Channel from Kudi Cheruvu, Oblapur to SDL-9 of D/29.

11. Supplementation Scheme across Peddavagu to link D/29 at Gorepally.

12. Supplementation Scheme across Chilva Kodur Vagu to Link D/64 for supplementing tailend ayacut.

13. Supplementation Scheme across surplus course of Nandi-madaram Tank to supplement the tailend ayacut of L6 - L1 of D/83.

14. Supplementation Scheme at Penchikalpet to supplement the tailend ayacut of L-14 of D/83.

15. Supplementation Scheme across Peddavagu at Regunta (v) to supplement the tailend ayacut of D/29.

దీని కొరకు శ్రీరామసాగర్ ప్రాజెక్టు స్టేజ్ – 1 క్రింద రూ. 4.40 కోట్లు ఎలోకేషన్ చేయబడింది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– ఏ ప్రాజెక్టుకయినా నిర్మాణము చేపట్టడానికి ముందు కమాండ్ ఏరియాను కొంత నిర్ణయం చేస్తారు. క్రమేణా ఆ కమాండ్ ఏరియా తగ్గిపోవడం జరుగుతోంది. కారణాలు ఏమిటి? అలా తగ్గిపోకుండా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటోంది? టేలెండ్ మామూలుగా ప్రతి ప్రాజెక్టు క్రింద డెవలప్ అవుతుంది. ప్రతి సంవత్సరం టేలెండ్ ప్రాంతాలు పెరుగుతున్నాయి. వాటిని సప్లిమెంటేషన్ స్కీమ్స్ క్రింద కానీ, లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ క్రింద కానీ ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టింది. అయితే అవి చేపట్టడానికి డీలోకల్మైజేషన్ క్రింద అన్ కమాండ్ ఏరియాల క్రింద చేయాలని నిర్ణయం ఉంది. అలా చేయడానికి, మార్చడానికి నిబంధనలు అడ్డు వస్తున్నాయి. ఆ నిబంధనలు సడలించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుందా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– టేలెండ్ ఏరియాకు నీటిని సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ సప్లిమెంటేషన్ స్కీమ్స్ కూడా చేపట్టడం జరుగుతోంది. టేలెండ్ ఆయకట్‌లో ఉన్నప్పటికి ప్రాపర్ మెయిన్‌టెనెన్సు లేకపోవడం వల్ల టేలెండ్‌కు చేరడం లేదు. రెండవది. ఎక్కడయినా ప్లైన అనాథరైజ్డ్ కల్టివేషన్‌కు నీరు ఉపయోగించుకొన్నప్పుడు కూడా నీరు టేలెండ్ వరకూ పోవడం లేదు. అందుకొరకు సప్లిమెంటేషన్ స్కీమ్స్ ఇన్వెస్టిగేషన్ చేయడం జరుగుతోంది. ఇన్వెస్టిగేషన్‌లో ఎక్కడయితే ఫిజిబిలిటీ ఉంటుందో అక్కడ వాటిని అన్నిటినీ తీసుకోవడం కూడా జరుగుతుంది. శ్రీరామసాగర్ ప్రాజెక్టు వరల్డ్ బ్యాంకుతో కొంత లింకు ఉంది. వరల్డ్ బ్యాంకు ముందు ఐ.డి. కంప్లీట్ చేసిన తరువాత 1993 వరకూ ఎయిడ్ ఇచ్చారు కాబట్టి అంతవరకూ ఆ ఎయిడ్‌ని రిస్ట్రిక్టు చేయమని అడుగుతున్నారు. కాబట్టి ఏవయినా సప్లిమెంటేషన్ స్కీమ్స్ ఇన్వెస్టిగేషన్ చేసి ఫిజిబిలిటీ ఎంతవరకు ఉంటుందో చూసి పరిశీలన చేస్తాము.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– ప్రతి ప్రాజెక్టు క్రింద కమాండ్ ఏరియా డిక్లేర్ చేసినది ప్రతి సంవత్సరం తగ్గుతూ పోతోంది. 'వాటర్ టి రేటిన్స్' అన్నది ఎవిడెంటిస్ట్

చేసారా? ఐడెంటిఫై చేస్తే ఓవర్‌కమ్ కావడానికి, స్టెబిలైజ్ చేయడానికి తీసుకొన్న చర్యలు ఏమిటి? ఇన్ జనరల్ ప్రతి ప్రాజెక్టు క్రింద జరిగే పరిస్థితి ఉంది.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– సపరేట్ క్వశ్చన్ వేయండి. స్పెసిఫిక్‌గా ఏ ప్రాజెక్టు క్రింద వచ్చింది అనేది ప్రశ్నిస్తే వివరాలు అందజేస్తాను. ఈ ప్రశ్న శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు సంబంధించినది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– శ్రీరామసాగర్ ఆర్.డి.ఎస్. ప్రాజెక్టుగానీ, జూరాల ప్రాజెక్టు కానీ భవిష్యత్తులో నిర్మాణం చేయబోయే ప్రాజెక్టుల క్రింద కానీ సుమారు 50 వేల ఎకరాలకు సాగు అనుకొంటే అది రాను రానూ తగ్గుతూ, తగ్గుతూ 20 వేలకు వస్తున్నది. అటువంటి పరిస్థితిలో దానిని స్టెబిలైజ్ చేయడానికి, కమాండ్ ఏరియా తగ్గకుండా చేయడానికి తగు చర్యలు తీసుకోవాలి. సైంటిఫిక్ మెథడ్స్ కావాలి. నాన్ అయకట్ ఏరియా డెవలప్ అవుతోంది. దాని మీద ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? పిల్ఫరేజ్ జరగకుండా ఉండడానికి, అనాథరైజ్డ్ కల్టివేషన్ జరుగకుండా రైతులను ఆపడానికి సైంటిఫిక్ మెథడ్ సరిగా లేదు అన్నది తెలుసుకొన్నారా?

Mr. Deputy Speaker:- Please put specific question. The question relates to Sriramsagar Project.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– శ్రీరామసాగర్ ప్రాజెక్టు విషయమే కాదు సర్. ప్రతి ప్రాజెక్టు క్రింద వస్తున్నదే.

Mr. Deputy Speaker:- The question pertains to Sriramsagar Project. You come up with a separate question.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– శ్రీరామసాగర్ ప్రాజెక్టు క్రింద ఎంత కమాండ్ ఏరియా ఉంది? లోకలైజ్ అయినది ఎంత? ఎంత డెవలప్ అయింది?

(సమాధానం లేదు)

శ్రీ ఎం. ఓంకార్:– క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయించండి సర్.

Mr. Deputy Speaker:- The question relates to supplimentation Scheme.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– మీరు అది జనరల్ అన్నారు. స్పెసిఫిక్‌గా అడిగాను. కానీ సమాధానం రాలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– సర్, దయచేసి ప్రశ్న మాడండి. నీటిని పొదుపుచేసి చివరి ప్రాంతాలకు సరఫరా చేయుడంకోసం అనుబంధ పథకాలను చేపట్టాలనే ప్రతిపాదన ఉన్నదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద కమాండ్ ఏరియాలో రిడక్షన్ 8.4 లేదు. దీనిలో 7.3 లక్షల ఎకరాలు లోకలైజేషన్ క్రింద వచ్చింది. ఇరిగేషన్ పొటెన్షల్ ఉ. క్రియేట్ చేసింది 6.25 ఎకరాలకు.

శ్రీ జి. నాగిరెడ్డి:– శ్రీరాంసాగర్ టేలెండ్ ఏరియాకు సంబంధించిన ప్రశ్న. ఈ టేలెండ్ ఏరియా అనేది రాష్ట్రంలో అన్ని ప్రాజెక్ట్ల క్రింద సమస్యలను ఎదుర్కొంటూనే వున్నది. ఇది జనరల్ ప్రశ్న అయినా మంత్రిగారు ప్రభుత్వ విధానాన్ని తెలుపవలసిందిగా కోరుతున్నాను. అన్ని ప్రాజెక్ట్ల క్రింద ఈ టేలెండ్ ఏరియా ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడానికి సప్లిమెంటరీ స్కీమ్స్ తీసుకొంటారా? ముఖ్యంగా రాయలసీమలో తుంగభద్రా డ్యామ్ క్రింద అనేకమైన సప్లిమెంటరీ స్కీమ్స్ జాజికొండవాగు డైవర్షన్ స్కీమ్స్ లాంటివి వున్నాయి. ఆ సమాచారం ఇప్పుడు మంత్రిగారి దగ్గర లేకపోవచ్చు. కనీసం ఇప్పుడయినా ఇన్షియేటివ్ తీసుకొని ఆ పథకాలను మంజూరు చేసి ఈ టేలెండ్ ఏరియా ప్రాబ్లమ్స్ సాల్వ్ చేస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఏరియాను బట్టి, అక్కడున్న ప్రాజెక్ట్లను బట్టి ఏ ఏ సప్లిమెంటరీ స్కీమ్స్ తీసుకోవలెనో వాటిని ప్రభుత్వం తీసుకొంటుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆ స్కీమ్స్‌ను ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

శ్రీ డి. శ్రీపాదరావు:– అధ్యక్షా, ఇప్పుడు అనుబంధ పథకాలను తీసుకొన్నారా, లేదా అన్న దాని క్రింద సప్లిమెంటరీ ప్రశ్న ఇస్తే మంత్రివర్యులు దీనికి కమాండ్ ఏరియా క్రింద ఇన్ని లక్షల ఎకరాలు పారుతుందని చెప్పారు. అసలు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద కానీ, కమాండ్ ఏరియా క్రింద కానీ, పోచంపాడు ప్రాజెక్టు దగ్గర కానీ వున్న సిబ్బందికి 7 సంవత్సరాల నుంచి వూరికే జీతాలు ఇస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద వున్న కమాండ్ ఏరియాకు నీరు కావాలంటే ఐ.డి.సి. బోర్‌వెల్ కానీ, వేరే బోర్‌వెల్ కానీ తీసుకొని నీరు అందించే అధికారం ప్రభుత్వానికి లేదు. నా మంథని ప్రాంతంలో వేల ఎకరాల సేద్యం అవుతున్నాయన్నారు కానీ ఒక్క ఎకరం కూడా ఈ కమాండ్ ఏరియా క్రింద సేద్యం గాకుండా నేటి వరకు కూడా అలాగే పడి వున్నది. నంబరు చెబుతాను వ్రాసుకోండి. డి. 83 ఆర్.ఎస్.పి. బోర్ క్రింద సేద్యం గాకుండా వున్నది. ఇప్పటికే కమాండ్ ఏరియాకు నీరు ఇస్తున్నాం అన్నారు. ఏడు సంవత్సరాలు అయింది. తహశీల్ కూడా డబుల్ వసూలు చేస్తున్నారు. మన స్టేట్ వ్యవసాయం మీద ఆధారపడి వున్నది. కమాండ్ ఏరియా వున్న వైపున నీరు యివ్వడం లేదు. కానీ ప్రజలను ఒత్తిడి చేసి తహశీల్ వసూలు చేయడం జరుగుతున్నది. వూరిక జీతాలు ఇచ్చేటందుకు కెనాల్స్ త్రవ్వడం జరుగుతున్నది. ఒరిజినల్ కెనాల్స్‌గాకుండా వున్న వైపున అనుబంధ పథకాలు ఎలా పెడతారు? ఒరిజినల్ కెనాల్స్ లేవు. ఉదాహరణగా శ్రీరాంపూర్ నుండి ఓదేరు వరకు ఒరిజినల్ కెనాల్స్ త్రవ్వినట్లు వ్రాసు కొన్నారు కానీ అక్కడ ఒరిజినల్ కెనాల్స్ లేవు. ఇప్పుడు అది కమాండ్ ఏరియా క్రింద వచ్చింది. ఏమి చేయాలి? వాటి క్రింద ఏమయినా ఎగ్జంప్షన్ ఇచ్చి ఐ.డి.సి. బోర్‌వెల్ తీసుకొని ప్రజలకు లాభం చేయదలచుకొన్నారా లేకపోతే ప్రపంచ బ్యాంక్ ఎయిడ్‌తోటి వున్న ఫస్టు ఫేజ్‌తో వారికి సహాయం చేయదలచుకొన్నారా? ఆఫీసర్లకు వూరిక జీతాలు ఇచ్చే బదులు ఆ డబ్బును ఇంక వేటికయినా పెట్టండి. ఒరిజినల్ కెనాల్‌గుండా కమాండ్ ఏరియాకు నీరు సప్లయ్ అవుతుందా, లేదా? ఆఫీసర్ల మీద చర్య తీసుకోవాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి.– కమాండ్ ఏరియాకు సంబంధించి వాటి కెనాల్స్ సరిగా లేవని గౌరవ సభ్యులు చెప్పారు. 1993–94 సంవత్సరంలో ప్రపంచ బ్యాంక్ ఎయిడ్ క్రింద కొన్ని ప్రోగ్రామ్స్ తీసుకోవడం జరుగుతుంది. కెనాల్స్ సరిగా లేని చోట లైనింగ్ చేయడానికి మొన్ననే 30 కోట్ల రూపాయలను ప్రపంచ బ్యాంక్ ఎయిడ్ క్రింద కేటాయించడం జరిగింది. వాటి లైనింగ్ పనులు కూడా చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు.– మంత్రిగారు 14 లక్షల రూపాయల ఎస్టిమేషన్ వేసి సపరేట్‌గా సాంక్షన్ ఇచ్చినా, ఇప్పటికీ రిపేర్స్ కాలేదు. కనుక కమాండ్ ఏరియా అని ఎలా తీసుకొన్నారు? The World Bank has to think over this. ఏ కెనాల్ రిపేరు గాకుండా, నీరు ఇవ్వకుండా కమాండ్ ఏరియా క్రింద వచ్చింది వాస్తవమా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– ఏదయినా వుంటే వాటిని కూడా పరిశీలన చేసి తగిన చర్య తీసుకొంటాము.

శ్రీ కె. వీరారెడ్డి:– శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద చిన్న, చిన్న, కెనాల్స్ గాకుండా పెద్ద కెనాల్స్ కూడా పూడిపోయాయి. 7, 8 సంవత్సరాల నుంచి వీటి క్రింద చిల్లి పైసా యివ్వడం లేదు. డ్రాఫ్ట్స్ తెగిపోయాయి. వైపన్స్ పగిలిపోయాయి. ఒక్క టేలెండే కాదు, ఒక కెనాల్ క్రింద వున్న 5, 6 గ్రామాలకు కూడా ఈ రోజు వరకు నీరు అందడం లేదు. కొన్ని కేసులు ఎలా వున్నాయంటే కాంట్రాక్టర్స్ కాలువలు పై, పైన త్రవ్వుతున్నారు. కాలువలు లోతుగా త్రవ్వితేనే టేలెండ్ ఏరియాలకు నీరు వెళ్లే అవకాశం వుంటుంది ఇంజనీర్లు ఏమో కాంట్రాక్టర్లది తప్పని చెప్పడం లేదు. నా నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు ఈ రోజు వరకు కూడా నీరు అందని పరిస్థితి వున్నది. ఆఫీసర్ల జీతాలు తప్ప ఒక్క పైసా కూడా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు యివ్వడం లేదు. మొన్న 50 లక్షలు, 60 లక్షలు ఇచ్చి మార్చి 31వ తేదీ లోగా ఖర్చు చేయమన్నారు అక్కడున్న ఇంజనీర్లు అదివరకు వున్న కార్యక్రమాలు తీసుకొని పని చేయకుండా డబ్బును లాప్స్ చేసే పరిస్థితి వున్నది కాబట్టి ఇప్పుడున్న కెనాల్స్‌కు ఇచ్చిన డబ్బును ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ లోగా ఎలా ఖర్చు పెడతారో దయచేసి మంత్రిగారు చెబుతారా? 10 సంవత్సరముల నుండి మా నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు నీరు అందడం లేదు. కనీసం ఇంకో సంవత్సరం లోపల అయినా ఆ టేలెండ్ ఏరియాలకు నీరు ఇస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి.– ఈ కెనాల్స్ విషయంలో అధికారులు తగిన చర్య తీసుకోవడం లేదన్నారు. వాటిని రిపేరు చేయడానికి మార్చి 31 లోగా ఖర్చు పెట్టవలసిన డబ్బు కూడా వాళ్ళు ఖర్చు పెట్టలేదనే సందేహం వెలిబుచ్చారు ఏ అధికారి అయితే నిర్లక్ష్యం చేస్తున్నారో ఆ అధికారి మీద తప్పక చర్య తీసుకోవడం జరుగుతుంది. ఈ డబ్బును మార్చి 31వ తేదీ లోపల ఖర్చు చేయడానికి అధికారులకు ఆదేశాలు యివ్వడం కూడా జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను

శ్రీ టి. క్షేమారెడ్డి – అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్న. అనుబంధ పథకాలు చేపట్టబోయే ముందు, లోకల్ బాడీ ఆయకట్టు ప్రాంతానికి కూడ కాలవల ద్వారా

పవరి ప్రాంతాలకు నీరు అందడం లేదనేది గమనించాలి. ఆ కాలవలు సక్రమంగా త్రవ్వక పోవడంవల్ల నీరు అందడం లేదు. ఆ కాలవలను సక్రమంగా త్రవ్వి నీరు అందించే ఏర్పాటు చేస్తారా? రెండవది, యీ కాలవల మరమ్మత్తు కొరకు ఎకరానికి ఎంత ఖర్చు పెడుతున్నారు? వాస్తవంగా ఖర్చు పెట్టవలసిన ఆ డబ్బు నుండి యీ కాలవల మరమ్మత్తుకు ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా అనేది మంత్రిగారు స్పెసిఫిక్‌గా తెలియజేయాలి.

శ్రీ ఆర్. వెంగారెడ్డి:-- వారు అడిగిన మొదటి ప్రశ్నకు, యింతకు ముందే సమాధానము చెప్పాను. ఈ కాలవ సరిగా లేదనే మాట వాస్తవం. వాటిని వైడన్ చేయడానికి మేంటేన్ చేయడానికి వరల్డ్ బ్యాంకువారు ఒప్పుకున్నారు. దాని గురించి 40 కోట్లు కేటాయించడం జరిగింది. కాబట్టి లైనింగు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నా. రెండవది, యీ కాలవ మరమ్మత్తులు కొన్ని చోట్ల సక్రమంగా జరుగుతున్నవి, ఎక్కడైనా లేని చోట చర్య తీసుకోబడుతుంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- శ్రీరాంసాగర్ ప్రాజక్టు క్రింద ఒక్క రూపాయి కూడ కాలవల మరమ్మత్తు క్రింద ఖర్చు పెట్టలేదు. ఆ విషయము అధికారుల ద్వారా తెలుసుకోవచ్చు. ఎకరానికి 20 రూపాయలు అని యిస్తే, దానిలో 19 రూపాయలు అడ్మినిస్ట్రేటివ్ ఎక్‌పెండీచర్ క్రింద పెట్టడం జరుగుతున్నది. కాలవల మరమ్మత్తు మీద ఒక్క రూపాయి కూడ ఖర్చు పెట్టలేదనే వాస్తవాన్ని అధికారుల ద్వారా తెలుసుకొని సక్రమంగా ఖర్చు పెట్టడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ ఆర్. వెంగారెడ్డి:- తప్పకుండా అధికారుల నుండి రిపోర్టు తెప్పించుకొని చర్య తీసుకుంటాను.

Mr. Dy. Speaker:- The next Question also pertains to the same subject; then you may put the supplementaries.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అక్కడ రిపేర్లు జరగడం లేదని, సి.ఎ.డి. టేలెండ్ ఏరియాకు వాటరు రావడం లేదని గొడవ చేస్తున్నారు. See the mood of the House and also that the members from treasury benches are not satisfied it is better to allow half an hour discussion. అర గంట డిస్కషన్‌కు ఎలౌ చేయండి.

Mr. Dy. Speaker:- We have already spent 50 minutes. You give notice if you want discussion.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ రెండు క్వశ్చన్స్‌కు కలిపి అరగంట డిస్కషన్‌కు ఎలౌ చేయండి.

Mr. Dy. Speaker:- For this purpose you may give a notice, then it will be considered.

శ్రీ కె. విద్యాధరరావు:- గౌరవనీయ జీవనరెడ్డిగారు కూడ చెప్పారు. మరమ్మత్తులు జరుగలేదని చెప్పారు.

Mr. Dy. Speaker:- I told you the next question also is on the same subject; then you may seek information.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అరగంట డిస్కషన్‌కు పెడితే బాగుంటుంది.

Mr. Dy. Speaker:- For single question we have already taken 50 minutes or more. Still if you are not satisfied, you may give notice for half an hour discussion.

శ్రీ కె. విద్యాధరరావు:- మరమ్మత్తులు జరగడం లేదు.

Sri D.K. Samarasimha Reddy:- One at a time is good. If all the Members stand up, how the answer can come?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నెక్స్టు క్వశ్చన్ వుంది. ఏమైనా కావాలంటే దానిలో అడగండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక్క నయాపైస మెంటేనెన్స్ క్రింద స్పెండ్ చేయ లేదు. ఎకరానికి 20 రూపాయలు యిస్తున్నారు. అవి వారి జీతభత్యాలకు సరిపోవడంలేదు. There is no maintenance. నీరు ఎక్కడినుండి వస్తుంది. ఎక్కడ పోతుందనేది తెలి యడం లేదు. వరల్డు బ్యాంకు ఇచ్చింది. అరగంట డిస్కషన్‌కు పర్మిషను యిస్తే పరిష్కారం అవుతుంది. మంత్రిగారికి సూచనలు వచ్చే అవకాశం వుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెండవ క్వశ్చన్, ఆన్సర్ అయిన తరువాత సాటిస్ఫై కాకపోతే, మీరు నోటీసు యివ్వండి. కన్సిడరు చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- మొదటి క్వశ్చన్‌కు, రెండవ క్వశ్చన్‌కు సంబంధం లేదు. The first question relates to 'Supplementary Schemes' in Sriramsagar; whereas the second stands for the second stage of that Project. మేంటెనెన్స్ జరగడం లేదు, నీరు ... లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అరగంట డిస్కషన్‌కు ఎలా వేయండి.

Mr. Dy. Speaker:- There is ample time available during budget discussion, particularly, when the Irrigation Demands come. If you are not satisfied, then the notice will be considered.

Sri D.K. Samarasimha Reddy:- Sir, my only appeal is to follow Rules. Let them come forward with a proper notice at the appropriate time, then the Speaker will consider it.

Sri Ch. Vidyasagar Rao:- Tnere is a convention, when the Chair sense the mood of the House, it may allow half an hour discussion.

Sri D.K. Samarasimha Reddy:- I have told that a proper Notice is necessary, according to rules.

Sri K. Vidyadhara Rao:- It is such an important question and the Minister is not well prepared. Therefore, postpone it and allow discussion (half an hour).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు నోటీసు యివ్వండి; అరగంట డిస్కషన్ కావాలని. అది ప్రభుత్వము కన్సిడరు చేసిన తరువాత టైము ఫిక్సప్ చేస్తాము. నోటీసు యివ్వండి అరగంట డిస్కషన్ కొరకు ఏర్పాటు చేద్దాము.

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ

62-

*711- సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, ఎన్. రాఘవరెడ్డి, పి. రామయ్య, కె. బొజ్జి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ పనిని చేపట్టే ప్రతిపాదన ఏదైన వున్నదా, అయినచో, ఎప్పుడు;

(ఆ) దీనివల్ల అదనంగా నీటిపారుదల జరిగే భూమి పరిమాణం జిల్లాలవారీగా ఎంతెంత?

ముఖ్యమంత్రి తరఫున, పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):-

(అ) ఉన్నదండీ, కేంద్ర జలసంఘం నుండి ఆమోదం అందిన మీదట తగినన్ని వనరుల లభ్యతనుబట్టి ఈ ప్రాజెక్టు రెండవదశ పని చేపట్టడమవుతుంది.

| | | | |
|---|---|---|---|
| (ఆ) 1. | వరంగల్ జిల్లా | 1·678 | లక్షల ఎకరాలు |
| 2. | నల్గొండ జిల్లా | 2·475 | లక్షల ఎకరాలు |
| 3. | ఖమ్మం జిల్లా | 0·745 | లక్షల ఎకరాలు |
| 4. | ఆదిలాబాదు జిల్లా | 0·790 | లక్షల ఎకరాలు |
| | మొత్తం: | 5·688 | లక్షల ఎకరాలు |

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన సమాధానం ప్రకారమే వరంగల్, నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో 5.688 లక్షల ఎకరాలు సేద్యం అయ్యే కీలకమైనటువంటి ప్రాజక్టు యిది. 1986 సెప్టెంబరులో ఆనాడు వున్నటువంటి ప్రభుత్వం 450 కోట్ల ఖర్చుతో, 75 పర్సంటు డిపెండబులిటీతో, 171 టి.యం.సి. వాటరు దొరుకుతుందని, యిది కీలకమైనటువంటి ప్రాజక్టు అని కేంద్ర ప్రభుత్వానికి పంపించిన మాట వాస్తవం. ఆ పంపిన సందర్భములో రాష్ట్ర ప్రభుత్వము తగిన వనరులు చూపిస్తే ఏడవ ప్రణాళికలో చేరుస్తామని వత్తిడి చేయనందువల్ల చేర్చలేదని చెబుతూ, అయి నప్పటికీ 1989 జనవరిలో ప్లానింగు కమీషను క్లియరెన్సు, ఆర్థిక సంబంధమైన క్లియ రెన్సు వచ్చి దానికి సంబంధించిన నీటి పారుదల ప్రణాళిక మరియు ఖర్చు అంచనాలతో కామెంట్సు అడుగుతూ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఉపన్యాసం చేస్తే ఎట్లా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ప్రశ్న ట్విస్టు చేయబడింది. క్లియరెన్సు వచ్చింది. క్లియరెన్సు రాలేదనడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కామెంట్సు అడిగింది. దానికి సంబంధించి పార్లమెంటులో ప్రశ్న వేస్తే యిచ్చిన ఆన్సరు మీ ముందు పెడతాను. జనవరిలో ఆమోదం వచ్చింది. మంత్రిగారికి మనవి చేసేది – తెలంగాణ, రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలు, వాటికి తప్పనిసరిగా ప్రాధాన్యం యివ్వాలి. ఆనాడు శ్రీరాంసాగర్ ప్రాజక్టును దీనిని దృష్టిలో పెట్టుకొని చేశారు. ఆ ప్రభుత్వం అప్పుడు ప్రతిపాదనలు పంపించింది. వనరుల లభ్యతనుబట్టి అనడం ఏమిటి? దానికి ప్రాధాన్యత వుందా లేదా? ప్రభుత్వము చెబుతున్నది ప్రధాన రంగానికి ప్రాధాన్యత యిస్తామని – దీనికి వెంటనే తగిన పద్ధతిలో, కేంద్ర ప్రభుత్వము అడిగిన కామెంట్సును పంపించి రెండవ దశ చేపట్టడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:– అధ్యక్షా.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ప్రశ్న నేను యిచ్చాను, నేను అడగాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు అడగండి ప్రశ్న. కాని మీకంటే ముందు వెంక టేశ్వర రావుగారిని ఎలౌ చేశాను. ఆయన అయిదు నిమిషాలు తీసుకున్నారు. దానికి మినిస్టరుగారు జవాబు చెప్పకుండానే మీరు అడిగితే ఎట్లా? మీరు సీనియర్‌మోస్టు మెంబరు ఈ మధ్యన నేను ఎవరినైనా ఎలౌ చేశానా? మినిస్టరుగారు జవాబు చెప్పనీయండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఇన్ని నిమిషాలు తీసుకున్నారని మీరు కామెంటు చేయడం మంచిది కాదు. రిలవెంట్ ప్రశ్న అడిగితే అయిదు నిమిషాలు తీసుకున్నా రను అనడం భావ్యం కాదు.

10.00 శ్రీ ఆర్. చెంగారెడ్డి:– 450 కోట్లతో శ్రీరామసాగర్ ప్రాజక్టు ఫేజ్ 2 గురించి ఆగష్టు 1986న గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. స్టేట్ గవర్న మెంటు ఎక్స్‌పర్ట్సు కమిటీ ఇచ్చిన రిపోర్టు మేరకు దానిలో 171 టి.యం.సి. ఉందని

సెంట్రల్ వాటర్ కమీషనుకు పంపించడం జరిగింది. దానిమీద సెంట్రల్ వాటర్ కమీషనువారు కొన్ని కామెంట్సుచేసి వాటికి సమాధానాలు కావాలనిచెప్పి కోరడం జరిగింది. వాటికి 11/87, 7/88, 11/88 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాధానాలు పంపించడం జరిగింది. మళ్ళీ కొన్ని కామెంట్సుచేసి ఈ నీరు లభ్యమౌతుందా లేదా అనే సందేహాన్ని వారు వ్యక్తం చేయడం జరిగింది. 5, 6 సెట్స్ కామెంట్సులో 75% డిపెండబుల్ వాటర్ ఎవైలబిలిటీ ఉంటే వాటర్ కమీషను ప్రకారం 150 టి.యం.సి.లు ఉన్నాయి. మీరు చెప్పినట్లు 170 టి.యం.సి.లు కావు అని వారు చెప్పడం జరిగింది. దానిమీద మళ్ళీ 24-1-1990వ తేదీన ఎక్స్‌పర్ట్సు కమిటీ కూర్చొని ఆ రిపోర్టును వాటర్ కమీషనుకు పంపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయని అంటున్నారు. ఆ కామెంట్సు ఎప్పుడు పంపించారు? మీరు ఎంతకాలం నుంచి పంపించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిని ఎప్పుడు మొదలు పెడతారు? ఈ ప్రాంతం అంతా కరువుతో బాధపడే ప్రాంతమని ప్రభుత్వం గుర్తిస్తుందా? దీనికి పునాదిరాయి ఎప్పుడు వేసారో చెబుతారా? దీనిని ఎప్పుడు మొదలు పెడతారు, ఎప్పటికి పూర్తి చేస్తారు? మీరు పంపించడానికి నెలలు, సంవత్సరాలు తీసుకుంటే ఇది ఎట్లాగ జరుగుతుంది? ఎప్పుడు పంపుతారు? పంపించిన తరువాత దయచేసి వెంటబడి తెచ్చుకొని మొదలు పెట్టడానికి ఏమి ప్రయత్నం చేస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఆగష్టు 1986న పంపించడం జరిగిందని నేను చెప్పాను. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని తక్షణం తీసుకోవాలనే ఉద్దేశంతో దానిని ఎక్స్‌పెడైట్ చేయడానికి మళ్ళీ ఎక్స్‌పర్ట్సు కమిటీ 24-1-1990న కూర్చున్నారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఈ నెలలో పంపించడం జరుగుతుంది. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సెంట్రల్ వాటర్ కమీషనుకు రిపోర్టు పంపించి ఈ ఫేజ్ 2కు అక్కడి నుంచి క్లియరెన్సు తెప్పించుకొని చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- గత ప్రభుత్వ కాలంలో - 1984లో అప్పటి ముఖ్యమంత్రి గారు శ్రీరామసాగర్ ప్రాజక్టు రెండవ దశ ప్రారంభించడానికి శంఖుస్థాపన చేసిన మాట వాస్తవమా? సెక్యూర్డు వాటర్ లేని తెలుగు గంగ ప్రాజక్టు కార్యక్రమానికి కేటాయించారు. సెక్యూర్డు వాటర్ ఉన్నటువంటి శ్రీరామసాగర్ ప్రాజక్టు రెండవ దశ కాలువల నిర్మాణానికి కేంద్ర జలవనరుల మంజూరీ లేదనిచెప్పి ఆపి పెట్టడం తెలంగాణా పట్ల పక్షపాత ధోరణి కాదా అని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అప్పటి ముఖ్యమంత్రి సరస్వతీ కెనాల్ వద్ద - 120 కిలో మీటర్ల దగ్గర ఫౌండేషను స్టోన్ వేయడం జరిగింది. దానికి మందాకినీ పయనం అని పేరు కూడా పెట్టడం జరిగింది. వారు దానికి ఫౌండేషను స్టోన్‌వేసి దానికి ఒక్క పైసా కూడా శాంక్షను చేయలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, మేము వరంగల్ జిల్లా వారం, మాకు తెలుసు. దీనికి ఒక గంట డిస్కషన్‌కు అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు నోటీసు ఇవ్వండి. ఇస్తే కన్సిడర్ చేస్తాము.

శ్రీ ఎస్. యతిరాజారావు:– మేము నోటీసు ఇస్తాము. ఇప్పుడు మంత్రిగారు తప్పుడు త్రోవ పట్టిస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

Mr. Dy. Speaker:– If a proper Notice is received, half an hour discussion could be considered.

పోలీసు ఉద్యోగాలలో ఎస్.టి.లకు ఎత్తు పరిమితి నుండి మినహాయింపు

63–.

*898– సర్వశ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి, ఎం. రఘుమారెడ్డి:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పోలీసు ఉద్యోగాలలో నియామకానికై ఎస్.టి. అభ్యర్థులకు ఎత్తు పరిమితిని 168 సెం.మీ ల నుండి 160 సెం.మీ.లకు మినహాయిస్తూ ఏదైనా జి.ఓ. వున్నదా?

(ఆ) ఐనచో, నోటిఫైడ్ గిరిజనులకే కాక ఇతర ప్రాంతాలకు కూడా ఈ ఉత్తర్వును విస్తరింపజేయటానికి ఏదైనా ప్రతిపాదన వున్నదా?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):–

(అ) అవునండీ.

(ఆ) లేదండీ.

3.10 పి. శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి:– నోటిఫైడ్ ట్రైబల్ ఏరియాలలోనే కాకుండా మిగతా చోట్ల ఉన్న ట్రైబల్స్ అందరికీ ఇది వర్తింపజేయవలసిన అవసరం ఉంది. ఎస్.టి.లు సరైన పోషకాహారం లేక తగినంత ఫిజిక్ లేక చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉన్నారు. కాబట్టి మిగతా చోట్ల కూడా వారికి ఇది వర్తింపజేయాలి. మిగతా ఏరియాలలో పోలీసు పదవులలో ఎన్ని ఎస్.టి. ఖాళీలు ఉన్నాయో తెలుసుకుని అన్నిచోట్ల ఇది వర్తింపజేయాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నోటిఫయిడ్ ట్రైబల్ ఏరియాలో కొన్ని జిల్లాల లోని ట్రైబల్స్‌కు సంబంధించిన విషయంలో నేను ఏ ప్రశ్నకు సమాధానంగా అవును అని చెప్పాను. 168 సెం మీ నుంచి 160 సెం మీ వరకు అని అన్నారు. వాస్తవానికి 167.6 సెం.మీ. నుంచి 160 సెం మీ.లకు ఇవ్వడం జరిగింది For certain section of the tribals and in the best interest of the tribals only that was done. So far as extending it to other parts – వేరే ప్రాంతాలకు

కూడా వర్తింపాలని అడిగారు - that may not be in the best interest of the tribals. అని మనవి చేస్తున్నాను. ఒకవేళ గౌరవ సభ్యులు - still if they persist upon it, the Government will definitely examine it.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- మంత్రిగారు చెప్పారు. నోటిఫైడ్ ట్రైబల్ ఏరియాలలో ఈ పరిస్థితి ఉందని. 168 సెం.మీ.లు కాదు 167.6 సెం.మీ. అని చెప్పారు. మంత్రిగారిని పూర్తిగా టెక్నికాలిటీస్‌లోకి పోవద్దని మనవి చేస్తున్నాను. ఇప్పుడు నోటిఫయిడ్ ట్రైబల్ ఏరియాలలో ఉన్నది.. ..

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను టెక్నికాలిటీస్‌లోకి పోలేదు to give a correct answer నేను ఆవిధంగా చెప్పాను - మరో ఉద్దేశంతో కాదు.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- టెక్నికాలిటీస్‌లోకి పోవద్దని కోరాను తప్పితే-I am not finding fault with the Hon'ble Minister. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలోని లంబాడీలను ట్రైబల్స్ లిస్టులో చేర్చింది ప్రభుత్వం. వారు కూడా గుట్టలలో ఉంటారు. నోటిఫయిడ్ ట్రైబల్ ఏరియాలో ఉన్న ఎస్.టి.లకు ఇస్తున్న సదుపాయాలన్నీ వారికి కూడా ఇస్తున్నారు. వారికి కూడా ఈ అవకాశం ఇస్తే ప్రయోజనం పొందుతారు - ఆ విషయం పరిశీలిస్తారా?

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- ఎగ్జామిన్ చేస్తామని చెప్పాను- If the Hon'ble Members are persisting upon that, we will definitely examine it. That is all. There is nothing wrong.

శ్రీ పి. నరసింహారెడ్డి:- ట్రైబల్స్‌తో పాటు అరెకటిక అని ఒక తెగ ఉంది - వారిని ట్రైబల్స్‌లో చేర్చమని కోరుతున్నారు - వారిని చేరుస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అరెకటిక వారి విషయంలో సభ్యులు ప్రత్యేక ప్రశ్న వేస్తే చెపుతాను - We are concerned only with S.Ts., pertaining to only a few disricts of Adilabad, E. Godavari, Khammam, Mahabubnagar, Srikakulam, W. Godavari, Warangal, Vizianagaram and Visakhapatnam. Other than this, వేరే కమ్యూనిటీ విషయంలో సభ్యులు వేరే ప్రశ్న అడిగితే చెపుతాను.

శ్రీ ఎమ్.టి. పాషా:- మంత్రి మొదటి ప్రశ్నకు అవును అన్నారు. రెండవ ప్రశ్నకు ఇచ్చిన సమాధానం మాత్రం చాలా జాగ్రత్తగా పరిశీలిస్తాము, చూస్తాము అన్నట్లుగా ఉంది. ఈ ప్రశ్న స్పెసిఫిక్‌గా అడగడం జరిగింది. ఏజన్సీ ఏరియాల్లో ఉన్న వారికి ఇచ్చిన మినహాయింపు - ఏజన్సీ ఏరియాలో అయినా, ప్లెయిన్ ఏరియాస్‌లో అయినా ట్రైబల్స్ ఉన్న పరిస్థితులు, వారి వేషభాషలు, వారి ఆర్థిక పరిస్థితులు ఒకే మాదిరిగా ఉంటాయి కనుక ఫిజికల్‌గా కూడా వారందరు ఒకే మాదిరిగా ఉంటారు కనుక రాష్ట్రంలో ఉన్న అందరు ఎస్.టి.లకు వర్తింపజేస్తామని మంత్రిగారు ఇప్పుడే ఇక్కడే చెప్పాలి.

[illegible] ఉన్నంతవరకు గోడ మీద వ్రాసుకోవాల్సి వస్తుంది. మంత్రిగారు ఇప్పుడే [illegible] కోరుతున్నాను

శ్రీ పి కె సమరసింహారెడ్డి:- మేము ఉంటామో, వారు ఉంటారో - ఎవరూ శాశ్వతం కాము - అది వేదాంతానికి సంబంధించిన విషయం. వారు ప్రత్యేకంగా ఒక ప్రశ్న వేశారు - ఆ ప్రశ్నకు స్పెసిఫిక్ జవాబు ఇచ్చాము. అందరికీ వర్తింపజేస్తారా అంటే - I said I will get it examined. So, there ends the matter.

## అధికాదాయ కార్డులు కలవారికి బియ్యం సరఫరా చేయుట

64-

*210- సర్వశ్రీ పి. జనార్ధనరెడ్డి, యం.వి. మైసూరారెడ్డి, డి. శ్రీపాదరావు, ఎస్. సంతోష్‌రెడ్డి, జి. ముద్దుకృష్ణమనాయుడు:- పౌరసరఫరాల శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అధికాదాయ కార్డులు కలవారికి సముచిత ధరలకు చౌక దుకాణాల ద్వారా బియ్యం అమ్మే ప్రతిపాదన ఏదేని కలదా;

(ఆ) అయినచో, దాని వివరాలేమి?

పౌరసరఫరాల శాఖా మంత్రి (శ్రీ ఎమ్. పద్మనాభం):-

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- 1983లో ఆరు వేల రూపాయల రాబడి కంటే తక్కువ ఉన్న వారికి బియ్యం కిలో రెండు రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది. ఇప్పుడు వారి రాబడి పెరిగిందని వారి కార్డులు పక్కకు పెట్టివేయడం జరిగింది. ఇంతకు ముందు ఆదాయం ఎక్కువ ఉన్నవారికి కూడా సబ్సిడీ రేటుతో బియ్యం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కనీసం పన్నెండు వేల రూపాయల సంవత్సర ఆదాయం ఉన్న వారికి, లిమిట్ రెయిజ్ చేసి, బియ్యం ఇస్తారా?

శ్రీ ఎమ్. పద్మనాభం:- పన్నెండు వేల రూపాయల ఆదాయం ఉన్న వారికి బియ్యం ఇచ్చే ఆలోచన లేదు. గతంలో ఎక్స్‌పెరిమెంట్ బేసిస్‌లో హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ కార్పొరేషనులలో ఎల్లో కార్డుల వారికి రూ. 2.50, రూ. 2.75 కిలో చొప్పున బియ్యం ఇవ్వడం జరిగింది. ప్రొక్యూర్‌మెంటులో ఇబ్బందులు ఉన్నందువల్ల, ఈ ప్రాంతాలలో కూడా ఇవ్వడం ఆపివేశారు. ఎల్లో కార్డు వారికి బియ్యం ఇచ్చే ప్రసక్తి లేదు.

శ్రీ పి [illegible]ార్ధనరెడ్డి:- గ్రీన్ కార్డు హోల్డర్సు కొందరికి ఆదాయం ఎక్కువ ఉందని వారి కార్డులు [illegible] ప్రక్కన పెట్టడం జరిగింది - అటువంటి వారికి సబ్సిడీ బియ్యం

ఇవ్వమని కోరుతున్నాను ఆ విధంగా ఎన్ని గ్రీన్ కార్డులు తీసివేయడం జరిగిందో మంత్రి గారిని చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. పద్మనాభం:– అధ్యక్షా, గ్రీన్ కార్డ్స్ మీద ఆఫ్ ఏన్ అవర్ డిస్కషన్‌కు తమరు అలా చేసినారు. అప్పుడు యీ ప్రశ్నలకు సమాధానం చెబుతాను. సబ్సిడీ మీద యీ ఎల్లో కార్డ్సుకు యిచ్చే ఆలోచన లేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఇంతకు ముందు ఉన్న మంత్రి ముత్యా గోపాల కృష్ణగారు యీ పచ్చ కార్డులకు రూ. 3–65 పైసలకు బియ్యం ఇస్తామని చెప్పినారు. ఆ విధంగా రూ. 3–65 లకు యిచ్చే ఆలోచన చేస్తారా?

శ్రీ ఎమ్. పద్మనాభం:– ఆ ఆలోచన లేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఇదివరకు అధిక ఆదాయం ఉన్న వారికి యీ గ్రీన్ కార్డ్స్ యివ్వబడినాయి. ఆ కార్డ్స్ తీసివేసినారా? దానిమీద యే చర్య తీసుకున్నారు?

శ్రీ ఎం. పద్మనాభం:– దీనిని గురించి ఆఫ్ ఏన్ అవర్ డిస్కషన్ వచ్చినప్పుడు చెప్పడం జరుగుతుంది. బోగస్ కార్డులు ఏరివేయమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– ఆఫ్ ఏన్ అవర్ డిస్కషన్‌లో సమాధానం చెబుతాము అన్నారు. కనుక అప్పుడు అడుగుతాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– గౌరవ మంత్రిగారు చెప్పినారు. హైదరాబాదు విజయవాడ, విశాఖపట్టణంలో అధిక ఆదాయం ఉన్నవారికి రూ. 2–65, రూ. 2–75 లకు యిచ్చినామన్నారు. మొన్న పత్రికలతో రూ. 3–00 లకు యిస్తామని చెప్పినట్లుగా వచ్చింది. ఈ విధంగా రూ. 3,000 నుంచి రూ. 6,000 మధ్యలో ఉండే వారికి యీ రూ. 3 చొప్పున బియ్యం యిచ్చే ప్రతిపాదన ఉందా?

శ్రీ ఎమ్. పద్మనాభం:– ఆ ప్రతిపాదన లేదు.

## వల్లా కొండయ్య కమీషను నివేదిక

65–

*99– సర్వశ్రీ సిహెచ్. జయరాంబాబు, కె. లక్ష్మీనారాయణ:– దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వల్లా కొండయ్య కమీషను నివేదిక ప్రభుత్వానికి సమర్పించబడినదా;

(ఆ) అయినచో, సదరు నివేదిక వివరాలేమి?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎ. [illegible]):–

(అ) అవునండీ.

(ఇ) దేవాలయ భూములను ప్రస్తుతమున్న రైతులకు రాజీ ప్రకారము అమ్ముటకు కమీషను స్థూలముగా సిఫారసు చేసెను.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– చల్లా కొండయ్య నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉన్న దేవాదాయ భూములను రైతులకు యివ్వాలని రికమెండు చేయడం, అట్లాగే తిరుపతిలో మిరాశీలు, మధ్యదళారీలు ఉండకూడదని ఆ వ్యవస్థను రద్దు చేయాలని నిర్ణయం చేసినట్లుగా తెలిసింది. తిరుపతిలో మిరాశీలకు లడ్లు పంపిస్తున్నామని చెప్పినారు. అంటే ఆ వ్యవస్థ కొనసాగుతున్నదా? ఇక్కడ భూములు వేలంలో రైతులకు యిస్తే ఆ టౌన్ ప్రక్క నుంచి గ్రామాల వారు వాటిని కొనే ప్రమాదం ఉంది. కాబట్టి ఆ దేవాదాయ భూమి రైతుకు 20 ఎకరములు, 10 ఎకరములు మొత్తం భూమి యిస్తారా? లేక వారికి ఒక్కొక్క కుటుంబానికి నిర్దేశ సూత్రాల ప్రకారం యిస్తారా?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:– గౌరవ సభ్యులు అడిగిన దానికి చల్లా కొండయ్య నివేదిక ప్రకారం, వారు యే విధంగా అయితే నివేదిక యిచ్చినారో దాని ప్రకారం చేయడానికి నిర్ణయించుకున్నాము.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– ఇప్పుడు లడ్లు యిస్తున్నామని సమాధానం వచ్చింది. మిరాశీలకు రద్దు చేయాలని చల్లా కొండయ్య నివేదికలో చెప్పినారు. ఆ సిఫార్సు అమలు జరుగుతున్నాదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అమలు జరుపుతున్నామని చెప్పినారు కదా.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– దేవాదాయ భూములను రైతులకు యిస్తున్నారని పేపర్లో వస్తే క్రొత్త ప్రభుత్వం వచ్చి యేమి చేయబోతున్నది చూసి ప్రజలు ఆనంద పడతారు.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:– చల్లా కొండయ్య నివేదికను అమలుపరుస్తున్నారా అని వివరాలు అడుగుతున్నారు. ఆ నివేదిక ప్రకారం ఫస్ట్ ప్రిఫరెన్స్ యివ్వాలనే లైన్స్‌లో ఆలోచిస్తున్నాము.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:– ఈ నివేదిక వివరాలు సభ ముందు మంత్రిగారు పెడతారా? 1987లో హైకోర్టులో ఒక కేసు నడిచినట్లు తెలిసింది. అది వాస్తవమేనా? హైకోర్టులో కేసు వివరాలు సభ ముందు ఉంచుతారా?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:– సభ్యులకు కావాలంటే ఆ నివేదికను చెప్పగలుగుతాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ నివేదికను లోగడ హౌసుకు సర్క్యులేట్ చేసినారు. కావాలంటే క్రొత్త సభ్యులకు ఆ కాపీని అందచేయండి.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:- గౌరవ సభ్యులు అడుగుతున్నారు. కనుక ఆ నివేదికను టేబుల్‌మీద పెట్టగల్గుతాము.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, యిందులో సెక్షన్ 16, సెక్షన్ 34 అంటే చల్లా కొండయ్యగారి నివేదిక ఆధారంగా 1987లో తయారుచేయబడిన చట్టంలో సెక్షన్ 60 యేదైతే ఉందో, తర్వాత 34లో హెరిడిటరీ రైట్ ఆఫ్ అర్చకాస్, హెరిడిటరీ రైట్స్ ఆఫ్ ట్రస్టీస్ యీ రెండు యేవైతే ఉన్నాయో యీ రెండూ హైకోర్టులో క్వశ్చన్ చేయబడినాయి. హైకోర్టు డివిజన్ బెంచి అవి వేలిడిటీగా ఉన్నాయి. బాగా ఉన్నాయని చెప్పడం జరిగింది. దానిపైన యీ అర్చకులు, ధర్మకర్తలు వీరంతా వంశపారంపర్య ధర్మకర్తలు. వీరు సుప్రీం కోర్టుకు వెళ్ళినారు. ఆ కేసు యే స్టేజిలో ఉంది? దానిని గురించి యేమి చెబుతారు? తర్వాత సెక్షన్ 82 లీజన్ క్రింద యేదైతే ఉందో ఆ రోజుకు ఉన్న భూములు సన్నకారు, చిన్నకారు రైతులు మినహా మిగతా భూములు అన్నీ దేవాలయాలకు చెందుతాయని సెక్షను పెట్టబడింది. అది యీనాడు డివిజన్ బెంచి స్ట్రైక్‌డౌన్ చేస్తే సుప్రీం కోర్టు అపీలులో ఉంది. అది యే స్టేజిలో ఉంది?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:- ఇది సుప్రీం కోర్టులో పెండింగులో ఉంది.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అది యే స్టేజిలో ఉంది చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది అడ్మిట్ అయింది. హియరింగ్ జరగలేదు. జడ్జిమెంటు రాలేదు. సుప్రీం కోర్టులో స్టేజ్ యేమిటి?

Sri K. Vidyadhara Rao:- Is the Government perusing the appeal or withdrawing?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి:- సుప్రీం కోర్టులో నడుస్తోంది.

## ప్రభుత్వ ఎయిడ్‌ను పొందుతున్న కళాశాలలో ప్రత్యేకింపు నియమాన్ని పాటించుట

66-

*760- సర్వశ్రీ ఎం. ఓంకార్, ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి, పి. రామయ్య:- ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో గ్రాంట్-ఇన్-ఎయిడ్ పొందుతున్న ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలలలో విద్యార్థుల ప్రవేశాలలోనూ, నియామకాలలోనూ ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు ప్రత్యేకింపు నియమము పాటింపబడుచున్నదా;

(ఆ) లేనిచో, ప్రత్యేకింపు నియమాన్ని అమలు జరుపుటకు తీసుకున్న చర్య ఏమి?

ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):-

(అ) అవునండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్:- ఈ కాగితాల లెక్క ప్రకారం వారు చెప్పింది మంచిగానే ఉంది. ఆచరణలో అనేక కాలేజీలలో రూలు ఆఫ్ రిజర్వేషను అమలు చేయడం లేదు. ఉద్యోగాల నియామకం విషయంలో కాని, విద్యార్థుల ప్రవేశంలో కాని రిజర్వేషన్ అమలుకు యంత్రాంగాన్ని యేర్పాటు చేసినారా? చేయకపోతే యిప్పటికయినా చేయండి. రెండవది యీ బి.సి.లకు రిజర్వేషను యీ సంవత్సరం జూన్ నెలాఖరుకు అయిపోతున్నది. దీనిని పొడిగించడానికి యే చర్య తీసుకుంటున్నారు?

9.30 ఉ. శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ స్ట్రిక్ట్‌గా అమలు పరిచే నిమిత్తం ప్రభుత్వ అధీనములో ఉన్న కాలేజీలకు ప్రయివేటు కాలేజీలకు టైము అండ్ ఎగ్జిన్ ఇన్‌స్ట్రక్షన్సు యిస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పినట్లు కొన్ని చోట్ల డీవి యేషన్స్ ఉన్నాయి. గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఎడ్మిట్ చేసేందుకు ఉన్నటువంటి కమిటీ పరిశీలన చేసి అక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషను అమలుచేశారని కమిటీ నిర్ణయానికి వచ్చిన తరువాత వాటికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఎడ్మిట్ చేస్తున్నాము. గ్రాంట్స్ రిలీజ్ చేసేటప్పుడు మరల తిరిగి చూసి రిలీజ్ చేస్తున్నాము. ఉదాహరణకు ఈ మధ్యన మూడు నాలుగు కాలేజీలకు కమ్యూనల్ రోష్టరు ఫాలో అయ్యారో లేదో తిరిగి చూసి, ఎడ్మిట్ చేసినది అపు చేసి తిరిగి పరిశీలన చేయడం జరిగింది. 22వ తేదీన లేబరు మినిష్టరుగారు, సోషల్ వెల్ఫేర్ మినిష్టరు గారు, నేను, మూడు శాఖలకు సంబంధించిన కార్యదర్శులతోను కూర్చుని యిదివరకు అమలు జరుగుతున్న పద్ధతిని, యింకా ఏ విధంగా చేస్తే కట్టుదిట్టంగా చేయగలుగుతామనే విషయం, బ్యాక్‌లాగ్ ఉంటే సరిదిద్దడానికి మొదలైన విషయాలు పరిశీలన చేయాలనే ప్రపోజలు ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు 22వ తేదీ కూర్చుని అమలు చేస్తున్న తీరు గురించి పరిశీలించుతామని చెప్పారు. థ్యాంక్సు. యిప్పుడు మీరు అమలు చేస్తున్న పద్ధతి కాగితాల మీద ఉన్నటువంటి లెక్కల ప్రకారం జరుగుతున్నది. అక్కడక్కడ కొన్ని కళాశాలలలో జరుగుతున్నవి. మీకు విద్యార్థులు స్వయంగా వచ్చి చెప్పే పరిస్థితి లేదు. మీరు ఇన్‌డిపెండెంట్ స్టడీ చేసి మీరు చర్యలు తీసుకుని మీకున్న మెషనరీతో కట్టుదిట్టముగా అమలు జరిగేటట్లు ప్రభుత్వము ఆలోచించాలి. బి.సి. రిజర్వేషను గడువు యీ సంవత్సరము జూన్ ఆఖరుకు తీరిపోతున్నది. గడువు పెంచుకుంటే తప్ప వీరికి హక్కు ఉండదు. కాలేజీలలో ఎడ్మిషన్సు విషయంలో గాని, ఉద్యోగాలలో గాని వీరికి హక్కు ఉండదు. కాబట్టి ప్రభుత్వము దీని కోసము ఏమి చర్యలు తీసుకుంటున్నది?

శ్రీ కె. రోశయ్య:- గడువు పూర్తి అవుతుంది, అంటే దాని గురించి ప్రత్యేకంగా పరిశీలన చేయాలి. ఈ ప్రశ్నకు ఆ ప్రశ్నకు సంబంధం లేదు. గవర్నమెంటు పాలసీ మాటరు. యింతవరకు యిచ్చినటువంటి జి.ఓ.లు ఏ విధంగా వారి విషయంలో అమలు జరుగుతున్నాయో 22వ తేదీన కూర్చుని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్:- బి.సి.ల గురించి ఆలోచించవలసిన అవసరం లేదు. మురళీధర రావు కమీషను రిపోర్టు ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది పాలసీ మాటరు. గవర్నమెంటు ఆలోచన చేస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్:– ఆ విధంగా హామీ యివ్వండి.

شری ابراہیم بن عبداللہ مسقطی :- جناب ڈپٹی اسپیکر صاحب ایس سی اور ایس ٹی کے لئے جو ریزرویشن ہے پورے حیدرآباد کے کالجس میں اردو لکچررس کی جائیدادیں خالی پڑی ہوئی ہیں ۔ کسی جائیداد پر بھی بھرتی نہیں کی جارہی ہے ۔ میں منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ ان جائیدادوں کو پر کرنے کے تعلق سے کیا غور کر رہے ہیں ۔

శ్రీ కె. రోశయ్య:– నేను మొన్న బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు గౌరవనీయులైన సభ్యులకు తెలియచేసినాను. 100 మంది టీచర్లును యివ్వడానికి నిర్ణయము చేసినామని చెప్పినాను. ఖాళీలను భర్తీ చేయడానికి శ్రద్ధతో ఆలోచిస్తాము.

شری ابراہیم بن عبداللہ مسقطی :- میں یہ پوچھنا چاہتا ہوں کہ اردو لکچررس کی تقریباً ۷ یا ۸ ہزار جائیدادیں خالی پڑی ہوئی ہیں ۔ کسی جگہ بھی ایس سی، ایس ٹی میں اردو لکچررس نہیں مل رہے ہیں جس کی وجہ سے تقرر نہیں کیا جارہا ہے ۔ اس وجہ سے طلباء کو کافی نقصان ہو رہا ہے ۔

యస్.సీ.లకు, యస్.టీ.లకు కేటాయించిన పోస్టులలో ఉర్దూ టీచర్లు దొరకరు. ఆ పోస్టులు ఆ విధంగా ఖాళీగా ఉంటున్నవి. దాని కోసము మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ కె. రోశయ్య:– కమ్యూనల్ రోష్టరు ప్రకారం – యస్.సీ.లకు, యస్.టీ.లకు సంబంధించి ఉర్దూ లెక్చరర్లు దొరకకుండా ఉన్నారు. ప్రత్యేకంగా ఉర్దూ నోయింగ్ లెక్చరర్ల కొరత చాలా ఉంది. దాని విషయంలో శ్రద్ధ తీసుకుని వేకెన్సీస్ ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

Sri K. Prabhakar Rao:- Sir, this is an important issue. I would like to....

Mr. Dy. Speaker:- Already the question hour is over.

Sri K. Prabhakar Rao:- This concerns 45 to 50 per cent of the people.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డిమాండ్లు మీద మీరు మాట్లాడండి. యిప్పుడు టైము అయిపోయింది.

శ్రీ కె. ప్రభాకరరావు:– ఒక ప్రమాదం ఉంది. యస్.సీ.ల, యస్.టీ.ల విషయంలో పార్లమెంటులో కొన్ని నెలల ముందుగానే వారి రిజర్వేషను గడువు పొడిగించేయాక్షను తీసుకోవడం జరిగింది. జూన్ నెలాఖరులోగా టైము అయిపోతున్నది కాబట్టి యింకా ప్రభుత్వం ఆలోచిస్తూ కూర్చోక దీని మీద చర్యలు తీసుకోవాలి. రాష్ట్రములో

48 నుంచి 52 పర్సంటు వరకు శాతము ఉన్నటువంటి ఈ బి.సి. జనాభా గురించి రిజర్వేషను విషయంలో జాప్యము జరగకుండా చర్యలు ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– యస్.సీ ల, యస్.టీ.ల విషయంలో వారి గురించి ఉన్నటువంటి రిజర్వేషను కానిస్టిట్యూషను ప్రకారం ఉంది. గౌరవనీయులైన సభ్యులు చెప్పినట్లు బి.సీ.లకు సంబంధించి It is a policy matter. We will take a decision soon.

శ్రీ డి. శివరామరాజు:– గౌరవనీయులైన మంత్రిగారు సమాధానం చెబుతూ రిజర్వేషన్ను ప్రకారం గ్రాంటు–ఇన్–ఎయిడ్ ఎడ్మిట్ చేస్తారని చెప్పారు. లెక్చరర్సు జీతాలు డైరక్టు పేమెంటు జరుగుతున్నది. గ్రాంటు–ఇన్–ఎయిడ్ రాకపోతే లెక్చరర్సుకు జీతాలు ఉండవు. కాబట్టి వారి జీతాలు ఆగకుండా మీరు ఏవిధంగా చర్యలు తీసుకుంటారో స్పెసిఫిక్‌గా మంత్రిగారు సమాధానం చెప్పాలి. లేకపోతే నేను దీని గురించి వేరే ప్రశ్న వేయవలసి ఉంటుంది. మంత్రిగారు సమాధానం యివ్వవలసి ఉంటుంది

శ్రీ కె. రోశయ్య:– మీరు వేరే ప్రశ్న వేయనక్కరలేదు. వివిధ కోర్సులలో స్టూడెంట్సును ఎడ్మిట్ చేసేటప్పుడు కమ్యూనల్ రోష్టర్సు స్ట్రిక్ట్‌గా ఫాలో కావలసిందిగా ఒకటికి 10 సార్లు ఆదేశిక సూత్రాలు జారీ చేయడం జరిగింది. ఎక్కడ చెక్ చేసేటప్పుడు, ఏమైనా జరిగి ఉన్నట్లు మా నోటీసుకు వస్తే చర్యలు తీసుకుంటాము. ప్రత్యేకంగా గ్రాంటు–ఇన్–ఎయిడ్ విషయంలో ఉన్నటువంటి ప్రత్యేకమైన కమిటీ ఎ టు జడ్ పరిశీలన చేసి – యిదివరకటి ఎడ్మిషన్సు విషయంలో, ఎపాయింట్‌మెంట్సు విషయంలో జాగ్రత్తగా పరిశీలనచేసి తప్పులు ఉన్న చోట్ల నిలుపుదల చేసి – తిరిగి సక్రమంగా ఉండేటట్లు కమిటీ చూస్తుంది. ఆ సందర్భంలో ఏమైనా నోటీసుకు వచ్చినప్పుడు గవర్నమెంటు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అన్ని పార్టీలతో కలిపి చేసినటువంటి లెజిస్లేచరు బి.సి., యస్.సి., యస్.టి. వెల్‌ఫేరు కమిటీస్ ఉన్నాయి. బి.సి. కమిటీ రాష్ట్రము మొత్తము పర్యటించి గ్రాంటు–ఇన్–ఎయిడ్ రోష్టర్సు ప్రకారం అమలు చేయాలని ఈ శాసనసభలో నివేదిక సబ్‌మిట్ చేయడం జరిగింది. అందులో పొందుపరచడం జరిగింది ప్రభుత్వం పరిశీలించిందా? ప్రభుత్వం పరిశీలించివతే ఏమి చర్యలు తీసుకున్నది?

శ్రీ కె. రోశయ్య:– కమిటీ వారి నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని జి.ఓ.ను రివైజు చేయడం జరిగింది. సబ్జక్టువైజు అని యింతకు ముందు ఉండేది. సబ్జక్టువైజు అంటే కొన్ని చిక్కులతో కూడుకుని ఉన్నదని ఉంది. కమిటీ అభిప్రాయాలను, సూచనలను దృష్టిలో పెట్టుకుని వారి సూచనలకు తదనుగుణంగా ఆదేశాలు యివ్వడం జరిగింది.

శ్రీ డి. — నాయక్.– ఇపుడు నియామకములలో కాని, విద్యా సంస్థలలో ప్రవేశములలో ... వెన్నె ప్రాంతాలలో వున్న గిరిజనులకు, అదేవిధంగా మైదాన

ప్రాంతాలలో వున్న గిరిజనులకు గాని, తేడాలేమైనా వున్నాయా? ఇది రాజ్యాంగబద్ధంగా ఇటువంటి నిబంధన వుందా?

శ్రీ కె. రోశయ్య:– అలాంటి తేడా ఏమీ లేదు.

శ్రీ డి. రెడ్యా నాయక్:– అటువంటప్పుడు, ఈ 178.7 అనే కొలత ఎత్తు విషయంలో తేడా ఎందుకు వుంది?

శ్రీ కె. రోశయ్య:– పోలీసు వారు రిక్రూట్‌మెంట్ చేసేటప్పుడు అనుసరించే పద్ధతి. దానికీ, విద్యా సంస్థలలో అడ్మిషన్స్‌కుగాని ఎపాయింట్‌మెంట్స్‌కు గానీ ఎలాంటి తేడా లేదు.

శ్రీ డి. రెడ్యా నాయక్:– అటువంటి తేడా వుండకూడదని దానిని సరిదిద్దాలని కోరుతున్నాను.

(సమాధానము లేదు)

## మెదక్ జిల్లా, బొల్లారం పారిశ్రామిక కేంద్రంలో న్యాయ విరుద్ధంగా భూవిక్రయము

67–

*569– సర్వశ్రీ సి. విఠల్ రెడ్డి, వి. నారాయణరావు:– రెవెన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బలహీనవర్గాల వారికి గృహ నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లా, బొల్లారం పారిశ్రామిక కేంద్రంలో సర్వే నెంబరు 284లో 35 ఎకరాల భూమిని 2–5–89 తేదీ నాడు జి.వో.ఎం.ఎస్. నెం. 221 ద్వారా కేటాయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ భూమిని ప్లాట్లుగా చేసి గ్రామ సర్పంచ్ శ్రీ ప్రతాపరెడ్డి, యితరులు చట్ట విరుద్ధంగా అమ్మినారా;

(ఇ) విక్రయించిన మరియు ఆక్రమించిన ప్లాట్ల నుండి వారిని తొలగించి, సర్వే నిర్వహించిన పిదప దానిని బలహీనవర్గాలకు మరియు కార్మికులకు కేటాయించుటకు ఆదేశములను జారీ చేయుదురా?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):–

(అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) దగ్గరలోని పారిశ్రామిక యూనిట్లలో పనిచేస్తున్న 237 మంది వ్యక్తులు సర్వే నెం. 284 క్రిందికి వచ్చే భూములలో గుడిసెలను, పక్కా ఇళ్ళను నిర్మించారు.

ఎవరి దగ్గరి నుండి ప్లాట్లు ఏవీ కొనుగోలు చేయలేదని ఆక్రమణదార్లు తెలియజేసారు. అర్హులు కాని ఆక్రమణదారులందరిని ఖాళీ చేయించి, నియమాల ప్రకారం బలహీన వర్గాల సభ్యులకు ఇండ్ల స్థలాలను కేటాయించడం జరుగుతుంది. దీనిలో విఠల్‌రెడ్డిగారికి ఏ సెంటిమెంట్స్ వున్నాయో, ఎందుకంటే, వారు నాకు ఇది వరకు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు కాబట్టి, నేను ఒకటి మనవి చేస్తున్నాను. వారి సెంటిమెంట్స్‌తో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. వారిని కొంచెము ఉద్రేకము లేకుండా, కాస్త ఓపికతో సప్లిమెంటరీస్‌ని మెల్లిగా వెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– 2–5–89 నాడు జి.ఓ. 221 ప్రకారం ఒక సంవత్సరం ముందు జి.ఓ.ను ఇష్యూ చేస్తూ కలెక్టరు గారికి లేఅవుట్ ప్లాన్ తయారుచేయమని ఆదేశాలిచ్చినప్పటికీ, ఇప్పటివరకు లే అవుట్ ప్లాన్ తయారు చేయనందుకు అధికారులపైన ఏమి చర్యలు తీసుకొంటారు? రెండవది, అసలు సర్వే నెంబరు 284/1లో సర్పంచి ప్రతాపరెడ్డి గారు తమ కుటుంబ సభ్యులతో అక్కడ పక్కా గృహాలను నిర్మించారు. ఆ కాలనీకి వారి తండ్రిగారి పేరయిన 'వెంకటరెడ్డి' పేరును పెట్టారు. ఆ పేరుతో నామకరణం కూడా చేశారు. 1984 సర్వే నెంబరులో ఎస్.ఐ. పోలీసు కూడా ఒక పక్కా గృహాన్ని నిర్మించారు. కాబట్టి వాళ్లనందరిని ఏ టైంలోపల ఆ ఆక్రమణనుండి తొలగించి, లే అవుట్ చేసి, హుడా పర్మిషన్ పొందుతారో మంత్రిగారు దయచేసి చెప్పగలుగుతారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మొదటనే నేను మనవి చేశాను. వాస్తవంగా 237 మంది దురాక్రమణలో వుందని మనవి చేశాను. దానికి సంబంధించి, జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి తీవ్రంగా వాళ్లకు ఆదేశాలిస్తూ, కఠినాతికఠినంగా వ్యవహరిస్తూ, ఈ దురాక్రమణదారులనందరినీ తొలగించాలని, అన్ని చర్యలు తీసుకోవలెనని ఆదేశాలిచ్చాము. చట్ట ప్రకారం, వారిపై గట్టిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వాళ్లనందరినీ తొలగించడం జరుగుతుంది. బలహీన వర్గాల వారికి మా ప్రభుత్వ నిర్ణయం ఏదయితే వుందో, ఆ నిర్ణయం ప్రకారం, వాళ్లనందరిని ఖచ్చితంగా తొలగించి తీరుతామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, వారు చెప్పినట్లుగా ప్రతాపరెడ్డిగారు వాళ్లకు సంబంధించిన వాళ్లు దీనిలోపల ఏదయితే దురాక్రమణ చేశారో పక్కా ఇండ్లు కట్టారో, ఆ ఎస్.ఐ. ఎవరో కూడా పక్కా ఇండ్లు కట్టారని చెబుతున్నారు. ఎస్.ఐ. విషయంలో మాకు వివరాలు రాలేదు. కానీ, ప్రతాపరెడ్డి విషయంలో దీనిలో డిటెయిల్డుగా సంబంధించిన ఆర్.డి.ఓ. చేత ఎంక్వయిరీ చేయించడం జరిగింది. ప్రతాపరెడ్డిగారి పేరయితే లేదు గానీ, ఏదయినా బినామీ పేరుతో వుంటే వుండి వుండవచ్చు. నేను కాదని అనలేను. రికార్డుల ప్రకారం ప్రతాపరెడ్డి పేరిట ఏదీ లేదు. ఏ రెడ్డి అయినా కానివ్వండి వారు, వీరు అనేది లేకుండా, దురాక్రమణను చేసిన వారికి దురాక్రమణదారుడిగా భావించబడుతారు ఖచ్చితంగా వాళ్లను అక్కడ నుండి తొలగించడానికి చర్యలు తీసుకోవడం జరిగి తీరుతుందని మనవి చేస్తున్నాను. సర్వే నెంబరు 284/2, 3, 4లుగా సబ్‌డివిజన్స్ అయ్యాయి కొందరు బై మిస్టేక్, ఒక సర్వే నెంబరుకు ఈ సర్వే నెంబరు అనుకొని భావించుకొని. సేద్యము చేస్తూ వున్నారు. కొందరు ఇండ్లు కట్టారు. ఇదొక క్రమ పద్ధతిలో ...రాలుగా సాగుతున్న వ్యవస్థగా మాకు వచ్చిన రికార్డుల ప్రకారం

తెలుస్తున్నది. ఏదిఏమైనా, మీరు వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. పేదవర్గాల వారికి మీరు కూడా సహకారం అందించండి. ఏవిధంగా పేదలకు క్రమ పద్ధతిలో ఇవ్వాలో మనమందరం కలిసి సమిష్టిగా సహకారం అందజేయాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వము దీని విషయంలో ఎలాటి పొరపాటు చేయదు. చేయడం అంటూ జరుగదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– నా ప్రశ్నకు రిప్లయి రాలేదు. ఏ టైం లోపల వస్తుంది? రెండు సంవత్సరాలా లేక ఒక సంవత్సరం లోపలా ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– వీలైనంత త్వరలో చేయడం జరుగుతుంది.

## హైదరాబాద్, ఎం.ఎన్.జె. క్యాన్సరు ఆస్పత్రిలో కోబాల్టు యంత్రం

68–

*469– శ్రీ ఎస్. సత్యనారాయణరావు:– రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మొత్తం రాష్ట్రపు అవసరాలకు సమకూర్చే హైదరాబాద్, ఎం.ఎన్.జె. క్యాన్సరు ఆస్పత్రిలో ఒకే ఒక కోబాల్టు యంత్రం వున్న విషయం వాస్తవమేనా;

(ఆ) హైదరాబాద్, ఎం.ఎన్.జె. ఆస్పత్రిలో ఎక్కువ సంఖ్యలో కోబాల్టు యంత్రాలను ఏర్పాటు చేయటానికి, గుంటూరు, విజయవాడ ఆస్పత్రులలో కూడా అట్టి యంత్రాలను ఏర్పాటు చేయటానికి ఏదైనా ప్రతిపాదన వున్నదా;

(ఇ) ఎం.ఎన్.జె. ఆస్పత్రికి జపాన్ దానమిచ్చిన సి.టి. స్కాన్‌ను ఇంతవరకూ ఉపయోగించని విషయం కూడా వాస్తవమేనా; అయినచో, అందుకు కారణాలేవి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):–

(అ) లేదండి. ఇటీవల వరకు ఎం.ఎన్.జె. క్యాన్సరు ఆస్పత్రిలో గమ్మట్రాన్, జేనస్ యూనిట్లు అనే రెండు కోబాల్టు యంత్రాలు ఉండేవి. జేనస్ యూనిట్లు ఉపయోగపడక, మరమ్మత్తులు చేయడానికి కూడా పనికిరానందున 1200 ఫిబ్రవరిలో దానిని కండెం చేయడం జరిగింది. రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రులలో గూడా మరో 5 కోబాల్టు యూనిట్లు ఉన్నాయి.

(ఆ) అవునండి. రూ. 45.00 లక్షల వ్యయంతో మరో క్రొత్త కోబాల్టు యూనిట్లును ప్రసిద్ధ సంస్థ నుండి కొనుగోలు చేయడం జరుగుతున్నది. ఇది అందగానే దీనిని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

గుంటూరులోని గుంటూరు జనరలు ఆసుపత్రిలో ఇప్పటికి ఒక కోబాల్టు తెరపి యూనిట్టు పనిచేయుచున్నది. విజయవాడలో కోబాల్టు యూనిట్టును ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు.

(ఇ) రూ. 1.30 కోట్ల విలువ గల సి.టి. స్కానర్ పూర్తి యంత్రాన్ని జపాన్ ప్రభుత్వము డొనేట్ చేసింది. దీనిని ఎం.ఎన్.జె. క్యాన్సరు ఆసుపత్రిలో ఏర్పాటు చేయడమయింది. అంతేకాకుండా ఈ స్కానరును ఆపరేట్ చేసేందుకుగాను ఇద్దరు డాక్టర్లకు జపాన్‌లో శిక్షణ ఇప్పించడం కొరకు ఉత్తర్వులు జారీ చేయబడినది. ఆసుపత్రి టెక్నీషియన్లకు మద్రాసులోని బ్లూస్టార్ లిమిటెడ్ వారిచే "స్టాప్‌వేర్ ఆఫ్‌ది ఎక్విప్‌మెంట్" మీద శిక్షణ ఇప్పించేందుకు కూడా ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. ఈ ఏర్పాట్లు అన్నీ పూర్తయిన తర్వాత స్కానర్‌ను ఉపయోగించడం జరుగుతుంది.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:– రాష్ట్రములో క్యాన్సర్ వ్యాధి విస్తృతంగా పెరుగుతున్న మాట వాస్తవమేనా? అయితే, 1988–89 సంవత్సరములో ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో ఎన్ని కేసులు నమోదయ్యాయి? ఇటువంటి పరిస్థితులలో ఒకే ఒక కోబాల్ట్ యంత్రాన్ని ఆసుపత్రిలో వుంచడంవల్ల, వున్నటువంటి అవసరాలకు సరిపోతుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– జనాభా ఎక్కువయిన తరువాత కేసులకు పెరుగుదల తప్పకుండా వుంటుంది. ప్రభుత్వము తగు చర్యలు తీసుకొంటున్నది. ఎం.ఎన్.జె. ఆసుపత్రిలో ఒకటి ఔటాఫ్ ఆర్డర్ అయి, ఇర్రెపరబుల్ అయింది. దాన్ని ఆక్షన్ చేయదలచుకొన్నాము. 45 లక్షల విలువతో దాన్ని రీప్లేస్ చేయదలచుకొన్నాము. యు.బి. ఎలక్ట్రానిక్ సంస్థకు – అది యు.ఎస్.ఎ. సంస్థ, దాని ఏజెన్సీ సికిందరాబాదులో వుంది. గ్లోబల్ టెండర్స్‌ను పిలిచి, లోయస్ట్ టెండరును కన్‌ఫర్మ్ చేశాము. 45 లక్షలతో కోబాల్ట్ యంత్రాన్ని రెండవ దాన్ని కాని, ఎం.ఎన్.జె. ఆసుపత్రిలో పెట్టబోతున్నాము. ఇది కాకుండా, రాష్ట్రములో కె.జి. ఆసుపత్రి, విశాఖపట్టణంలో ఒకటి వుంది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కాకినాడలో ఒకటి వుంది. ఎస్.వి.ఆర్.ఆర్. ఆసుపత్రి తిరుపతిలో ఒకటి వుంది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కర్నూలులో ఒకటి వుంది. గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి గుంటూరులో ఒకటి వుంది. ఎం.జి.ఎం. ఆసుపత్రి వరంగల్‌లో కొత్తది ఒకటి తెచ్చి పెట్టడం జరిగింది. కానీ, టెక్నికల్ స్నాగ్ వచ్చినందువల్ల దాన్ని తొందరలోనే చేసి, సివిల్ వర్క్సు చేసి, తొందరలోనే దాన్ని ఫంక్షన్ అయ్యేటట్లు చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వము తగు చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

## ఇచ్ఛాపురం నుంచి తడ వరకు రోడ్డు

69–

*583– సర్వశ్రీ డి.ఎస్.ఎస్. శివాజీ, కె. ఎర్రన్నాయుడు:– రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇచ్ఛాపురం నుంచి తడ వరకు సముద్ర తీరం వెంట రోడ్డును నిర్మించటానికి ప్రభుత్వం తలపెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ ప్రతిపాదన ప్రస్తుతం ఏ దశలో వున్నది?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):-

(అ) అవునండీ.

(ఆ) ఈ ప్రాజెక్టును ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణ సహాయం కోసం ప్రతిపాదించవలసిందిగా కేంద్ర ప్రభుత్వ యంత్రాంగ శాఖ ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖను కోరడమయింది. వారి నుండి సమాధానం అందవలసి ఉంది.

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ:- అసలు ఈ రోడ్డు ప్రతిపాదన ఏ సంవత్సరంలో చేయ 9.50 బడింది. నేను చిన్నప్పటినుంచి ఈ రోడ్డు గురించి వింటున్నాను. ఖర్చు అంచనా వేయబడి ఉంటే అంచనాల మొత్తము ఎంత ఆ ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణ సహాయం కోసం ప్రతిపాదించవలసిందిగా ఎప్పుడు కోరారు? ఆలస్యము అవడానికి కారణం ఏమిటి? అసలు ఈ రోడ్డు పని ముందుగా మన రాష్ట్ర ప్రభుత్వమే మొదలు పెట్టడానికి ఏదైనా అవకాశం ఉందా, లేదా? ఉంటే దానికి ఏమైనా నిధులు కేటాయిస్తున్నది లేనిది తెలియజేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఈ రోడ్డు ప్రతిపాదన చాలాకాలం నుంచి ఉంది. తడ ఇచ్ఛాపురము రోడ్డు అనేది 1972 నుంచి ఈ శాసనసభలో అప్పుడప్పుడు ప్రస్తావనకి వస్తూ ఉంది. దీనికి ప్రస్తుత ఎస్టిమేటు 340 కోట్ల రూపాయలు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నేను రెండుసార్లుగా యూనియన్ మినిష్టర్ ఫర్ సర్ఫేసు ట్రాన్సుపోర్టు వారికి రెండు లెటర్లు వ్రాశాను. ఒకటి 28-12-89వ తేదీ ఉన్నికృష్ణన్ గారికి ఒక లెటరు వ్రాశాను. 14-3-1989వ తేదీ మరల ఒక ఉత్తరం వ్రాశాను. రాష్ట్ర ప్రభుత్వం దీనిని పర్సూ చేస్తూ ఉంది. ఏషియన్ డెవలప్‌మెంటు బ్యాంకు ఫైనాన్సు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయమని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నాము. దీనిని గట్టిగా ఇంకా ప్రయత్నం చేస్తామని కూడ మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్వెన్షన్ బ్రేక్ చేసి ఇంకా సప్లిమెంటరీలు ఎలౌ చేసేది లేదు. అర్ధగంట చర్చ కావాలంటే నోటీసు ఇవ్వండి. ఆలోచిద్దాము.

## ENCHANCEMENT OF BUS FARES

70-

*247-Q.- Sarvasri V. Rambhupal Chowdary and Y. Ramakrishnudu:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that Andhra Pradesh State Road Transport Corporation has requested the Government to enhance bus fares;

J. No. 73-4

(b) if so, the decision taken in this regard by the Government;

(c) whether it is also a fact that the passenger bus fares in Andhra Pradesh State are higher than the rates prevailing in neighbouring States; and

(d) the number of times the passenger bus fares increased during the last three years?

Minister for Transport, Roads and Buildings (Sri G.V. Sudhakara Rao):-

(a) Yes, Sir.

(b) The matter is under serious consideration and efforts are on to build up the concensus based on dialogue and discussions among various cross-sections of people like Youth, Students, Public Interested Persons and Political Leaders. Brief note is placed before the House.

(c) No, Sir. Not yet. Comparative statement of passenger fares prevailing in the neighbouring States may kindly be seen.

| Service | Andhra Pradesh | Karnataka | Maharashtra | Madhya Pradesh | Orissa | Tamil nadu |
|---|---|---|---|---|---|---|
| Ordinary | 10 | 11.7 | 13.3 | 12.5 | 10 | 10.5 |
| Express | 13 | 12.7 | 14.6 | 15.1 | 12 | 10.5 |
| Semi Luxury | 14 | 14.8 | 18.3 | -- | 14 | -- |
| Super Deluxe | 17 | 18.7 | 23.3 | -- | 17 | 12.5 |

It may kindly be seen that the fare on the ordinary mofussil routes charged by the Road Transport Corporation which is 10 paise per K.M. is the lowest among all the neighbouring States.

It is proposed to increase the fares by 1 paise upto 40 K.Ms. and 1½ paise thereon in respect of ordinary services and 1½ paise per K.M. in respect of Semi-luxury and Deluxe fares.

(c) During 1985, Government increased the bus fares by 2 paise per K.M. i.e., from 8 paise to 10 paise in respect of all services and directed the Corporation to charge one paise (i.e. 9 paise) per K.M. only. Basing on the directions of the Government, the Corporation charged 1 paise per K.M. till April, 1987. After obtaining the permission of the Government in April, 1987, the Corporation started charging one paise extra per K.M. on all services with effect from 15th April, 1987.

During the year 1988, Government enhanced the bus fares in G.O.Ms.No.624, Transport, Roads & Buildings (Transport-II) Department, dated the 7th November, 1988 as follows:

| Sl.No. | Type of Service | Maximum Rate of Fare |
|---|---|---|
| | **MOFUSSIL SERVICE ROUTES:** (Except Tirupathi - Tirumala Route) | |
| i) | Ordinary Service | 11 paise per Kilometer |
| ii) | Express Services and Services Operated on Special Occassions. | 13 paise per Kilometer |
| iii) | Semi Luxury Services | 14 paise per Kilometer |
| iv) | Super Deluxe Services. | 17 paise per Kilometer |
| v) | Super Deluxe Services (Air Conditioned) | 30 paise per Kilometer |
| vi) | Tirupathi to Tirumala (via) Ghat Road. | |
| | i) Ordinary Service. | a) Rs. 4-50 per Adult<br>b) Rs. 2-25 per Child |
| | ii) Express Services. | a) Rs. 6-00 per Adult<br>b) Rs. 3-00 per Child |

As a consequence of public protest the hike of ordinary services of 1 N.P. was waived while retaining the hike with respect to all other categories as above.

శ్రీ కె. విద్యాధరరావు - జవాబు చాల పెద్దగా ఉన్నది. సర్క్యులేట్ చేయమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - మంత్రిగారూ, జవాబు సర్క్యులేట్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు - ఇది చాల కాంట్రావర్షియల్ ఇష్యూ. దీనిపైన అర్ధగంట చర్చ ఎలౌ చేయండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- డిమాండ్సు మీద డిస్కషన్ వచ్చినప్పుడు చెప్పండి రాంభూపాల్ చౌదరిగారు, సప్లిమెంటరీ అడగండి.

శ్రీ సి. నర్సిరెడ్డి - అధ్యక్షా, దీనిని పోస్టుపోన్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇది చాల కాంట్రావర్షియల్ ఇష్యూ. దీనిని పోస్టుపోన్ చేసి చర్చకు పర్మిషన్ ఇవ్వండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇది ఒక్క సప్లిమెంటరీతో తేలదు. పోస్టుపోన్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:- దీనిపైన చర్చకు ఎలౌ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిమాండ్సు సమయంలో మాట్లాడవచ్చు. చర్చకు నోటీసు ఇవ్వండి. ఆలోచిద్దాము. వారిని సప్లిమెంటరీ అడగండి.

శ్రీ కె. విద్యాధరరావు.- చర్చకు ఎలౌ చేసి దానిపైన వారిని మాట్లాడమనండి. మాకు అభ్యంతరం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ వేసిన వారికి సప్లిమెంటరీ వేసే రైటు ఉంది. వారి రైటుని మీరు ఇన్‌ఫ్రింజ్ చేస్తారేమిటి?

00 శ్రీ కె. విద్యాధరరావు:- వారిని క్వశ్చన్ అడగనివ్వండి. తరువాత మేము అడుగుతాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- మంత్రిగారు వారి సమాధానములో కార్పొరేషన్ ప్రభుత్వాన్ని రేట్లు పెంచమని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. నేను 'బి' క్వశ్చన్ గురించి ఇన్‌సిస్టు చేస్తున్నాను. What decisions the Government has taken? The Hon'ble Minister has very intelligently mentioned in his reply that he is taking the opinion of the cross section among the students, youth and interested persons. మరి ఇప్పటికి ఏమైనా సేకరించడం జరిగిందా? ప్రభుత్వం నిర్దిష్టంగా ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఏప్రిల్‌లో టికెట్ రేటు పెంచిన విషయం కూడా దృష్టిలో పెట్టుకొని, ఆర్.టి.సి. బస్ ఫేర్స్ పెంచేదానికి ఏమైనా ప్రయత్నము చేస్తున్నదా? గత ప్రభుత్వం గత మూడు సంవత్సరాలలో ఎన్నిసార్లు బస్ రేట్స్ పెంచిందో చెప్పమని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- హాఫెనవర్ డిస్కషన్‌కి ఎలా వేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటీసు ఇవ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రజా అవసరం దృష్ట్యా డిస్కషన్‌గా కన్వర్టు చేసిన సందర్భాలు ఉన్నాయి.

Mr. Dy. Speaker:- If you feel that this is so important what prevented you from giving notice earlier for half-an-hour discussion?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అంతమంది ఒకేసారి లేస్తే ఎట్లాగ? మీకు నోటీసు ఇవ్వడం కష్టమయితే నోటీసు లేకుండా మాకు ఎలా వేయడానికి.....

శ్రీ కె. విద్యాధరరావు:- మాకు అనకండి. తమరు గత సభలో కూడా ప్రశ్న వేసిన దానికి కన్వర్టు చేసిన సందర్భాలు ఉన్నాయి. There are number of precedents and conventions in this House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాకు అంటే ఫ్రమ్ ది పాయింట్ ఆఫ్ ది వ్యూ ఆఫ్ ది ఛెయిర్.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈవేళ మీరు ప్రత్యేకంగా నోటీసు ఇవ్వమంటే ఇవ్వడానికి క్షణం కూడా పట్టదు. ఆరు కోట్ల ప్రజలకు సంబంధించినది ఇది. గతములో బస్సులు తగలబెట్టి ఆందోళన చేసింది ఈ ప్రభుత్వం వారే.

Mr. Dy. Speaker:- Mr. Vidyadhara Rao, you are deviating from the subject. There is no need for further elaboration.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు రూలింగ్ ఇవ్వండి.

Mr. Dy. Speaker:- If you are interested in the thorough discussion, you give notice for half-an-hour discussion. We will consider and admit it.

(Interruptions)

ఎలా వేయడం ముందా, నోటీసు ఇవ్వడం ముందా? కన్వెన్షన్స్ ఉన్నాయి, రూల్సు ఉన్నాయి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, you please see Rules. Under Rule 270 you can permit discussion.

Mr. Dy. Speaker:- If you give notice then I will consider the discussion. It is not mandatory to give suo moto permission.

Sri D.K. Samarasimha Reddy:- Sir, this is going contrary to what has been agreed in the Business Advisory Committee. Let the Member rise and say what he wants to say.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- Sir, Mr. Samarasimha Reddy need not give his advice. There are so many precedents and conventions in this House. While he was on this side the previous sessions, he demanded discussion on several occasions.

Sri D.K. Samarasimha Reddy:- Sir, whether he pays heed to my advice? I have every right to advice Sir.

Mr. Dy. Speaker:- We are not against for half-an-hour discussion. But so many half-an-hour discussions may not find time.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇది ఇంపార్టెంట్ ఇష్యూ. కన్సిడర్ చేస్తామంటే కాదు. మొత్తం ప్రజానీకానికి సంబంధించినది. అనుమతి ఇస్తామని రూలింగ్ ఇవ్వండి. ఒక సప్లిమెంటరీతో ముగిస్తాను అనడం న్యాయం కాదు.

Mr. Dy. Speaker:- You cannot insist upon in this way. You give notice and we consider. Having regard to the importance of the matter it will be allowed. The Hon'ble Minister will reply to the supplementary of Sri Ch.Rambhupal Chowdary.

(Several Hon'ble Members from T.D.P. were on their feet demanding for half-an-hour discussion)

Mr. Dy. Speaker:- If all of you stand there is no use. One of you speak.

(Interruptions)

Sri D.K.Samarasimha Reddy:- Sir, Rule 71 is the enabling provision for the Speaker - whether the Speaker has to

exercise his discretion. It is not mandatory on their part as to direct or anything.....

Sri Ch. Vidyasagara Rao:- My notice is also there.....

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- I am not standing in the way. I am only giving advice. Under Rule 72 there is a proviso which enables the Speaker when only in the event of the concerned Minister consenting, he can waive notice. Otherwise, that notice cannot be waived. The Hon'ble Deputy Speaker has been asking to give a notice so that he may consider for half-an-hour discussion. It is no use of insisting. Let them give notice. Then it will be considered. If the Hon'ble Member has given notice then they must leave it to the Hon'ble Speaker to aanounce to the House. They cannot decide to take it rightnow itself. They cannot force in this way. .

(Interruptions)

Mr. Dy. Speaker:- Please resume your seats. All of you cannot speak like this.

(Interruptions)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- దీని గురించి ఇంత గొడవ ఎందుకు?

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయము)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమ ద్వారా సభ దృష్టికి ఒక విషయం తేదలచు10 కొన్నిను. రెండు, మూడు సార్లు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో కూర్చున్నప్పుడు, ప్రతిపక్ష నాయకులు కూడా వున్నప్పుడు సభలో ఏ విషయంపైనయినా చర్చను తీసుకురావాలను కొన్నప్పుడు ఒక పద్ధతిలో చేసుకొందామనే మాట అందరూ అంగీకరించడం జరిగింది. ఇక్కడవారి డిమాండ్ను మేము ఎవరమూ కాదనడంలేదు. కాని దానికి ఒక ప్రొసీజర్ వుంది. అందరూ ఏక కాలంలో లేచి ఒకే విషయం మీద మాట్లాడుతూ వుంటే - పెద్దలు నాగేశ్వర రావుగారు, నర్సిరెడ్డిగారు, విద్యాధర్‌రావుగారు, వెంకటేశ్వరరావుగారు - అందరూ కూడా లోపల ఏమి జరిగింది, ఏమి అనుకొన్నామో ఆ పద్ధతిని అమలుపరచే ప్రయత్నం చేయకుండా మరీ పెద్ద మనుషులుగా కూర్చుంటే అది న్యాయం కాదు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయము)

శ్రీ పి. నాగేశ్వరావు:- అధ్యక్షా, రోశయ్యగారు చెప్పినట్లు మేము అంగీకరించాము. మమ్మల్ని అడిగితే మేము చెపుతాము. మేము చెప్పడానికి లేచి నిలుమన్నా కూడా తమరు పర్మిషన్ ఇవ్వలేదు.

శ్రీ కె. రోశయ్య:- నేను మీకు అప్పీలు చేసేది ఒక్కటే. సభలో ఏ ఇష్యూ గురించి అయినా ఒక పద్ధతి ప్రకారం అడిగితే జవాబు చెప్పే అవకాశం వుంటుంది. ఆ రకంగా సభను నడిపించాలి. గౌరవనీయులైన నాగేశ్వరావుగారుగానీ, మరొకరుగానీ లేచి సలహా ఇవ్వడానికి మేము అడ్డంకి కాదు. దయచేసి మీరు ఆలోచించండి.

(అంతరాయము)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు అవకాశం ఇవ్వమని మేము అడిగాము. మా అభిప్రాయాన్ని చెప్పనివ్వండి అని అన్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:- స్పీకర్‌గారు అలా చేయడంలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అంతా ఒకేసారి లేచి నిలబడితే ఇంకెక్కడి అవకాశం?

(శ్రీ కె. విద్యాధరరావు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు తదితర సభ్యుల నుంచి అంతరాయము)

Mr. Dy. Speaker:- Mr. Rambhoopal Chowdary has put a supplementary question. First of all, he wants an answer for that. Do you allow it or not? First, let him get the answer for his supplementary. I will again.....

Sri P. Ashok Gajapathi Raju:- Nobody is against that. You had asked when you were in the Opposition Benches.

Mr. Dy. Speaker:- Mr. Raju, you are not going to miss it. You will have number of opportunities in this Session itself.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు హోఫెన్ అవర్ డిస్కషన్‌కు నోటీసు ఇవ్వాలన్నారు, ఇచ్చాం. ఇది ఆరుకోట్ల మంది ప్రజలకు సంబంధించిన విషయం. ఈ సమస్యను ఇంతటితో ముగిద్దామా ఏమిటి?

Sri D.K. Samarasimha Reddy:- When they have given notice of it, you can take an appropriate decision and announce it. Let the business go on.

Sri G.V. Sudhakara Rao:- Mr. Speaker Sir, various attempts have been made to evolve concensus on the question of the hike of bus fares.

(Many Members from the T.D.P. Benches Interrupted)

Mr. Dy. Speaker:- If you are not interested in the answer, you please keep silent.

గౌరవ సభ్యులు:- అధ్యక్షా, ట్రాన్స్‌లేషన్ రావడంలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అర్థంచేసుకోవాలనుకొంటే అర్థం అవుతుంది. కాకపోతే నేను తరువాత ట్రాన్స్‌లేట్ చేసి చెపుతాను.

శ్రీ జి.వి. సుధాకరరావు:- స్పీకర్‌గారూ, అనేక ప్రయత్నాలు చేయబడినవి. విద్యార్థి సంఘాలను, యువజన సంఘాలను, ప్రతి పార్టీకి సంబంధించిన యువజన సంఘాలను ఆహ్వానించడం జరిగింది. వారితో మూడు గంటలసేపు చర్చలు జరిగాయి వారే ఈ సమస్య లోపల ఎక్కువ జోక్యం కలిగించుకొనేవారు కాబట్టి వారిని పిలవడం జరిగింది. ఇక అదేమాదిరిగా ఈ విషయాలను గురించి దాదాపు చాలామంది శాసన సభ్యులకు ఉత్తరాల ద్వారా తెలుపడం జరిగింది.

(అంతరాయము)

గౌరవ సభ్యులు:- మాకు రాలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు శాసన సభ్యులకు ఉత్తరాలు పంపామన్నారు. మాలో ఎవరికి ఉత్తరాలు రాలేదు.

శ్రీ జి.వి. సుధాకరరావు:- రాకపోతే మేము చేసేది ఏమీలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారిని సమాధానం పూర్తి చేయనివ్వండి.

శ్రీ జి.వి. సుధాకరరావు:- స్పీకర్‌గారూ, వాళ్ళకు ఉత్తరాలు రాలేదు అంటున్నారు. ఇతర ఫ్లోర్ లీడర్స్‌ను అడగమనండి, వారికి ముట్టాయో లేదో? మీకు ముట్టకపోవచ్చు, ముట్టినా మీరు చదవరు కూడా.

(శ్రీ కె. విద్యాధరరావు తదితర గౌరవ సభ్యుల నుంచి అంతరాయము)

శ్రీ కె. విద్యాధరరావు:- ఫ్లోర్ లీడర్స్‌కు ఉత్తరాలు రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఫ్యాక్ట్స్ చెప్పారు. ఇక డిస్టర్బ్ చేయకండి. He is the Senior-most Legislator and an experienced Legislator. It is uncharitable to attribute anything.

శ్రీ కె. విద్యాధరరావు:- వారు ప్రొఫెసర్ అన్న సంగతి మాకు తెలుసు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారిని రిప్లయి ఇవ్వనివ్వరా ఏమిటి?

శ్రీ జి.వి. సుధాకరరావు.- స్పీకర్‌గారూ, రాంభూపాల్ చౌదరిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతాను. ఒక గౌరవ సభ్యుడు ప్రశ్న అడిగినప్పుడు దానికి సమాధానం చెప్ప వలసిన బాధ్యత మంత్రిపై వుంటుంది. కాని అలాంటి బాధ్యతను నిర్వహించడానికి అడ్డం కులు కల్పించడం సబబుకాదని చెపుతున్నాను. శాసన సభ్యులకు ఉత్తరాలు వ్రాయడమే కాకుండా పేపర్‌వారి సమావేశంలో చెప్పడం, వారు పేపర్లలో ప్రకటించడం కూడా జరిగింది ప్రతి పేపర్లో ఈ విషయం గురించి వచ్చింది. పేపర్‌ను గౌరవ సభ్యులు చదివి వుంటారను కొంటాను. అది కూడా చదవలేదు అనుకొంటే నేను దానికి బాధ్యుడిని కాదు.

(శ్రీ కె. విద్యాధరరావుగారినుంచి అంతరాయము)

Mr. Dy. Speaker:- Please do not make any comment.

శ్రీ జి.వి. సుధాకరరావు:- ఈరోజు ప్రతి విషయాన్ని గురించి మొత్తం రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చి వివరంగా ఒక పేపర్‌లో సభ్యులకు అందచేయడం జరిగింది. బాధ్యత గల ప్రభుత్వము కాబట్టి మేము ఎంతమంది అభిప్రాయాలు సేకరిస్తామో, ఎంత మంది విషయాలు చెప్పితే అంతవరకు మేము ప్రయత్నం చేయడం జరుగుతుంది. అధికారం లోని ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత ఆ ప్రభుత్వానికి ఉంటుంది. బాధ్యత తీసుకోకముందే, సమాచారం, ప్రచారం, అభిప్రాయం సేకరించడం జరుగుతుంది. ప్రభు త్వమే బాధ్యతగా ఉంటుంది. ప్రభుత్వ పాలసీని మాత్రం మార్పించే అధికారం ఎవరికీ లేదని మనవి చేస్తున్నాను. ఆ ప్రభుత్వానికి వ్యతిరేకత ఉంటే దాని పరిణామాలు కూడా ప్రభుత్వం తీసుకుంటుంది. రెండవది - రాంభూపాల్ చౌదరిగారు అడిగారు - బహుశః వారు వినలేదు ఏమో, అర్థం కాలేదేమో, వారు మూడు పర్యాయాలు రేటు పెంచడం జరిగింది. కాబట్టి అన్ని వివరాలు ఉన్నాయి. సభ్యులు ఓపికతో ఉండాలి. ప్రభుత్వం చేసే నిర్ణయాల గురించి శ్రద్ధతో వివరాలు, విషయాలు సేకరించుకుని, చదివి అర్థం చేసుకున్నట్లయితే హాఫ్ ఏన్ అవర్ డిస్కషన్ అవసరం లేదు. ఏది అవసరం ఉందో అది కూడా పేపరు ద్వారా వచ్చింది. నా మనవి ఏమిటంటే, మీరు చదవండి? ఇది కాక ఇంకేదైనా విషయం అడిగితే హాఫ్ ఏన్ అవర్ డిస్కషన్ అవసరమనుకుంటే నాకు అభ్యంతరం లేదు. కాని నాకు తోచినంతవరకు అన్ని వివరాలు సభ్యులకు ఇవ్వడం జరిగింది. దానివల్ల హాఫ్ ఏన్ అవర్ డిస్కషన్ అవసరం లేదని మనవి చేస్తున్నాను. చివరకు - స్పీకర్‌సార్ - పాపము వారు ప్రశ్న వేసినప్పుడు మేము అభ్యంతరం చెప్పాము. మేము అవలంభించిన విధానం అప్పుడు ఆ తెలుగు దేశం పార్టీ అవలంభించిన విధానంలో చాలా తేడా ఉన్నది. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహ రిస్తున్నాము కాబట్టి, ఇన్ని విషయాలు, ఇన్ని వివరాలు గౌరవసభ్యులకు అందచేయడం జరిగింది. కాబట్టి, దీని గురించి డిస్కషన్‌కు అవకాశం లేదు. దయచేసి, యీ విషయం ఆలోచించండని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి.- మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలో వారు ఏమి అన్నా రే, ప్రభుత్వానికి నిర్ణయం తీసుకోవడానికి సర్వాధికారాలు ఉన్నాయని అన్నారు.

ప్రభుత్వాన్ని సక్రమంగా నడపాలనిచెప్పి మాకు కూడా సర్వాధికారాలు ఉన్నాయి. అది మరచిపోకూడదు. ప్రజలకు సంబంధించినంతవరకు మీరు ఏవిధంగా పరిపాలన సాగించాలనే సలహా ఇచ్చే అధికారం మాకు పూర్తిగా ఉన్నది. దాన్ని వినకుండా యిష్టం వచ్చినట్లు నిర్ణయం తీసుకుంటే, అది డెమాక్రసీ కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.వి. సుధాకరరావు:– నేను చెప్పింది వారు సరిగా అర్థం చేసుకోలేదు. నిర్ణయాలకు సంబంధించిన విషయాలు నిర్ణయం తీసుకోకముందు సమాచారం కారణాలు కొరకు ప్రజల ముందు పెట్టాలి. అది ప్రజాస్వామ్య విధానం. అది నేను ముందు పెట్టాను. గత రెండు మాసాల నుంచి యీ విషయం చర్చించడం జరుగుతున్నది. ఇది ప్రాజాస్వామ్య పద్ధతి. దయచేసి వినండి? నేను ఒక ప్రొఫెసర్‌గా, ఒక ఐడియాలజిస్టుగా చెప్పుతున్నాను. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోకముందు దానికి సంబంధించిన వివరాలు, సమాచారం కూడా ప్రజల ముందు పెడతాము, శాసనసభలో తెస్తాము. చర్చ తరువాత, ప్రజల అభిప్రాయం సేకరించిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుంది. ఆ నిర్ణయం తీసుకున్నంక.....

శ్రీ సి. నర్సిరెడ్డి:– పిల్లలకు చెప్పినట్లు.....

(ఇంటరప్షన్)

శ్రీ జి.వి. సుధాకరరావు:– తెలిస్తే యీ మాటలు మాట్లాడరు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రిప్లయి వినండి.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– హౌ కెన్ హి మిస్‌లీడ్ ది హౌసు.....

శ్రీ సి. నర్సిరెడ్డి:– మా సలహా తీసుకోలేదు, తీసుకున్నాం అంటున్నారు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు రిప్లయి ఇచ్చిన తరువాత కన్సిడర్ చేస్తాము....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మమ్మల్ని చెప్పనియ్యరు... ఇది ఎట్లా?... కాదుసార్, రోశయ్యగారు ఒక ఆరోపణ చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు రిప్లయి అయిన తరువాత.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– రోశయ్యగారు చేసిన ఆరోపణ ఏమిటి? మేము మాట్లాడ వద్దా?

మిస్టర్ స్పీకర్:– మీ ఒపీనియన్ అవసరం అయితే తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎవరు అడిగితే రిప్లయి ఇస్తున్నారు?.....

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నర్సిరెడ్డిగారు అడిగిన దానికి....

శ్రీ జి.వి. సుధాకరరావు:- అయితే, ఆ విధంగా ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించి అనేక వివరాలు పంపించడం జరిగింది. అంతేకాకుండా అన్ని వివరాలు దయచేసి చదువుకోండి. ఇంకా ఏద్వైనా చర్చకు అవకాశం ఉంది అంటే మీరు అనుమతించండి? లేక వారు కోరే హాఫ్ ఏన్ అవర్ డిస్కషన్ సర్వైంది కాదు. అవసరం లేదు. కాని వారు ఒప్పుకోవడం లేదు. నేను ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పాను. తెల్లవారుజామున 5-00 గం.లకు ఒక నిర్ణయానికి వచ్చి, 10-00 గం.లకు ఆఫీసుకు వచ్చి ప్రకటించడం ఏది పద్ధతా?...

(ఇంటరప్షన్)

(తెలుగుదేశం సభ్యుల వైపు నుంచి అంతరాయం)

Mr. Dy. Speaker:- You cannot dictate terms... You must allow the House to go.

Sri K. Vidyadhara Rao:- (Interruption)

Mr. Dy. Speaker:- You cannot dictate terms. You are attributing motives. That is not the democratic way.

(Interruptions from T.D.P. Members)

(Mr. Deputy Speaker on his legs)

Mr. Dy. Speaker:- After the question-hour time is over, according to the procedure, only one supplementary has to be allowed. That is over. Undoubtedly it is a question of public importance. You have given notice to allow for an half-an-hour discussion.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరే మాట్లాడుతూ వుంటే మాకు అవకాశం వచ్చేది ఎప్పుడు? మీరు నన్ను క్షమించాలి. మేము క్లారిఫికేషన్ కోరినప్పుడు, స్పష్టమైన ఎలిగేషన్ చేసినప్పుడు, మాకు అవకాశం యివ్వాలి కదా. అధ్యక్షా, ఇదంతా ఏమిటి? లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ను, ఫ్లోర్ లీడర్సును పిలిచామని వారు అన్నారు. పిలవలేదు అని మేము అంటున్నాము. ఎవరయినా ఫ్లోర్ లీడర్ అటెండ్ అయ్యారా? జవాబు చెప్పండి. అధ్యక్షా, మమ్మల్ని కూర్చోమంటే మేము కూర్చుంటాము.

Mr. Dy. Speaker:- Now, Mr. Nageswara Rao express his view on this point.

శ్రీ కె. విద్యాధరరావు:- మేజర్ అపోజిషన్ వారికి అవకాశం యివ్వకపోవడం, ఏమి సాంప్రదాయం?

— Mr. Dy. Speaker:- You have expressed your view-point sufficiently. I have to listen to the views of others also.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇది మంచి సాంప్రదాయం కాదు. మొదటివారిగా ఉన్నత స్థానంలో కూర్చున్నారు ప్రతిపక్షాలను నిరాశపరచవద్దు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు ప్రతపక్ష నాయకులను పిలిచామని అన్నారు. మాకు యిన్విటేషన్ రాలేదు. సమావేశానికి హాజరు కాలేదు. రెండవ విషయం. ఇది పబ్లిక్ యింపార్టెన్స్ కలిగిన యిష్యూ కనుక అర్ధగంట చర్చ కావాలని అడిగాము. ఇప్పటికే ఎంతో విలువైన టైమ్ వేస్ట్ అయింది. మీరు అరగంట చర్చకు అనుమతిస్తే బాగుంటుంది. ఎవరు ఏమి చేస్తున్నారనేది ఆంధ్రదేశం చూస్తోంది. మీ ద్వారా గౌరవనీయులైన మంత్రిగారిని అర్ధగంట చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను. ఆంధ్రదేశం అంతటా బస్ ఛార్జెస్ పెరగడం వల్ల ప్రజలలో పెరిగిన ఆందోళనను తెలియజేయడానికి అవకాశం వుంటుంది కనుక, అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మమ్మల్ని ఎవరినీ కూడా మంత్రిగారు అడిగింది లేదు. గత ప్రభుత్వంలో పిలిచి అడిగినప్పుడు ఇదే కాంగ్రెస్ పార్టీ వారు వ్యతిరేకించారు. అదేవిధంగా చెన్నారెడ్డి గారితో సహా, బస్సు ఛార్జీలను పెంచినప్పుడు బస్సు డిపోల ముందు కూర్చొని ఆందోళన చేశారు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి చప్పట్లు)

అప్పుడు ప్రభుత్వం వెనక్కు పోయి ఆర్డినరీ బస్సులకు ఛార్జెస్ తగ్గించింది. ఆనాడు బస్సుల ముందు కూర్చున్న వారే ఈనాడు మిమ్మల్ని అడగకుండానే పెంచుతాము అంటున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి షేమ్ షేమ్ అంటూ కేకలు)

వాస్తవం ఏమిటో తెలుపవలసిందిగా కోరుతున్నాను. చర్చకు అవకాశం యివ్వము అని అంటే ఎట్లా? అరగంట చర్చకు అనుమతించండి. అవసరమైతే ఒకపూట కూర్చొని అయినా చర్చించుకుందాము. ఆనాడు బస్సు డిపోల ముందు ఎందుకు కూర్చున్నారు? ఈనాడు ఎందుకు పెంచుతున్నారు? మమ్మల్ను, రాష్ట్రంలోని ప్రజానీకాన్ని అర్థం చేసుకోనివ్వండి. తరువాత మీ యిష్టం వచ్చినట్లు చేయండి. ప్రజలను అర్థం చేసుకోనివ్వరు, మమ్మల్నూ అర్థం చేసుకోనివ్వరు. ఇతరులు బస్సు ఛార్జీలను పెంచితే డిపోలముందు కూర్చుంటారా? మీరు బస్సు ఛార్జీలను పెంచితే కరెక్టు. మీరు బస్సులను తగులబెడితో కరెక్టు, ఇతరులు తగులబెడితే తప్పు. మీరు ఇటువైపు (ప్రతిపక్షం) వుంటే నియమాలు పాటించనక్కరలేదు. మీరు అటు (అధికారపక్షం) వైపు కూర్చుంటే అన్ని నియమాలూ కావాలి. ఇది ఏమి శాస్త్రం? ఇది ఏమి నియమం? కాస్త చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ఎవరిని ఎక్కడ కూర్చోబెట్టడం మంచిదో, తేల్చి ప్రజలు ఎక్కడ కూర్చోపెట్టాలో అక్కడే కూర్చోపెట్టారు. ఇప్పుడు ఆ విషయంలోకి పోవద్దు.

(ఇంటరప్షన్స్)

మన ముందు వున్న పాయింట్ ఆఫ్ యాన్ అవర్ డిస్కషన్ అవసరమా, కాదా అనేది. ఆ విషయం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.వి. సుధాకరరావు.- అధ్యక్షా, నేను సమాధానం యింగ్లీషులో చెప్పడం వల్ల సరిగా అర్థం చేసుకున్నారో, లేదో. మరలా చెబుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మాకు బాగానే అర్థం అయ్యింది.

శ్రీ జి.వి. సుధాకరరావు:- దయచేసి కూర్చొని వినే ప్రయత్నం చేయండి. ఇదంతా ఎట్లా ఉత్పన్నం అయిందంటే, ప్రశ్న రూపంలో వచ్చేసరికి ఈవిధంగా సమాధానం చెప్పవలసి వచ్చింది. ప్రశ్న కాకుండా వుంటే, నేను ఏమి చేసే వాడినో, ఎవరిని సంప్రదించి వుండే వాడినో.

Sri K. Vidyadhara Rao:- Sir, you see how conveniently he is twisting the statement?

శ్రీ జి.వి. సుధాకరరావు:- ప్రశ్నకు నేను యిచ్చిన సమాధానం అది. సమస్య ఏదయితే వుందో దాన్ని నేను విస్మరించుకోలేదు. మీరు కాంటెక్స్టును అర్థం చేసుకోవాలి. నా స్టేట్‌మెంట్ ప్రశ్నకు సమాధానం మాత్రమే. ఇది ప్రశ్నగా రాకపోయినట్లయితే నేను చొరవ తీసుకొని ఈ విధంగా సమాధానం చెప్పకపోయి వుండే వాడిని. ప్రశ్నకు అనుగుణంగా ఈ రకంగా సమాధానం యివ్వడం జరిగింది. ఇప్పటికి కూడా లీడర్ ఆఫ్ ది ఆపోజిషన్‌ను మాత్రమే కాకుండా యింకా యితర నాయకులు అందరినీ కూడా నేను సంప్రదించుతాను. వారితో విచారిస్తాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం.బి. చౌహాన్:- మేము అడిగింది అర్థగంట చర్చ గురించి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, వారు మాట్లాడేది మాకు అర్థం కావడం లేదు. సరిగా వినపడడం లేదు.

శ్రీ జి.వి. సుధాకరరావు:- దాన్ని అనుసరించే నేను ఈ రోజు ఎగ్జాస్టివ్ నోట్‌ను పెట్టడం జరిగింది. ఆ నోట్‌ను ఆధారంగా తీసుకొని ఎప్పుడయితే నేను గవర్నింగ్ బాడీ నాయకులను సమావేశానికి పిలుస్తానో, మీతో కూడా చర్చలకు సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను. నేను ఎవరి మీదా ఎలిగేషన్స్ పెట్టలేదు. ఏ వ్యక్తిని గురించి మాట్లాడలేదు. ఎవరి పేరూ తీసుకోలేదు. నేను సిద్ధాంతపరంగా ప్రజాస్వామ్య విధానం, నియంతృత్వం ఏ

మాదిరిగా వుంటాయో ఉదాహరణపూర్వకంగా చెప్పానే తప్ప, నేను పేర్లు తీసుకొని చెప్పలేదు. నాకు ఆ అవసరం లేదు. ముందుగా మీరు నేను యిచ్చిన నోట్స్ చదవండి. అది చదివాక, యింకా ఏవయినా తెలుసుకోవలసిన విషయాలు వుంటే, అర్ధగంట వర్చకు అనుమతించండి. సమాధానం చెబుతాను. అంతే తప్ప, అల్లరి, గొడవా మంచివి కావు. నిష్ప్రయోజనం.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఎవరికీ అర్థం కావడం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి. మంత్రిగారు తమ జవాబు తాము చెప్పారు. గౌ. సభ్యులు ఇచ్చిన నోటీసు మీద నిర్ణయం తీసుకోడానికి ఉ. మీకు సంపూర్ణంగా అధికారం ఉంది. మీరు నిర్ణయం తీసుకోండి. ఆ నిర్ణయానికి బద్ధులమై ఉంటాము. ఫర్దర్ డిస్కషన్ అవసరం. రూల్ 70 క్రింద వారు ఇచ్చిన నోటీసును ఎగ్జామిన్ చేసి, ఒక నిర్ణయం తీసుకోండి. ఇప్పటికిప్పుడే చెప్పక్కరలేదు. సమావేశం అయ్యేలోగా మీరు ప్రకటించవచ్చు.

(ఇంటరప్షన్స్)

(శ్రీ కె. విద్యాధరరావు, శ్రీ ఎం. రఘుమారెడ్డి, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు మొదలైన వారు తమ స్థానాలలో లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

Sri D.K. Samarasimha Reddy:- We cannot dictate to the Speaker. We cannot force the Speaker to announce his decision right now over here. We must give him sufficient time.

(Interruptions)

Sir, during the course of the day, you can make an announcement about the notice. Can't you have that much of patience?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఫైర్‌ను డిక్టేట్ చేయరాదని రెవెన్యూ మంత్రి శ్రీ సమరసింహారెడ్డిగారు చాలాసార్లు చెబుతున్నారు. మా ఉద్దేశం అది కాదు. మీకు డిస్క్రిషన్ ఉంది. నిర్ణయం తీసుకోండి. మంత్రిగారి సమాధానం చాలా ఎలాబరేటెడ్‌గా ఉంది. మా అదృష్టమో, మా చెవుల అదృష్టమో కానీ, నేను అర్థం చేసుకోలేకపోతున్నాను. ఎవరికయినా అర్థమయిందో లేదో తెలియదు. బహుశా గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా అర్థమయిందని అనుకోను. వారు మా రెస్క్యూకు రావాలి. వారు చెప్పించి అర్థం కాలేదేమోనని మంత్రిగారే అన్నారు. "పత్రికలలో చూశారు, ప్రశ్న వేశారు కనుక మీ ఖర్మ, ఇది నా జవాబు" అన్నట్లు ఉంది. కరీంనగర్ పర్యటనకు వార్లు వచ్చినప్పుడు ప్రయివేటు బస్సులను అన్నిటిని తగలబెట్టండి అన్నట్లుగా పేపర్‌లో వచ్చింది. పొరపాటు ప్రకటన కావచ్చు, పత్రికలలో పొరపాటుగా వచ్చి ఉండవచ్చు అనుకున్నాము. ప్రతిపక్షాల నాయకులకు ఉత్తరాలు పంపామని అన్నారు. మాకెవరికీ రాలేదు. వస్తే ఎవరో ఒకరయినా వచ్చేవారు కదా? సభను మిస్‌లీడ్ చేస్తే ఎట్లా? ఇందులో కొంప. మునిగేదేం లేదు.

అర్ధగంట చర్చకు అంగీకరించండి. మంత్రిగారు దగ్గరగా ఉంటారు కనుక చెప్పేది వినే అవకాశం ఉంటుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి.- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ.....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వరా? అరగంట నుంచి అవకాశమిస్తారేమోనని కూర్చునే ఉన్నాము. ఒక్కసారి కూడా ఇవ్వరా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి. వారి తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మంత్రిగారు మాట్లాడుతూ, వారు చెప్పిన ఇంగ్లీషు మాకు అర్థం కాలేదన్నారు. ఇది చాలా సీరియస్ విషయం. మా పట్ల రిమార్క్. మాకు ఇంగ్లీష్ అర్థం కాకపోయినా, వారు చెప్పిన తెలుగు కూడా దురదృష్టవశాత్తు అర్థం కాలేదు. ఆంధ్రదేశంలో ఉన్నాము. మాతృభాష తెలుగు. అయినా అర్థం కాలేదు. నాకే కాదు. ఎవరికీ కాలేదు. తమరికి అర్థమయిందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పూర్తిగా నాకు అర్థమయింది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అయితే చెప్పండి. ఏమయినా కానీ మంత్రిగారు లర్న్డ్ పెద్ద మనిషిగా ఆ రిమార్క్ చేయడం మంచిది కాదు. ఏం మాట్లాడాలి, ఏం మాట్లాడకూడదు అనే విచక్షణ లేకుండా మాట్లాడితే బాధగా ఉంది. మమ్మల్ని పిలిచామన్నారు. ఉత్తరం ఉంటే చూపమనండి. ఆధారం ఉండాలి కదా? అదీ లేదు. ఇది ప్రజలకు సంబంధించిన విషయం. ప్రభుత్వం మేలు కోసమే చెబుతున్నాను. మనల్ని ప్రజలు ఇక్కడకు సభను సక్రమంగా నడపడానికి పంపారు. వారు తప్పు చేయరాదనే భావంతో మాట్లాడుతున్నాము. దానికి కూడా మీరు అవకాశమివ్వకపోతే ఎట్లా? దీనివల్ల మీరు కూడా తప్పు చేసిన దానికి దోహదం చేసినట్లు అవుతుంది. అర్ధగంట చర్చ కావాలని అన్నాము. సదుద్దేశంతో, ప్రజాస్వామ్యం సక్రమంగా నడవాలని ఉంటే, సరైన నిర్ణయం తీసుకోవాలని తమరిని ప్రార్థిస్తున్నాను.

డా. ఎం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా చిన్న విషయమని నేను మనవి చేస్తున్నాను. అర్ధగంట చర్చకు ఒప్పుకుంటున్నాము, మీరు అనుమతిస్తే.

శ్రీ కె. విద్యాధరరావు:- థాంక్స్ ఇందాకే గౌరవ ముఖ్యమంత్రిగారు చెబితే టైం సేవ్ అయ్యేది. చాలా స్పష్టంగా చెప్పారు. వారికి ధన్యవాదాలు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- దీనిపై అర్ధగంట చర్చకు ఎలవ్ చేయడం జరిగింది.

## పాడి పరిశ్రమను విస్తరించుట

71-

*320- శ్రీమతి జి. అరుణ:- పశు సంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పాల ఉత్పత్తిని పెంచడానికి నాలుగు కోట్ల రూపాయలతో పాడి పరిశ్రమను విస్తరించడానికి ప్రభుత్వము యోచిస్తున్నదా;

(ఆ) అయినచో, దాని వివరాలేమి?

పశు సంవర్ధక శాఖ మంత్రి (శ్రీ ఎస్. వెంకటరెడ్డి):-

(అ), (ఆ) రాష్ట్రంలో పాడి పరిశ్రమను విస్తరింప చేయాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది. ఆ వివరాలను రూపొందిస్తున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- చిత్తూరు జిల్లాలో పాల ఉత్పత్తిదారులకు రూ. 4 కోట్ల బకాయిలు చెల్లించాలి. వారు బాధపడుతున్నారు. ముఖ్యమైన సమస్య ఇది.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి జి. అరుణ:- అధ్యక్షా, నేను ప్రశ్న వేశాను. నాకు అవకాశం ఇవ్వాలి.

(ఇంటరప్షన్స్)

చిత్తూరు జిల్లాలో ఎన్.డి.డి.సి. క్రింద ఏ ఏ పథకాలు ఉన్నాయి? వివరాలు చెబుతారా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:- చిత్తూరు జిల్లాలో పాడి కార్యక్రమం క్రింద రూ.2 కోట్ల 55 లక్షలు, రేణిగుంటలో ఒకటిన్నర లీటర్ల కెపాసిటీతో రూ. 6.33 లక్షలు, మదనపల్లిలో పాల శీతల కేంద్రానికి విస్తరణకుగాను రూ. 39 లక్షలు, వేలేరులో రూ. 31 లక్షలు వ్యయంతో పథకాలున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో ఫర్దర్ సప్లిమెంటరీస్.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో పాల ఉత్పత్తిదారులకు రూ. 4.50 కోట్లు చెల్లించలేదు. తీవ్రమైన సమస్య ఇది. జనవరి నుంచీ పేమెంట్ లేదు. రైతులు బాధపడుతున్నారు. మంత్రిగారు దీని గురించి చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో ఫర్దర్ సప్లిమెంటరీస్. ఏ ప్రొసీజర్ ప్రకారం అడుగుతున్నారు. If you want, you might give a short notice question.

## SETTLEMENT OF OLD AGE, WIDOWS ETC., PENSIONS

72-

*474-Q.- Sarvasri A. Dharma Rao, G. Venkata Reddy, Ch. Ramachandra Rao, B. Janardhan and D. Sivarama Raju:- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether there is any proposal to settle all the applications for the Agricultural labourers, old age and widows pensions pending since the last 5 years; and

(b) whether the Government take steps to clear of the arrears of pensions due to the beneficiaries to whom the Government had already granted pensions?

Minister for Social Welfare (Dr. (Mrs.) J.Geetha Reddy):-

(a) No, Sir.

(b) Yes, Sir. Steps are being taken to clear the arrears as per the targets and availability of funds for the three types of pensions namely old age pensions, widow pensions and Landless Agricultural Workers Pensions.

శ్రీ జి. వెంకటరెడ్డి:- మంత్రిగారు సమాధానం చెబుతూ లేదని చెప్పారు. పెన్షన్ నిమిత్తం చాలా అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయి. డిస్పోజ్ చేయడానికి తీసుకొనే చర్యలు ఏమిటి?

శ్రీమతి జె. గీతారెడ్డి:- ఫండ్స్ అవైలబిలిటీని బట్టి తప్పకుండా డిస్పోజ్ చేసే ప్రయత్నం చేస్తాము.

### జాతీయ అక్షరాస్యతా కేంద్రములు

73-

*756- శ్రీ కోడెల శివప్రసాదరావు:- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో జాతీయ అక్షరాస్యతా ప్రచారోద్యమం క్రింద ప్రారంభించిన కేంద్రాలెన్ని;

(ఆ) వాటికి కేటాయించిన నిధులెన్ని;

(ఇ) అందులో గుంటూరు జిల్లాకు కేటాయించిన మొత్తమెంత;

(ఈ) నర్సారావుపేటకు చెందిన రొంపిచెర్ల మండలంలో నిధుల దుర్వినియోగం జరిగిన మాట నిజమేనా?

మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పి. శమంతకమణి):-

(అ) మొత్తం 20,920 వయోజన విద్యా కేంద్రాలను మంజూరు చేయడమయింది.

(ఆ) 1989-90లో రాష్ట్రం, కేంద్రం, స్వచ్ఛంద-సంస్థలకు చెందిన ప్రాజెక్టు లన్నిటికి చేసిన మొత్తం వ్యయం రూ. 1100.47 లక్షలు.

(ఇ) గుంటూరు జిల్లాలోని ప్రాజెక్టులకుగాను రాష్ట్ర, కేంద్ర స్వచ్ఛంద సంస్థ లకు కేటాయించిన మొత్తం రూ. 59.373 లక్షలు.

(ఈ) పరిశీలనలో ఉంది.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- ఈ యొక్క పథకం ధ్యేయం చాలా గొప్పది. కానీ ఫలితాలు చాలా చిన్నవిగా ఉన్నాయి. సుమారుగా 20 వేల కేంద్రాలున్నాయని మంత్రిగారు చెప్పారు. కొన్ని మండలాల్లో నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. అక్షరాస్యత లేని వారికి అక్షరాస్యత కలగజేయాలన్న ఉద్దేశ్యం నెరవేరడం లేదు. కేంద్రాలను గ్రామాల్లో ఏర్పాటు చేయాలనుకొన్నాము. అలాంటప్పుడు పట్టణాల్లో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం ఎందుకు? నర్సారావుపేట, రాంపిచెర్ల మండలంలో 30 కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనుకొంటే, ఆ కేంద్రాలలోని ఉద్యోగస్థులు నర్సారావు పట్టణంలో ఉండడము వలన ఒక్క కేంద్రం కూడా సక్రమంగా నడవడం లేదు. దానివల్ల అనుకొన్న ప్రయోజనం చేకూరడం లేదు ఈ 30 కేంద్రాలు నర్సారావుపేట నెహ్రూ యువజన సంఘం అధ్వర్యంలో నడపబడుతున్నాయి. కేంద్రాలు ఏర్పాటు చేసిన తరువాత కార్యకర్తలను నియమించడంలో లంచం తీసుకొని చేసినందువల్ల సరిగా జరగలేదు. కేంద్రానికి మంజూరయిన నిధులూ, పలకలూ, పుస్తకాలూ, బలపాలూ దుర్వినియోగం అయ్యాయి. ఈ విషయం గత డిసెంబరు 28వ తేదీన దేశాయ్‌గారు వచ్చినప్పుడు రిపోర్టు చేయడం జరిగింది. ఫలితాలు ఏమీ లేనప్పటికీ నిధులు మాత్రం దుర్వినియోగం జరిగిన వాటి మీద తగు చర్యలు తీసుకోలేదు. ఒక రిపోర్టు తయారు చేసిన దానిని ప్రభుత్వానికి అంద చేయడం కూడా జరిగింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం పని చేయని కేంద్రాలను తొలగించి ప్రత్యేకమయిన కేంద్రాలను ఏర్పాటు చేస్తారా? ఎప్పటిలోగా చర్య తీసుకొంటారు?

శ్రీమతి పి. శమంతకమణి:- అధ్యక్షా, గుంటూరు జిల్లా రాంపిచెర్ల మండలంలో వయోజన విద్యా కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నర్సారావుపేట స్వచ్ఛంద సంస్థ నెహ్రూ యువజన సంఘం కార్యకలాపాలను పరిశీలించిన జాయింటు ఎవాల్యుయేషన్ టీం బృందం దానికి సి-2 కేడరును ఇచ్చారు. ఈ స్వచ్ఛంద సంస్థ నిర్వహణ సంతృప్తికరంగా లేనందున భవిష్యత్తులో ఎటువంటి ప్రాజెక్టులను ఈ సంస్థకు అప్పగించరు. పూర్తిచేసిన ప్రాజెక్టు వాస్తవ నిర్వహణను పరిశీలించిన మీదట 2వ వాయిదాను విడుదల చేయవలసి ఉంది. అయితే

ఈ విషయంలో తదుపరి చర్య కొనసాగుతున్నది. 20వ తేదీన నర్సారావుపేట మండలంలో పర్యటించిన సందర్భంలో అక్కడ పని చేస్తున్న ఉద్యోగస్థులు లేనందువల్ల, ఈ పరిశీలన మరొకసారి వాయిదా వేయడం జరిగింది. పరిశీలనలో వివరాలు తెలిసిన తరువాత చర్య తీసుకొంటాము.

(20-3-1990వ తేదీ నుండి 21-3-1990 తేదీకి
అదనపు ఉప ప్రశ్నల కొరకు వాయిదా వేయబడిన ప్రశ్న)

నాగార్జునసాగర్ ఎడమకాలువపై ఎత్తిపోతల పథకాలు

Sri R. Chenga Reddy:- Sir, the answer to this question is placed on the table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE FOR FURNISHING THE DETAILS OF ALLOCATION OF WATER UNDER LIFT IRRIGATION SCHEMES OF NAGARJUNASAGAR LEFT CANAL

I. Information furnished in pursuance of the discussions in the Legislative Assembly relating to Question No. 135, dated: 20.3.1990:

1. Allocation of water for Lift Irrigation Schemes under Nagarjunasagar Left Canal - 9.6 T.M.C.

2. Ayacut proposed to be developed 50,000 acres equivalent wet or 40,000 acres wet + 30,000 irrigated dry.

3. Quantity of water allotted to 18 Co-operative Lift Irrigation Schemes which are taken over by the Govt. in 1982 - 5.373 T.M.C.

4. Ayacut proposed under the 18 Co-operative Lift Irrigation Schemes 37,522 acres.

5. Till the time of take over by the Govt., the Co-operative Societies spent an amount of Rs. 103.77 lakhs upto 1982. After they have been taken over by the Govt., an amount of Rs. 634.94 lakhs has been spent by the Govt.

6. Till 1982, an extent of 11,064 acres was brought under irrigation under the 18 Co-operative Lift Irrigation Schemes. After they are taken over by the Govt., an extent of 25,315 acres is being irrigated in Khariff and 23,300 acres

is being irrigated under Rabi. In June 1984 Govt. instructed the Irrigation Development Corporation that no further rennovation works should be taken up from the project funds and only maintenance of already developed ayacut should be attended to.

7. Government had to pay to the State Bank of Hyderabad Andhra Bank and the A.P.C.C.A.D.B., Miryalaguda an amount of Rs. 2.37 crores as also interest till the date of payment towards the loans obtained by the Co-operative Societies for execution of the Lift Irrigation Schemes. Government have already paid an amount of Rs. 120 lakhs to the Banks and the balance will also be shortly paid. After the clearance of loans to the Banks balance renovation works will be taken up for developing the remaining ayacut.

II. (a) L.I. Schemes Commissioned by A.P.S.I.D.C. Ltd. (Nalgonda Dist.)

| S. No. | Name of the L.I. Scheme | Water allocation in T.M.C. | Ayacut proposed in acres | Estimated cost Rs. in lakhs | Remarks |
|---|---|---|---|---|---|
| 1. | L-28 | 0.084 | 1,050 | 10.95 | |
| 2. | L-32 | 0.217 | 2,554 | 26.93 | |
| 3. | R-5 | 0.090 | 850 | 5.60 | |
| 4. | R-9 | 0.414 | 3,500 | 33.53 | |
| 5. | L-3 | 0.207 | 4,800 | 86.84 (For Stage I & II. Stage I only commissioned at a cost of Rs. 58.50) | |
| 6. | L-1 | 0.092 | 1,575 | 58.76 | |
| 7. | L-9B | 0.083 | 1,455 | 44.16 | |
| | Total: | 1.187 | 15,784 | 266.77 | |

(b) L.I. Schemes under execution by A.P.S.I.D.C (Nalgonda Dist.)

| | | | | |
|---|---|---|---|---|
| 1. | L-2 | 0.110 | 1,885 | 58.26 |
| 2. | L-4. 5 | 0.105 | 1,840 | 40.19 |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | L-8-9A | 0.107 | 1,875 | 46.18 |
| 4. | L-10 | 0.083 | 1,445 | 39.07 |
| 5. | L-22-23 | 0.162 | 2,838 | 55.29 |
| 6. | L-35 | 0.411 | 4,900 | 111.00 |
| | Total: | 0.978 | 14,783 | 350.62 |

(c) L.I. Schemes to be taken up during 1990-91 by A.P.S. I.D.C. (Nalgonda Dist.)

| | | | Tentative | Estimated Cost |
|---|---|---|---|---|
| 1. | L-6 | 0.038 | 674 | 25.00 |
| 2. | Special Chilakurthy | 0.147 | 2,100 | 75.00 |
| 3. | R-10 | 0.216 | 3,080 | 65.00 |
| 4. | R-3 | 0.035 | 600 | 16.50 |
| 5. | L-34 | 0.035 | 600 | 16.00 |
| | Total: | 0.471 | 7,054 | 197.50 |

(d) L.I. Schemes proposed to be taken up during 1991-92 by A.P.S.I.D.C. (Nalgonda Dist.)

| | | | | |
|---|---|---|---|---|
| 1. | L-36 | 0.035 | 600 | 18.00 |

Thus a total quantity of 8.044 T.M.C. of water is proposed for Lift Irrigation Schemes of Nalgonda District for the 37 L.I. Schemes. This includes a quantity of 5.373 T.M.C. for 18 Co-operative Lift Irrigation Schemes and a further quantity of 2.671 T.M.C. for 19 I.D.C. Schemes. The total Irrigation Potential to be created in Nalgonda District is 75,743 Acres. This includes 37,522 acres under 18 Co-operative Schemes and Acs. 38,221 under I.D.C. Schemes.

III. (a) L.I. Schemes under Execution: (Khammam District)

| | | Quantity of Water | Ayacut | Cost of the Schemes |
|---|---|---|---|---|
| 1. | Vemsur | 0.28 | Acs. 4900 | 140 lakhs |
| 2. | Venkatavapalem | 0.071 | Acs. 1300 | 33.27 lakhs |
| | Total: | 0.351 | Acs. 6200 | 173.27 lakhs |

(b) Schemes proposed to be taken up during 1990-91 in Khammam District.

| | | Quantity of Water | Ayacut | Cost of the Schemes |
|---|---|---|---|---|
| 1. | Muthapuram | 0.286 | Acs. 5000 | 140.00 lakhs |

(c) Schemes proposed to be taken up during 1991-92:

| | | Quantity of Water | Ayacut | Cost of the Schemes |
|---|---|---|---|---|
| 1. | Tallapenta | 0.103 | Acs. 1800 | 70.00 lakhs |
| 2. | Kasoalabendam | 0.057 | Acs. 1000 | 40.00 lakhs |
| 3. | Tekulapally | 0.057 | Acs. 1000 | 41.00 lakhs |
| 4. | Enkur | 0.057 | Acs. 1000 | 40.00 lakhs |
| 5. | Kaikandagudem | 0.183 | Acs. 3200 | 120.00 lakhs |
| | Total: | 0.457 | Acs. 8000 | 311.00 lakhs |

Thus a total of 1.094 T.M.C. of water will be utilised for 8 L.I. Schemes in Khammam District for creating an irrigation potential of Acs. 19,200.

IV. Total allocation of water under N.S. Left Canal for Lift Irrigation Schemes.

| | |
|---|---|
| Total water allocation | 9.60 T.M.C. |
| Water requirement for L.I. Schemes already executed and proposed to be executed. | 9.138 T.M.C. |
| Water requirement for drinking water and industries. | 0.458 T.M.C. |
| Total: | 9.956 T.M.C. (or) 9.6 T.M.C. |

50 Sri K. Vidyadhara Rao:- It was postponed for want of information.

Sri R. Chenga Reddy:- All the statistical information required for the Members, is given to-day.

Sri K. Vidyadhara Rao:- The Members have got the privilege to ask supplimentary question to elicit any further information. So let them ask.

Mr. Dy. Speaker:- After a number of supplimentary questions, the question was postponed for more information.

Sri K. Vidyadhara Rao:- It was postponed with the consent of the concerned Member.

Sri R. Chenga Reddy:- If the Members have got any doubt on this question, they may come to my Chambers to get them clarified.

Sri V. Chandra Rao:- Sir, I request that this question may be postponed for another day to have more information.

Sri R. Chenga Reddy:- If the Members do not satisfy with the information I have given to-day, they may raise some more questions on the day when it is posted.

Mr. Dy. Speaker:- If the Member so desires, it is POSTPONED.

## స్వల్ప వ్యవధి ప్రశ్న

1690-ఎ- సర్వశ్రీ కె.ప్రభాకర్ రావు, డి.శివరామరాజు, వై.రామకృష్ణుడు:- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుజరాత్‌లోని 'ఎస్సార్' కంపెనీ, కాకినాడలో స్పాంజీ, ఐరన్ ప్లాంటును నిర్మిస్తారని అన్నమాట నిజమేనా;

(ఆ) అయితే, గోదావరి ఫర్టిలైజర్స్ సమీపాన కంపెనీకి అవసరమయ్యే భూమి విస్తీర్ణం ఎంత;

(ఇ) సదరు కంపెనీ కోరినట్లుగా భూమిని కేటాయించడానికి ప్రభుత్వం నిర్దిష్టంగా అంగీకరించిందా;

(ఈ) ఆ భూమిలో ఏదైన భాగాన్ని కేటాయించవద్దని ఎవరినుంచైనా ప్రభుత్వానికి ఏవేని ఆక్షేపణలు అందాయా;

(ఉ) అయితే, ఆ ఆక్షేపణలు ఏవి: ఆ భూమిలోని ఏదైన భాగాన్ని కేటాయించరాదనే విషయానికి సంబంధించి వారి ఆక్షేపణలకు సహేతుకమైన కారణాలున్నాయా?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):-

(అ) 'ఎస్సార్' కంపెనీ స్పాంజ్, ఐరన్ ప్లాంటు పెల్లెటైజేషన్ ప్లాంటుకు ప్రారంభించాలని ఉన్నదని తెలియజేసింది.

(ఆ) సుమారుగా 600.00 ఎకరాలు

(ఇ), (ఈ), (ఉ) గోదావరి ఫర్టిలైజర్స్, కెమికల్స్ లిమిటెడ్ వారి 160.00 ఎకరాల భూమితో సహా 600.00 ఎకరాల భూమి కావాలని ఎస్సార్ కంపెనీ సూచించింది. ఈ విషయాన్ని పరిశీలించగా పరిసర వాతావరణ కార్యాల కోసం నిబంధన చేసిన విధంగా పచ్చిక బయళ్లను పెంచడానికి, గోదావరి ఫర్టిలైజర్స్, కెమికల్స్ లిమిటెడ్ వారి 160.00 ఎకరాల భూమి వారికే అవసరమున్నది. ఆ ప్రకారంగా గోదావరి ఫర్టిలైజర్స్, కెమికల్స్ వారి భూమిని మినహాయించి ఆ ప్రక్కనే ఉన్న 600.00 ఎకరాల భూమిని కేటాయింపు/ సేకరణ నిమిత్తం పరిశీలించడమౌతున్నది.

శ్రీ కె. ప్రభాకరరావు:-అధ్యక్షా, ఈ సమాధానం ఇవ్వడం చూడండి. దయచేసి ముఖ్యమంత్రిగారిని కూడా ఒకసారి దానిని చూడమని మనవి చేస్తున్నాను. నేను 5 ప్రశ్నలు అడిగాను - అ ప్రశ్నకు, ఆ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఇ, ఈ, ఉ, ప్రశ్నలకు అన్నిటికి కలిపి 'రాముడు కట్టె, కొట్టె, తెచ్చె' అన్నట్లుగా ఒక్కటే ఆన్సర్ అంటే - ఎంత కేర్‌లెస్ రిప్లయో చూడండి. అసలు ఈ సమాధానం ఇవ్వవలసిన డిపార్టుమెంటు ఏది: నేను అడిగిన ప్రశ్న -

(a) whether it is a fact that ESSAR Company of Gujarat wanted to start a Sponge Iron Plant at Kakinada;

(b) if so, the extent of land required by the Company near by Godavari Fertilisers;

(c) whether the Government inclined to allot land as required by the Essar Company specifically;

(d) whether there are any objections to the Government from any quarters not to allot part of it; and

(e) if so, what are they and could they be able to substantiate their objections with valid grounds not to allot part of it? నేను స్పెసిఫిక్‌గా అడిగాను. దేనికీ సమాధానం విడిగా చెప్పకుండా ఒక్కటే సమాధానం చెప్పారు. 'ఈ' ప్రశ్నకు సమాధానం లేదు. ఏ రకమయిన అబ్జెక్షన్సు వచ్చాయి అని అడిగాను. సమాధానం ఆర్. అండ్ బి. (పోర్ట్సు) డిపార్టుమెంటు నుండి వచ్చింది. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఇవ్వవలసిన సమాచారం పోర్ట్సు డిపార్టుమెంటు ద్వారా రప్పించవలసిన నెసిసిటీ వచ్చింది. సమాధానం సక్రమంగా ఇవ్వలేకపోతే దయచేసి దీనిని రేపటికి వాయిదా వేసి రేపు సమాధానం ఇవ్వండి ఇలా చేయడం సభ్యులను అవమానపరచడం అవుతుంది. నాకు 17 సంవత్సరాల రాజకీయానుభవం ఉంది నేను ఎప్పుడూ ఇలాంటి సమాధానం చూడలేదు. నాకు ఈ అసెంబ్లీలో 17 సంవత్సరాల అనుభవం వున్నది ఎప్పుడు ఇలాంటి అసంపూర్తి సమాధానం రావడం నేను వినలేదు దీనిని బట్టి నాకు అనిపిస్తున్నది గత ఎలక్షన్స్ వచ్చి ప్రభుత్వాలు మారినప్పటికి కూడ కొంత మంది ఉద్యోగస్థుల మనస్తత్వాలలో మార్పు రాలేదనడానికి ఇది తార్కాణంగా కనపడుతున్నది. ఇంత కేర్‌లెస్‌గా సమాధానం ఇవ్వడం ఏమిటి? నేను అడిగేది ప్రశ్న బి.సి డి.ఇ. అని చెప్పి క్యారేక్యాస్ఫ్‌గా మీసాల బ్రాకెట్ పెట్టి సమాధానం చెప్పడం ఏమిటి? దీనికి సరైన ఎక్స్‌ప్లనేషన్ ఏ డిపార్ట్ మెంట్ ఇవ్వాలి? ఆర్. అండ్ బి. ఇవ్వాలనా? పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఇవ్వాలనా? ఇండస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఇవ్వాలనా? ఈ భూమి ఎలాట్ చేసేది పోర్ట్సు డిపార్ట్‌మెంట్ వారా? ఎవరు ఎలాట్ చేస్తారు? పోర్ట్సు డిపార్ట్‌మెంట్ పేరుతో ఎందుకు వచ్చింది? ఆర్. అండ్ బి. పోర్ట్సు డిపార్ట్‌మెంట్ అని చెప్పారు. పోర్ట్సుకు ఈ భూమి ఎలాట్‌మెంట్‌కు సంబంధం ఏమిటి? పోర్ట్సు డిపార్ట్‌మెంట్ నిన్నగాక మొన్న వచ్చింది. ఎందుకు ఈ విధమైన మిస్‌లీడ్ ఆన్సర్ ఇక్కడ పెట్టవలసి వచ్చింది. ప్రీ కన్‌సీవ్డ్ నోషన్స్ అఫీషియల్స్‌కు ఏమన్నా వున్నాయా? వాళ్ళు ఏదయినా బయాస్డ్ ఒపీనియన్ గతంలో ఫారమ్ చేసుకొని ఈ రకమైన తప్పుడు జవాబు ఇచ్చారా? ఎందుకు పోర్ట్సు డిపార్ట్‌మెంటును వికిట్‌మేట్స్ చేసుకొని వాళ్ళ ద్వార ఈ సమాధానం ఇచ్చారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— ఇది పోర్ట్ ఓరియంటెడ్ యూనిట్స్ ఎస ఆర్ వారు వెయ్యి కోట్ల రూపాయలతో ఫెర్టిలైజేషన్ ప్లాంట్స్, స్పాంజ్, ఐరన్ ప్లాంట్స్ పెట్టాలనుకొన్నారు వాళ్ళు గోదావరి ఫెర్టిలైజర్‌కు సంబంధించిన 160 ఎకరాల భూమిని ప్రక్కన వున్న 440 ఎకరాల భూమిని మొత్తం 600 ఎకరాల భూమిని వాళ్ళు అడిగారు. పోర్ట్సు ల్యాండ్‌లో నుంచి కూడా క్యారిడార్ అడిగారు. ఇప్పుడు పోర్ట్సు డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యాన ల్యాండ్ ఎక్విజేషన్ జరుగుతూ వున్నది. ఇందులో నాలుగు డిపార్ట్‌మెంట్స్ ఇన్‌వాల్వ్ అయి వున్నాయి ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్ క్రింద పోర్ట్సు డిపార్ట్‌మెంట్ వున్నది Director of Ports is under the control of Roads and Buildings Department. Sri P.V.Rao is the Coordinator. ఇందులో ఇంకొకటి పొల్యూషన్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ వున్నది ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ వుంది రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వుంది. ఈ నాలుగు డిపార్ట్‌మెంట్‌లు విడి, విడిగా పనిచేయాలంటే, వాళ్ళకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయాలంటే ఎలక్ట్రిసిటీ బోర్డ్

వున్నది. మంచి నీరు సప్లయి చేయాలి. ఇన్ని డిపార్టుమెంట్స్ రకరకాలుగా ఆక్టు చేస్తే పని జరగదని ముఖ్యమంత్రిగారు, ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్‌పోర్టు, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ పి.వి. రావు గారిని అన్ని డిపార్టుమెంట్స్‌కు కో ఆర్డినేటర్‌గా పెట్టి ముఖ్యమంత్రి కంట్రోలులో వుండేటట్లు అప్పటికప్పుడు సమాచారాన్ని ముఖ్యమంత్రికి అందజేసేటట్లుగా ఏర్పాటు చేసి ఇప్పుడు 435 ఎకరాలు ఎలాంటి పేచీ లేనిది వెంటనే వార్‌ఫుటింగ్ మీద పోర్ట్సు డిపార్టుమెంట్ ఆధ్వర్యాన ఎక్వైర్ చేసి వాళ్ళకు ఎస్.ఆర్. కంపెనీకి యివ్వాలని కూడా ఆదేశాలు యివ్వడం జరిగింది. ఇదిగాక మిగిలిన విషయాలు ఏమిటంటే ఇప్పుడు సి.ఎల్.ఆర్.గారు ఇన్‌స్పెక్షన్ చేసినారు. ఇన్‌స్పెక్టు చేసి మరి గోదావరి ఫెర్టిలైజర్ దగ్గర వున్న 272.62 ఎకరాలు వాళ్ళకు వుండాలని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు. అదిగాక పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సుప్రీం కోర్టు అడ్వయిజర్ ప్రకారం వుండాలనీ ఇంకా 105.88 ఎకరాలు కూడా వాళ్ళకే ఒక కిలోమీటర్ గ్రీన్ బెల్టు యివ్వాలని సలహా ఇచ్చారు. ఇండస్ట్రీ డిపార్టుమెంట్ కూడా ఇంచుమించు ఆ సలహాతో ఏకీభవిస్తున్నది. ఇదిగాక ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రాన్స్‌పోర్టు, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇన్వైరాన్‌మెంట్ వగైరా కలెక్టర్ ఈస్టు గోదావరి, గోదావరి ఫర్టిలైజర్స్, నాగార్జున ఫెర్టిలైజర్స్ ఎస్.ఆర్. రిప్రజెంటేటర్స్ అందరు కూడా జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేశారు. ఇప్పుడు ప్రభాకర రావుగారు కోరేదేమంటే ఈ 435 ఎకరాలు ఎక్వైర్ చేసి ఇంకా కావాలంటే కొమనగిరి, నేమం విలేజెస్‌లో ఎస్.ఆర్. ఎక్వయిర్ చేసే దానికి అవకాశం వున్నదని కూడా సూచించారు. ఒకవేళ అక్కడ నేవల్ ఎస్టాబ్లిష్‌మెంట్ పోర్ట్సు ల్యాండ్ వున్నది. అది కూడా ఇస్తే బాగుంటుందనే అభిప్రాయం కూడా సూచించారు. ఒకవేళ నేవల్ ఎస్టాబ్లిష్‌మెంట్ వాళ్ళు మేము యివ్వలేమని అంటే నార్త్ వెస్టు ఆఫ్ నేవల్ ఎస్టబ్లిష్‌మెంట్ కూడా ల్యాండ్ ఎక్వయిర్ చేయడానికి వీలు వుందని అన్నారు. ఇప్పుడు ప్రభాకరరావుగారు చెప్పేది గోదావరి ఫెర్టిలైజర్స్ గ్రీన్ బెల్టుకు అంత ఎందుకంటున్నారు. నిజంగా గ్రీన్ బెల్టుకు అంత అవసరం లేదని అనుకొంటాను. గోదావరి ఫెర్టిలైజర్స్‌కు మనం ఇచ్చిన ల్యాండ్ ఒక ధరకు ఇచ్చామే కానీ ఉచితంగా యివ్వలేదు. అంత అవసరం లేదని అనుకొంటే రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా అవకాశం ఇస్తుంది. ఈ ప్రశ్న ఎలా వుందంటే 'Have you givenup smoking?' We cannot say neither 'yes' or 'no'. It is a complex question which I cannot answer in the shape of 'yes' or 'no'. It is just like putting the question - 'Have you givenup beating your wife?' If you want answer yes or no, it is very difficult to answer. అందువలన ఇప్పుడు ఎస్ అంటే కొడుతున్నట్లు అవుతుంది. నో అంటే కొడుతూ నిలిపి వేసినట్లు అవుతుంది. ఇన్ని బాధలు వుంటాయి కాబట్టి ఈ షేప్‌లో నేను తయారు చేసుకొని జవాబు ఎంతో జవాబ్‌దారీగా చెప్పాను.

Sri K. Prabhakara Rao:- We both are Advocates.

Sri N. Srinivasul Reddy:- Yes. Yes. నేను, తమరు, ప్రభాకరరావు గారు ముగ్గురము క్లాస్‌మేట్స్‌ము. ముగ్గురము ఒకేసారి చదువుకొన్నాము. నేను ఎంతో జాగ్రత్తగా చెప్పాను. గోదావరి ఫెర్టిలైజర్స్ మరియు కెమికల్స్ లిమిటెడ్ వారి 160 ఎకరాల భూమి వారికి అవసరం వున్నదని చెప్పబడుతున్నదని జవాబు కరెక్టు చేసుకొని చాలా

జాగ్రత్తగా చెప్పాను. ఇప్పుడు వారు సలహా ఏదయినా ఇస్తే సరే. రాత్రి ముఖ్యమంత్రిగారి స్పెషల్‌కే నా సమక్షంలో ప్రభాకరరావుగారు తీసుకువచ్చారు. అవసరమయితే దీనిని పునరా లోచన చేయండని ముఖ్యమంత్రిగారు అన్నారు. నిజంగా గోదావరి ఫెర్టిలైజర్స్‌కు అంత ప్రాంతం అవసరం లేదు చూడండని ఆదేశించారు. మరల అవసరం అయితే అన్ని డిపార్ట్ మెంట్స్‌తో మీటింగ్ పెడతాము. జనవరి 10వ తేదీన ముఖ్యమంత్రిగారు వారి ఛేంబర్‌లో మీటింగ్ పెట్టారు. జనవరి 26వ తేదీ నా ఛేంబర్‌లో మీటింగ్ పెట్టాము. క్షుణ్ణంగా చర్చించాము. అన్ని డిపార్ట్‌మెంట్స్ ఆఫీసర్స్‌ను పిలిచి, కుడిపూడి ప్రభాకరరావును పిలిచి మీటింగ్ పెట్టాలంటే పెట్టడానికి కూడా సిద్ధంగా వున్నాము. ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని మార్చడానికి లేదని – రాజ్యాంగాన్ని ఏమన్నా సవరణ చేస్తే అవసరానికి తగ్గట్లుగా ఇగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌ను సవరించుకోవడం పెద్ద పని కాదని మనవి చేస్తున్నాను. ఏమయినా సలహా ఇవ్వదలచుకొంటే నాతో ప్రత్యేకంగా చర్చించమని కోరుతున్నాను.

Sri K. Prabhakara Rao:- This is a very important question. I am only saying the salient features. I want to know from the Minister - 'Have you gone through the Supreme Court Judgement wherein it has been stipulated some specific conditions that the Godavari Fertilisers and Nagarjuna Fertilisers should raise on their Westernside a green-belt for 1 K.M. width and 1 K.M. length. The Godavari Fertilisers should raise on their Northernside 1 K.M. green belt.' A Pollution Control Committee was also constituted with expert members. The Godavari Fertilisers Company has submitted an Affidavit before that Committee. In their Affidavit, it is said that they are about to raise 200 Mts. width green belt on the northern side of the factory. Now we have given 900 Mts. width of land with 1 K.M. length near the factory. When that being the case, పోర్టుకు ఏదయితే ఫీడ్ చేస్తుందో అలాంటి ఇండస్ట్రీస్ ఆ ప్రాంతంలో రావాలని చెప్పి ప్రభుత్వం ఒక పాలసీ మ్యాటర్ తీసుకొని డైరెక్టు టౌన్ ప్లానింగ్ ఎప్రూవల్‌కు వెళ్లిన పరిస్థితి అక్కడ వున్నది. That being the case, when 200 Mts. are about to be raised green belt, what about the remaining 700 Mts. of land? 135 కోట్లు విలువచేసే ఫ్యాక్టరీకి ఫౌండేషన్ వేశారు. ఇది ప్రాక్టికల్‌గా వచ్చినట్లయితే 4 వేల నుండి 5 వేల మిలియన్ టన్నుల వర్క్ లోడ్‌ను ఆ ఫ్యాక్టరీ ఫీడ్ చేసేది. ఈ ఫ్యాక్టరీ ఎంత దగ్గరకు వున్నట్లయితే అంత ఎకానమీ అవుతుంది. ఒక కిలో మీటర్ లెంగ్త్ ఆఫ్ కన్‌వేయర్ బెల్టు, 5 క్రోర్స్ ఆఫ్ క్యాపిటల్ ఎక్స్ పెండీచర్ For the Company, every year there is an recurring expenditure of Rs. 20 lakhs every year. ఈ గోదావరి ఫెర్టిలైజర్ ఫ్యాక్ట రీకి కావలసి వున్నది 200 మీటర్లే. గ్రీన్ బెల్టు చేస్తున్నామని చెప్పి సుప్రీం కోర్టు ముందు ఎఫిడవిట్ సబ్‌మిట్ చేశారా? అది చేసినట్లయితే 200 మీటర్స్ వాళ్లకు కావలసి నప్పుడు మిగతా 700 మీటర్లు ఎందుకు వాళ్లకు వుండాలి. ఇలాంటి కండీషన్ సుప్రీం

కోర్టు పెట్టింది. Godavari Fertilisers and Nagarjuna Fertilisers should not be allowed for further expansion of their D.A.P. Project or the Fertiliser Project. Every inch is valuable వాళ్ళ ఎక్స్‌పాన్షన్ లేదు. వాళ్ళకు భూమి అక్కరలేదు. ఇన్‌వాల్యూవబుల్ అయినప్పుడు Why should not the Government take back that land so that it may be given to the Essar Company because their factory is nearer to the Port.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- అధ్యక్షా, గోదావరి ఫర్టిలైజర్సు సుప్రీం కోర్టులో ఫైలు చేసిన కౌంటర్ ఎఫిడవిట్ ప్రభుత్వం వద్ద వుంటుందా అంటే వుండదు. It is a matter between Supreme Court and Godavari Fertilisers. వారి కౌంటర్ ఎఫిడవిట్ ఏమి కంటెంట్సు వున్నవనేది నేను చెప్పడం కష్టము అయితే ప్రభాకరరావుగారితో ఒక అంశములో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఏమంటే, కన్వేయరు బెల్టు దగ్గరగా వుంటే రికరింగ్ ఎక్స్‌పెండీచర్, నాన్ రికరింగ్ ఎక్స్‌పెండీచర్ తగ్గుతుంది. నిజంగా సంవత్సరానికి కోట్ల రూపాయల తేడా వుండవచ్చు. నేను కాదనడం లేదు. కనుక పోర్టు ల్యాండులో కారిడార్ యిస్తామని చెప్పాము. ఇప్పుడు యింకొకటి ఏమంటే, ఫాస్ఫరిక్ యాసిడ్ పెట్టాలని గోదావరి ఫర్టిలైజర్సు అనుకుంటూ వుంటే దానిని యివ్వదలచుకోలేదు మేము. అది కూడా చెబుతున్నాను. దాని ఎక్స్‌ప్యాన్షన్ కొరకు ఆ ల్యాండు పెట్టమంటే దానిని ఒప్పుకోవడమనే ప్రశ్నే లేదు. కేవలము గ్రీన్ బెల్టు వరకే పరిమితం చేస్తాము. దానికి ఎంత అవసరమో పరిశీలించి, అవసరమైతే పున: పరిశీలన చేసి అయినా గ్రీన్ బెల్టు అవసరం పోను ఏదైనా మిగిలితే దానిని తీసుకునే దానికి ప్రయత్నం చేస్తాము. మిమ్ములను చర్చలకు ఆహ్వానిస్తాము. అవసరమనుకుంటే ఒక మీటింగు అన్ని డిపార్టుమెంట్స్‌తో 6, 7 డిపార్టుమెంట్సు వున్నవి - పిలవమంటే పిలవడానికి సిద్ధంగా వున్నాము. ముఖ్యమంత్రిగారి ఛాంబరులో పెట్టమంటే అక్కడ పెడుతాము. నా ఛాంబరులో పెట్టమంటే పెడతాను. గౌరవ సభ్యులు కావాలంటే అన్ని చర్చలకు సిద్ధము ఇంతకన్నా ఏమి హామీ యివ్వాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, తమద్వారా ముఖ్యమంత్రిగారికి రిక్వెస్టు చేసే దేమంటే This is one thousand crore industry, and the people have come all the way from Gujarat. On what grounds the Commissioner Land Revenue requires 160 acres of land there? అవసరమైతే దయచేసి రివ్యూ చేసి సముచితమైనటువంటి నిర్ణయం తీసుకోవాలని కోరు తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు యీ సూచనలు అన్ని తిరిగి పరిశీలన చేయడానికి, చర్చలలో గౌరవ సభ్యులను కూడ పిలవడానికి అంగీక రించిన తరువాత తగాదా ఏమీ వుండదు. కాబట్టి ఆ విషయం ముందుకు పరిష్కారం అవుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – శివరామరాజుగారు మీరు కూర్చోండి. సభలో యింక రెండు ప్రశ్నలు మెంబర్లు పిలిచి మాట్లాడుతారు.

శ్రీ కె. విద్యాధరరావు – ప్రతిపక్షాలు ఏమి చెబుతాయో వినకుండా వారు వారు ఏదో చదువుకొని వెళ్ళుతుంటే ఎట్లా?

శ్రీ ఉండవల్లి ప్రభాకరరావు:– అధ్యక్షా, డెప్యూటీ లీడరు గారు ఏదో గూడుపుఠాణి మాట మాట వేశారన్నారు అది సభ యొక్క గౌరవానికి మంచిది కాదు. దయచేసి వారు ఆ మాటను ఉపసంహరించుకోవాలి, లేకపోతే తమరు అయినా దానిని ఎక్స్‌పంజ్ చేయాలి కోరుతాను.

శ్రీ కె. విద్యాధరరావు:– ఎందుకు? అందులో అన్‌పార్లమెంటరీ ఏముంది? ప్రతిపక్షాలకు అనుమానం ఉన్నప్పుడు, అవసరం లేదంటే ఎట్లా?

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, ప్రభాకరరావుగారు ల్యాండు గురించి అడిగారు, దానిని క్వాశ్చన్ చేశారు. ల్యాండే గాకుండా వాటరు యివ్వాలి, పవరు ఇవ్వాలి. అవి అన్ని యివ్వాలన్నప్పుడు ఆ ఎస్సార్ సంస్థతో వున్న టర్మ్స్ అండ్ కండిషన్సు ఏమిటి? రిగార్డింగ్ ఎంప్లాయ్‌మెంట్ – లోకల్ పీపుల్ అంటే ఆంధ్రదేశము నుండి తీసుకోడానికి కండిషను ఏమైనా పెట్టారా? తదితరంగా, యీ ఫ్యాక్టరీ అక్కడ పెట్టడం వల్ల ప్రభుత్వానికి వచ్చే లాభము ఏమిటి అనేది వివరంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– స్పాంజ్, ఐరన్ ప్లాంట్ – ఐరన్ ఓర్ పెల్లిటై జేషను ప్లాంట్ పెట్టినందువల్ల, మన పోర్టుకు కావలసిన లోడ్‌ను వారు యిస్తున్నారు. అందువల్ల పోర్టు ఫీజిబుల్ అవుతుంది. దానివల్ల కాకినాడ వన్ ఆఫ్ ది బిగ్గెస్టు సిటీస్ యిన్ ది వరల్డ్ కాబోతున్నది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కూడ అవుతుంది. ఎప్పుడైతే పోర్టును డీప్ వాటర్ పోర్టుగా డెవలప్ చేయబోతున్నామో ఏసియన్ బ్యాంక్ ఏడ్‌తో, కాకినాడ బాంబాయంతటి పారిశ్రామిక కేంద్రముగా రూపొందించబడుతున్నదని మనవి చేస్తున్నాను వారు అడిగింది, నీరు యిస్తున్నారా, ఎలక్ట్రిసిటీ యిస్తున్నారా అని. నీరు సామర్లకోట నుండి ఇవ్వదలచుకున్నాము. ఎలక్ట్రిసిటీ అంటే వారు క్యాప్టివ్ పవర్ ప్రొడ్యూస్ చేస్తామన్నారు. వీలైతే ఎలక్ట్రిసిటీ బోర్డుతో జాయింటు వెంచర్‌లో క్యాప్టివ్ పవర్ ప్రొడ్యూస్ చేసి, మాకు పోను మిగిలింది మీ రాష్ట్రానికి యిస్తామని కూడ వారు ఆఫర్ చేస్తున్నారు. వారికి కావలసిన సదుపాయాలు కల్పించడానికి – ల్యాండు, ఎలక్ట్రిసిటీ, వాటరులాంటివి – రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చి యిండస్ట్రియల్ డెవలప్ మెంట్ కొరకు ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను యీ రాష్ట్రానికి ఆహ్వానించడానికి – ఒకవేళ కరెంటు కోత వున్నా – ఇండస్ట్రియలిస్ట్సును ఆకర్షించడానికి రకరకాల భంగిమలలో ప్రయత్నం చేస్తున్నాము. ఈ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశాలకు యిది నాందీ ప్రస్తావన అని మనవి చేస్తున్నాను

శ్రీ డి. శివరామరాజు:– ఉద్యోగాల గురించి చెప్పలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి - ఉద్యోగాల విషయములో యిప్పుడే కండీషన్స్ పెడితే ఆ గుజరాతు కంపెనీవారు [illegible] లేకుండా [illegible] కండిషన్ పెట్టకుండా - వారిని అది పెట్టనీయండి, తర్వాత క్రిందటి తరగతి ఉద్యోగాలను రాబట్టడానికి ప్రయత్నం చేయాలి గాని [illegible]

శ్రీ [illegible] రామకృష్ణుడు - అధ్యక్షా, మొన్న [illegible] మినిస్టర్‌గారు కాకినాడ వచ్చినప్పుడు అక్కడ ఒక స్టేటుమెంటు యిచ్చారు - కాకినాడను పరిసర ప్రాంతాలను భూతల స్వర్గము చేస్తామన్నారు యీ యిండస్ట్రీ రావడంవల్ల - కాని కాకినాడలో నివసిస్తున్న ప్రజానీకము గాని మరియు [illegible] ప్రజానీకము గాని యీ యిండస్ట్రీని కాకినాడకు 20 కిలో మీటర్ల దూరములో పెడుతున్నారు స్థానికంగా వుండే ప్రజలు, మునిసిపాలిటీ, అదే విధంగా పొల్యూషన్ మీద [illegible] అనేక రకాల సుప్రీం కోర్టుకు వెళ్ళినటువంటి ఒక కమిటీ కూడ ఆ విధంగా చెప్పింది దీనిని కాకినాడకు 20 కిలో మీటర్ల లోపల పెట్టినట్లయితే అంటే గోదావరి ఫర్టిలైజర్సుకు అనుకొని పెట్టిన ట్లయితే కాకినాడ భూతల స్వర్గము కాదుగదా, చాల తీవ్రమైనటువంటి కాలుష్య భూతంగా తయారు అయి కాకినాడలో ఎవరు నివసించలేరు కాకినాడ విపరీతమైనటువంటి పొల్యూషనుకు ఎదుర్కొంటుందని అక్కడి ప్రజలు భయాందోళన చెందిన మేరకు అనాడున్న కలక్టరు జయప్రకాశ్ నారాయణగారు, కాకినాడకు 20 కిలో మీటర్ల లోపల పెడతామనే దానిని ఒప్పుకోకుండా ప్రభుత్వానికి ఒక నివేదికను పంపించడం జరిగింది దానికి వ్యతిరేకంగా, యీనాడు కలక్టరును మార్చి అక్కడ వేరే కలక్టరును వేసి ఆ కలక్టరు మీద ప్రెషరు తెచ్చి, ఏదైతే గోదావరి ఫర్టిలైజర్సుకు సంబంధించిన భూమి వుందో ఆ భూమిని తీసుకోడానికి గోదావరి ఫర్టిలైజర్సులో పనిచేసే అధికారుల మీద వత్తిడి తేసుకురావడం, అదే విధంగా డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను మీద కాకినాడ పరిసర ప్రాంతాలలో యీ యిండస్ట్రీకి ఎస్సార్ గ్రూప్ వారికి భూమిని అప్పగించాలని ప్రెషర్ తీసుకురావడం, మునిసిపాలిటీ వ్యతిరేకించినా, ప్రజలు వ్యతిరేకించినా ప్రభుత్వము నేరుగా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం, కాకినాడకు 5 కిలో మీటర్ల లోపల గోదావరి ఫర్టిలైజర్సుకు అనుకొని పోర్టుకు దగ్గరలో దీనిని పెట్టాలనే అభిప్రాయం ఎందుకు కలుగుతుందో చెప్పవలసిన బాధ్యత మంత్రిగారి మీద వుందని మనవి చేస్తున్నాను అదే విధంగా మరొక క్వశ్చన్ ఎస్సార్ గ్రూప్‌కు దాదాపు 138 కోట్ల బ్రేక్ వాటర్సుకు సంబంధించిన పనులను టెండరు పిలువ కుండా నామినేషను పద్ధతి మీద యిచ్చిన మాట వాస్తవం కాదా అనేది కూడ చెప్పాలి. నామినేషను పద్ధతి మీద యిస్తే, మిగతా కంపెనీలవారు ఎంత మంది వచ్చారు? ఆ కంపెనీలలో యీ కంపెనీనే ఎందుకు సెలక్టు చేసుకున్నారనేది కూడ చెప్పవలసిన అవసరముంది ఇన్ని కోట్ల స్కీమును చేపట్టేప్పుడు జనరల్‌గా గ్లోబల్ టెండర్సు పిలుస్తారు. అట్లా పిలువ కుండా నామినేషను మీద 138 కోట్ల 58 లక్షల వర్క్సును మొనాపలీగా చేసుకునే దానికి ఎస్సార్ గ్రూప్ వారికి అప్పగించడం జరిగింది ఇది యదార్థమా? పోర్టుకు సంబంధించి నటువంటి కార్యక్రమాలు, పనులు వారికి అప్పగించి వారికి సంబంధించిన ఇండస్ట్రీస్ అన్నీ వారిని పెట్టుకోమని అంటే అక్కడ వారి కార్యక్రమాలు అన్నీ వారు చేపట్టుకుంటారు అక్కడ గోదావరి ఫెర్టిలైజరు కాలుష్యం విషయం సుప్రీం కోర్టు వరకు వెళ్ళింది సుప్రీం కోర్టువారు డైరెక్షను ఇచ్చారు [illegible] ఎక్కడా ఇండస్ట్రీస్ పెట్టకూడదని ఇచ్చారు గ్రీన్ బెల్టు, వారు [illegible] కుండా [illegible] ఇచ్చారు [illegible]

స్థలం మళ్ళీ తిరిగి తీసుకొనడానికి ల్యాండు ఎక్విజిషను రూల్సు ఒప్పుకోవు. సుప్రీం కోర్టు డెసిషను ఒప్పుకోదు. అధికారులమీద ఇంత ప్రెషర్ తీసుకొని వచ్చి ఈ కార్యక్రమం చేపట్టడానికి ఇంత ఆతృత, ఇంత ఆప్యాయత ఎందుకు చూపిస్తున్నారో మంత్రిగారు చెప్ప వలసిన అవసరం ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, ఆయన రెండు విషయాలు కోరారు. 1. పొల్యూషన్ కంట్రోలు విషయం, 2. ఎన్‌ట్రుస్టుమెంటు ఆఫ్ పోర్టు వర్కు. పొల్యూషన్ కంట్రోలు విషయం- గోదావరి ఫెర్టిలైజర్సు, నాగార్జున ఫెర్టిలైజరు ఆ ప్రభుత్వంలో వారు ఇచ్చుకున్నారు, ఇప్పుడు మేము ఇచ్చినవి కావు. ఎస్. ఆర్. విషయంలో పొల్యూషన్ కంట్రోలు వాళ్ళ అనుమతి వస్తేనే మేము ఇస్తాము కాని మేముగా ఇచ్చేది ఏమీ లేదు. పొల్యూషన్ కంట్రోలు డిపార్టుమెంటువారి అనుమతి తీసుకుంటారు. నేను కాకినాడకు పోయినప్పుడు ఎస్.ఆర్.తో ఇక్కడ పెట్టించవద్దు అనే అర్జీ నాకు రాలేదు. ఇక్కడ కాలుష్య నివారణ కోసం అయినా ఇక్కడ పెట్టవద్దు అని ఎవరూ అనలేదు. నన్ను కాకినాడలో కలుసుకున్న ప్రతి ఒక్కరు ఎస్.ఆర్. వారు వచ్చి ఎప్పుడు వెయ్యి కోట్ల రూపాయలతో ఇండస్ట్రీస్ ఇక్కడ పెడతారని ఆతృత చూపించారు. 10 వేల కోట్ల వరకు వారు పెట్టబోతున్నారు. దానివల్ల కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, మొత్తం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరు ఉత్సాహం చూపిస్తున్నారు. కాని వారు ఇంత దగ్గరగా పెట్టవద్దని చెప్పలేదు. రెండవది - ఎన్‌ట్రుస్టు ఆఫ్ వర్కుటు ఎస్.ఆర్. విషయం చెప్పారు. ఎస్.ఆర్. వారు ఏమి ఆఫర్ ఇచ్చారంటే - మీరు 5 సంవత్సరాలలో చేసేది 2 1/2 సంవత్సరాలలో చేస్తాము మాకు ఎన్‌ట్రుస్టు చేస్తే అని అన్నారు. ఈ వర్కులకు 133 కోట్ల బిల్లరకు మించితే అది కూడా మేము భరిస్తామని అన్నారు. కాని మేము ఇంత వరకు ఎస్.ఆర్.కు ఇవ్వలేదు. ఏషియన్ డెవలప్‌మెంటు బ్యాంకువారు ఇచ్చే ఫైనాన్షియల్ అసిస్టెన్సు ప్రకారం, వారి గైడ్‌లైన్సు ప్రకారం గ్లోబల్ టెండర్లు పిలవాలి. గ్లోబల్ టెండర్లు పిలవకుండా మీరు ఇచ్చుకోండి అని ఏషియన్ డెవలప్‌మెంటు బ్యాంకు మాకు అనుమతి ఇస్తే తప్ప ఇటువంటిది పరిశీలించడానికి కూడా వీలులేదు. ఏమైనా వాళ్ళది పరిశీలనలో ఉంది. వాళ్ళు ఏమి కోరుతున్నారంటే - మీరు చేస్తే 5 సంవత్సరాలలో చేస్తారు. మేము 2 1/2 సంవత్సరాలలో మీకు పోర్టు పూర్తి చేసి ఇస్తాము. పైన అయ్యే ఖర్చు ఓవర్ అండ్ ఎబౌ ది ఎస్టిమేటెడ్ కాస్టు కూడా మేము భరిస్తాము. అది 20 కోట్లు అయినా కూడా అని వారు ఒక ఆఫర్ ఇచ్చారు. అది అండర్ కన్సిడరేషను అని నేను మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ సబ్జక్టు మీద డిస్కషను చేయడానికి మినిస్టరుగారు ఇంట్రెస్టు ఉన్నవారిని ఇన్‌వైట్ చేసారు. ముఖ్యమంత్రిగారు కూడా ఎనౌన్సు చేసారు. ఇప్పుడు ఇక ఫర్దర్‌గా డిస్కషను అవసరం. అప్పుడే 11-30 నిముషములు అయింది.

శ్రీ కె. విద్యాధరరావు:- గ్లోబల్ టెండర్ల విషయంలో ఏషియన్ బ్యాంకు అనుమతి ఇస్తే మేము కన్సిడర్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. 130 కోట్ల పైచిలుకు వర్కును ఏషియన్ బ్యాంకు అనుమతి ఇస్తే ఈ ప్రభుత్వం నామినేషన్ మీద ఇవ్వడానికి

సిద్ధంగా ఉందా? గ్లోబల్ టెండర్లు పిలిచి చేస్తామని మంత్రిగారు ఈ సభకు హామీ ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 5 సంవత్సరాలలో పూర్తి చేయడం మంచిదని అంటారా లేక 2 1/2 సంవత్సరాలలో పూర్తి చేయడం మంచిదంటారా? అది కూడా దృష్టిలో పెట్టుకోవాలి కదా?

శ్రీ కె. విద్యాధరరావు:- నిన్న కాక మొన్న ఏలూరులో టెండర్లు క్యాన్సిల్ చేసారు. 6 నెలలలో పూర్తి చేస్తామని చెప్పినా క్యాన్సిల్ చేసారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మిమ్మలను ఇన్వైట్ చేసారు కదా, అప్పుడు అవకాశం తీసుకోండి. అప్పుడే 11-30 నిముషములు అయింది.

---

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇది ముఖ్యమైన ఇష్యూ. కాకినాడలో ఇండస్ట్రీస్ గురించి వందలాదిమంది వచ్చి కలిసారని మంత్రిగారు చెబుతున్నారు. కాకినాడ నుంచి whether the Committee went to Supreme Court complaining pollution by the Godavari Fertilizers? ఈ పొల్యూషన్‌వల్ల దెబ్బ తగులుతుందని కాకినాడ ప్రజలు సుప్రీం కోర్టుకు వెళ్ళారు. వెళితే మంత్రిగారు ఈ హౌస్లో ఈ స్టేట్‌మెంటు ఎలాగ చేసారు? ఈ పొల్యూషన్ మీద ఎవరూ వచ్చి కాకినాడలో తనను కలుసుకోలేదని మంత్రిగారు చెప్పారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నన్ను ఎవరూ కలుసుకోలేదని చెప్పాను కాని గోదావరి ఫెర్టిలైజర్సు విషయంలో ఎవరూ సుప్రీం కోర్టుకు పోలేదని నేను అనలేదు. మేము ఎస్.ఆర్. వారికి వోర్క్ వర్కు ఇచ్చేసినట్లు వారు అపోహ పడుతున్నారు. మేము ఇంతవరకు ఇవ్వలేదు. గ్లోబల్ టెండర్లు ఎవాయిడ్ చేయడానికి ఏషియన్ డెవలప్‌మెంటు బ్యాంకు ఒప్పుకుంటే అప్పుడు కన్సిడర్ చేస్తామని అన్నానే కాని వారికి ఇచ్చివేస్తామని చెప్పలేదు, అటువంటి నిర్ణయం ఏమీ తీసుకోలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పొల్యూషన్ మీద కలెక్టరు నివేదిక ఉంది. అది ఉందో లేదో మంత్రిగారిని చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆయన కాటగారికల్లీ చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:- పొల్యూషన్ మీద కలెక్టరుగారు స్పష్టమైన నివేదిక ఇచ్చారా లేదా? 10 కిలో మీటర్ల వరకు పెట్టడానికి వీలులేదని, ఆ విషయం మంత్రిగారిని చెప్పనీయండి.

Sri K. Prabhakara Rao:- I have also raised the same question.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పకుండా ఆయన చెప్పడం మంచిది కాదు ఎస్.ఆర్. కంపెనీ తరఫున ఆయన వకాల్తా తీసుకున్నారా? నివేదిక ఇచ్చారా లేదా అనే విషయం మంత్రిగారు చెప్పాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- దీనివల్ల పొల్యూషన్ వస్తుంది, కాలుష్యం వస్తుంది, అందువల్ల ఇక్కడ పెట్టవద్దని నాకు ఎవరూ చెప్పలేదని చెబుతున్నాను. నేను ఒక విషయం అడుగుతున్నాను. ఎస్.ఆర్. కంపెనీవారు అక్కడికి వచ్చి పెట్టవద్దని తెలుగు దేశం పార్టీవారి అభిప్రాయమా అని అడుగుతున్నాను

శ్రీ కె. విద్యాధరరావు:- 10 కిలో మీటర్ల లోపు ఏ పరిశ్రమ పెట్టకూడదని కలెక్టరుగారు నివేదిక పంపిరివారా లేదా.అనేది స్పష్టంగా చెప్పమనండి.

Mr. Dy. Speaker:- He has made it abundantly clear.

శ్రీ కె. విద్యాధరరావు:- పొల్యూషను మీద జిల్లా యంత్రాంగం మీకు ఏమైనా నివేదిక సమర్పించారా? ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకువారు అనుమతించినా గ్లోబల్ టెండర్లు పిలుస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు ఎలాగ చెబుతారు? వారు అనుమతిస్తే అప్పుడు కన్సిడర్ చేస్తామని చెప్పారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఇక్కడ కాలుష్యం వస్తుంది, ఎస్.ఆర్. కంపెనీ వారు ఇక్కడ ఇండస్ట్రీ పెట్టవద్దని కలెక్టరు దగ్గరనుంచి నివేదిక మాకు రాలేదు. అసలు ఏ పరిస్థితులలోను గ్రీన్ బెల్టు పెడతారు. పొల్యూషన్ కంట్రోలు బోర్డు లేకపోతే అథారిటీస్‌కు సంబంధించిన ఇన్‌స్ట్రక్షన్సును వారు పాటించి తీరాలి, పాటించకపోతే జరగదు. తప్పకుండా కాలుష్య నివారణకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ప్రభుత్వంలో ఇన్ని ఇండస్ట్రీస్ వస్తున్నాయని మీరు ఈర్ష్య పడితే అది నా జవాబుదారీ కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఇంతకు ముందు మేము చెప్పడం జరిగింది - కాకినాడలో గాని ఈస్ట్‌గోదావరిలో ఎక్కడైనా గానీ పరిశ్రమలు పెట్టడానికి మేము వ్యతిరేకం కాదు. పరిశ్రమలు పెట్టమని ఇంతకు ముందు అడిగాము, ఇప్పుడూ అడుగుతున్నాము. కాకినాడకు పది కిలోమీటర్ల లోపు పెడితే అక్కడి ప్రజలు కాలుష్యానికి బల్యైపోతారు, ఉప్పాడ ప్రాంతంలో పెట్టమని గత కలెక్టరు జయప్రకాశ్‌నారాయణ్‌గారు చెప్పడం జరిగింది. ఆయన అలా చెప్పిన కారణంగానే ఆయనను బదిలీ చేయడం జరిగింది. ఈ 138 కోట్ల రూపాయల వర్క్‌కు గ్లోబల్ టెండర్స్ పిలవవలసిన అవసరం ఉంది - పిలుస్తారా లేదా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుతో సంప్రదించి - నిర్ణయం తీసుకుంటామని ఇప్పుడే చెప్పాను. పది కిలో మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెట్టమంటే - కన్వెయరు బెల్ట్‌కు దూరంగా పెట్టమని అంటున్నారా? అలా అయితే ఆ పరిశ్రమ ఏ గుజరాత్‌కో, ఇతర రాష్ట్రానికో పోతుంది - అలా కోరుకొంటున్నారా?

Mr. Dy. Speaker:- Questions are over.

(ఇంటరప్షన్స్)

సభాకార్యక్రమము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, నలుగురు లేచి ఒకేసారి మాట్లాడడం సర్కైనది కాదు. పొల్యూషన్ విషయం ఇందులో లేదు, అయినా ఎలా వేశాము- but still if you want and insist upon, there is no end. He has sufficiently clarified. Now let us go for 304.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- మేము 304 ఇచ్చాము, దాని విషయం.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇచ్చిన వాటికే ఇప్పుడు అవకాశం దొరకడం లేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- నగిరి కాల్పుల మీద అన్ని పార్టీల వారు కలిసి ఇచ్చిన 304 ఉంది - అది వస్తుందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది స్పీకర్ పరిశీలిస్తున్నారు - మీరు ఛాంబర్‌కు వచ్చి కలవండి.

Sri K. Vidyadhara Rao:- Sir, I would like to raise an issue here; that the Central government in announcing Budget yesterday, have waived all loans due from farmers upto a level of Rs. 10,000/- upto cut off date of 10-10-1989 and they have clearly mentioned that the Central Government will also consider helping the State Governments in allowing to a lead scheme on the same pattern of Co-operative Credit Institutions under their control. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగంలో పది వేల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాల మాఫీకి సంబంధించి ఏమీ చెప్పలేదు. వారు ఒక నిర్ణయం తీసుకుని ప్రజలకు తెలిపితే.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు రైజ్ చేసింది పాలసీకి సంబంధించిన విషయం. బడ్జెటు డిస్కషన్‌లో మీరు ఆ విషయం మాట్లాడవచ్చు. ప్రభుత్వం పాలసీ నిర్ణయం తీసుకుని వారు ఇచ్చే రిప్లయిలో చెప్పవచ్చు. లేదా ఎగ్రికల్చర్ డిమాండు మీద డిస్కషన్ సందర్భంలో చెప్పవచ్చు - pertaining to agriculturists it is a very important issue. దాని మీద ఒక కాల్ ఎటెన్షన్ కూడా ఎడ్మిట్ అయింది.

Sri K. Vidyadhara Rao:- This is more important than the Calling Attention notice Sir. కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే, కేంద్ర ప్రభుత్వం ఇతర సంస్థలకు

ఏ విధంగా సహాయం చేస్తుందో అలా చేస్తుందని. కనుక రాష్ట్ర ప్రభుత్వం తమ విధానం ప్రకటిస్తుందా? రైతుల రుణాలు మాఫీ అవుతాయా లేదా చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బడ్జెటు మీద చర్చలో మంత్రి జవాబులో చెప్పారు - ఇప్పుడు చర్చ అవసరం లేదు - You have sufficiently high-lighted the point. Now Mr. Narsi Reddy please.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం తమరి దృష్టికి తెస్తున్నాను. మాజీ స్పీకర్ శ్రీ జి. నారాయణరావుగారు ఈ సభలో ఇచ్చిన ఒక రూలింగ్ విషయంలో సుప్రీం కోర్టులో కేసు ఉన్న విషయం మీకు తెలుసు. ఇప్పుడు సుప్రీం కోర్టు వారు నారాయణరావుగారిని ఒక ఇండివిడ్యువల్‌గా భావించి కంటెప్ట్ ఆఫ్ కోర్టు క్రింద నోటీసు ఇవ్వడం జరిగింది. వారిని వ్యక్తిగతంగా భావించి సుప్రీం కోర్టు నోటీసు ఇస్తే మనం పట్టించుకోకుండా ఉంటే ఎలా? లెజిస్లేచర్ సెక్రటేరియట్ పట్టించుకోకుండా ఉంటే ఏమి బాగుంటుంది? లెజిస్లేచర్ సెక్రటేరియట్ ఒక లాయర్‌ను పెట్టి సుప్రీం కోర్టులో వాదిస్తుందా? మీరు ఇక్కడ కూర్చున్నప్పుడు ఏమన్నా చెబుతారు. దాని మీద సుప్రీం కోర్టులో కేసు వస్తే, సుప్రీం కోర్టు మీకు నోటీసు ఇస్తే అప్పుడు మీ గతి ఏమవుతుంది? ఆలోచించాలి. నారాయణరావుగారు ఇప్పుడు ఇక్కడ లేరు. లెజిస్లేచర్ సెక్రటేరియట్ ముందుకు వచ్చి వారిని ఆదుకోడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, వారు వ్యక్తం చేసిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. This case pertains not to an individual, but it pertains to an Institution. The Government have already seized of the matter. We have taken all the precautions as to what has to be done. The Government also issued necessary instructions in this regard.

1.40 శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, నేను 15-3-1990న 304 యిచ్చినాను. అది నా నియోజకవర్గంలో హుస్నాబాద్ పోలీసు స్టేషన్‌లో చంద్రయ్య అనే ఒక హరిజనుని 3 రోజులు యింటరాగేషన్ చేయడంవల్ల ఆయన చనిపోయినారు. తెల్లవారేప్పటికి అక్కడున్న జనం స్పందించగా పోలీసు కాల్పులు జరిగినాయి. దానిమీద న్యాయం జరగడానికి వెంటనే జుడీషియల్ ఎంక్వయిరీ జరిపించి అక్కడ ప్రశాంత పరిస్థితులు కల్పించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వీలైనంతవరకు చూస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నేను ప్రివిలైజ్ మోషన్ యివ్వడం జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు 15, 19న జనరల్ బాడీ మీటింగు పెట్టడం జరిగింది. మనము యిక్కడ అసెంబ్లీ సమావేశం జరుపుకుంటున్న సమయంలో యీ జనరల్ బాడీ మీటింగు పెట్టుకోకూడదని గతంలో స్పీకర్‌గారు రూలింగు యివ్వడం జరిగింది. ఈ విధంగా వారు మీటింగు పెట్టడం వల్ల 15, 19 ఆ రెండు రోజులు అక్కడ మీటింగులో పాల్గొన డానికి అవకాశం లేక యిబ్బంది కల్గింది. ఇప్పటికయినా ఎం.సి.హెచ్. హైదరాబాదుకు రూలింగు యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ విషయం స్పీకర్‌గారి కన్సిడరేషన్‌లో ఉంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇది చాలా ముఖ్యమైన విషయం. ఆదేశాలు యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీకర్‌గారి కన్సిడరేషన్‌లో ఉంది. వారు వచ్చిన తర్వాత చెబుతారు.

శ్రీ పి. వెంకట్రావు:- గత 4, 5 రోజులలో అకాల వర్షాలు రావడం వల్ల నా నూజివీడు నియోజకవర్గంలో ఆ చుట్టుప్రక్కల కూడా కమర్షియల్ క్రాప్స్ మొక్కజొన్న, మిర్చి మున్నగునవి సర్వనాశనం అయినాయి. వేలాది రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి సహాయం కోరుతున్నారు. దీనిమీద వెంటనే చర్య తీసుకుని రెవెన్యూ మినిస్టరుగారు ఒక రిపోర్టు సబ్‌మిట్ చేయవలసిందిగా కోరుతూ యీ రిప్రజంటేషన్‌ను తమ ద్వారా మినిస్టర్‌గారికి పాస్ ఆన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(రిప్రజంటేషన్ డెప్యూటీ స్పీకర్‌గారికి అందవేయడం జరిగింది)

శ్రీ కె. సత్యనారాయణరాజు:- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాకు మొన్న ప్రథమ పంట పాడై పోయింది. రెండవ పంట కూడా వర్షాలు వచ్చి విపరీతంగా పంట నష్టం అయింది. కొన్ని కోట్ల రూపాయలు నష్టం జరిగితే దీనికి 304 యిస్తే ఎలౌ చేయక పోతే యెట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్సిడర్ చేసి, ఆలోచన చేసి చూస్తాము.

డా. కె. శివప్రసాదరావు:- నిన్న 304 క్రింద నోటీసు యిచ్చినాను. కారంపూడి మండలంలో చినగానపల్లి గ్రామంలో విద్యాసాగర్ అనే వ్యక్తిని ప్రత్యర్థివర్గం కిడ్‌నేప్ చేసి 16న హత్య చేయడం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేయగా వీరు ఆ శవాన్ని స్వాధీనం చేసుకోవడానికి పోతే ఆ ప్రత్యర్థివర్గం మారణాయుధాలతో చంపి వేస్తామని పోలీసువారిని బెదిరించగా పోలీసు వారు కేసు బుక్ చేయకుండా తిరిగి రావడం జరిగింది. దానిమీద వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీనిని కన్సిడర్ చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అప్పులకు సంబంధించి దీని మీద 304 యిచ్చినాము. అది యేమి చేసినారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది కన్సిడర్ చేస్తాము.

రూలు-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము:
తిరుమల-తిరుపతి దేవస్థానము హుండీనుండి నగదు, బంగారు నగల అపహరణ గురించి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, తిరుపతి తిరుమలేశుని సర్వత్యాగం చేసే భక్తులు, సానుభూతిపరులు కోట్లాది డబ్బులు, బంగారు నాణెములు ఆ హుండీలో వేయడం జరుగుతున్నది. ఈ హుండీలను తరలించే సమయంలో అక్కడ ఒక ముఠా ఉంది. ఆ ముఠా కొన్ని విప్పతీసి వేరే బేగ్‌లో తీసుకుని పోతున్నారు. దీనిని గురించి నేను 304 యిచ్చినాను. ఇది చాలా ద్రోహం. ఈ ముఠాను అరికట్టవలసిన అవసరం ఉంది. ఇది యాదృచ్ఛికంగా 16న జరిగింది. ఈ విధంగా చాలా కాలంనుంచి జరుగుతున్నది. ఇందులో యెవరెవరు బాధ్యులు అనేది విచారణ చేయించాలి. దీనిని సంపూర్ణంగా విచారణ జరపడానికి హవుస్ కమిటీని వేసి భవిష్యత్తులో యిటువంటివి జరగకుండా వారి సలహాను విని యీ దొంగముఠాపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- ఇంతకుముందు విఠల్‌రెడ్డిగారు చెప్పినారు. ఇది చాలా సీరియస ఇస్యూ. దీనిమీద యే చర్య తీసుకున్నారో తెలియజేయాలి.

శ్రీ యన్. యతిరాజారావు:- స్వామివారి దగ్గరకు యెంతో భక్తిగా భక్తులు అక్కడకు వచ్చి కానుకలు సమర్పించుకుంటారు. ఈ విధంగా దొంగతనాలు జరుగు తున్నాయి. రూ. 56,000 లు విలువ గల బంగారు నగలు ఆ సంచుల ద్వారా బయటకు వచ్చింది. అది అన్ ఎక్కౌంటెడ్ అన్నారు. ఈ విధంగా ఎన్నో రోజులనుంచి జరుగుతూ ఉంది. అది పత్రికలలో వచ్చేవరకు ఆ యాజమాన్యం యే చర్య తీసుకున్నట్లు కనపడలేదు. ఈనాడు పత్రికలో యీ వార్త వచ్చిన తర్వాతనే ఇ.ఓ. స్టేటుమెంటు యివ్వడం జరిగింది. సస్పెండు చేసినాము అన్నారు. సస్పెండు చేస్తే పరిష్కారం కాదు. దీనికి ఫుల్‌ప్రూఫ్ ఎరేంజ్ చేయవలసిన అవసరం ఉంది. దీనికి హవుస్ కమిటీని వేస్తే అక్కడకు వీరు వెళ్లి విచారణ చేసి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది. వారే చెప్పారు. సెక్యూరిటీ సిబ్బంది 16 మంది, విజిలెన్స్ సిబ్బంది అక్కడనే ఉన్నారని చెప్పినారు. ఆ అధికారులను అక్కడనుంచి మారుస్తామని చెబుతున్నారు. ఆ అధికారులను హవుస్ కమిటీకి సహకరించమని చెప్పండి. మేము ప్రభుత్వాన్ని ఆపాదించాలని కాదు. స్వామివారికి కార్యక్రమాలు మంచిగా జరుగు తున్నప్పుడు అందులో దొంగతనం జరిగితే అక్కడకు వచ్చే భక్తులలో నమ్మకం తగ్గుతుంది, యీ ప్రభావం పడుతుంది అని దీనిని యీ సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. కనుక దీనిపైన హవుస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రామిరెడ్డి:- అధ్యక్షా, యీ హుండీలో దొంగతనం 1988 నుంచి ప్రారంభం అయింది. 1988, మే 28న 11 గ్రాముల బిస్కట్ దొంగతనం జరిగింది. అక్కడ ఉద్యోగస్థులు, సెక్యూరిటీ అందరూ కుమ్మక్ అయి దొంగతనం జరిగింది. దేవస్థానం హుండీలో వేసిన డబ్బు తిరుపతికి వస్తుంది. అట్లా రావలసిన అవసరం యేమి ఉంది? అక్కడనే నేషనలైజ్ బ్యాంకులోకి జమ చేసేదానికి ఆ దేవస్థానం అధికారులపైన యెందుకు చర్యలు తీసుకోలేదు? మరల రాత్రి సమయంలో టైము అయిపోయిందని
1.50 బిస్తాలలో వేసి టిక్కిక్ ప్రకారం కుట్లు కుడుతారు. అది విప్పితే ఊరికినే ఊడి వస్తుంది.
నాణాలు. 100 రూపాయలు నోట్లు వేస్తారు. సెక్యూరిటీ అధికారులు మూస్తారు. గత

నాలుగు మాసాలుగా జరుగుతున్న దొంగతనాలు గురించి ఆలోచించలేదా? మంత్రిగారు ఆలోచించలేదనే అనుకుంటున్నాను. యిక యీ ప్రకారంగా హుండీలలో డబ్బు దొంగతనం జరుగుతూ ఉంటే భక్తులు వచ్చి ఏమి డబ్బు వేస్తారు? గవర్నమెంటుగాని, మినిష్టరుగారు గాని, అధికారులు, ప్రతిపక్ష సభ్యులతో కూర్చుని దీని విషయం చర్చించి – అక్కడ ఉద్యోగస్తులలో మంచి భక్తులు ఉన్నారు? వీరి అందరితో మాట్లాడి దొంగతనం జరగకుండా మంత్రిగారు గాని, గవర్నమెంటు గాని చర్యలు తీసుకోవాలి. మాకు అక్కడ దేవుడు హుండీ డబ్బులు వలనే బ్రతుకుతున్నాము. మోసము చేసో, ఏదో చేసో వారివలన బ్రతుకు తున్నాము. అక్కడకు భక్తులు రాకపోతే మాకు బ్రతుకు ఉండదు. దయచేసి గవర్నమెంటు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ సి. దాసుగారు మాట్లాడడానికి లేచారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— దాసుగారూ మినిష్టరుగారి రిప్లయి అవ్వనివ్వండి. మినిష్టరుగారి రిప్లయి అయిన తరువాత మీరు క్లారిఫికేషన్సు అడగవచ్చు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— నా పేరు ఉంది. నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మీ పేరు లేదు.

శ్రీ సి. దాసు:— నా దగ్గర చాలా వివరాలు ఉన్నాయి. నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మీరు మంత్రిగారిని ప్రయివేటుగా కలుసుకుని చెప్పండి. కొన్ని విషయాలు ప్రొసీజరు ప్రకారం జరగాలి. మిమ్మల్ని ఎలో చేయడానికి వీలులేదు. మంత్రిగారిని ముందు రిప్లయి యివ్వనివ్వండి. వివరాలు లేకపోతే తరువాత చూద్దాం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— దేవుడు విషయంలో నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— పేరు ఉన్నవారికి తప్ప వేరే వారికి మాట్లాడే అవకాశం ఉండదు. మందు మంత్రిగారిని రిప్లయి యివ్వనివ్వండి.

శ్రీ సి. దాసు:— పాయింటు ఆఫ్ క్లారిఫికేషను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— పాయింట్ ఆఫ్ క్లారిపికేషను ఏమిటి........

శ్రీ సి. దాసు:— నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి. అది చాలా ఇంపార్టెంట్ మేటరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మీరు మాట్లాడడానికి ప్రొసీజరు పర్మిట్ చేయదు. మీరు ఇట్లాగ ఇన్‌సిస్ట్ చేయకూడదు. మీకు అవకాశం యిస్తే యీవిధంగా చాలామందికి ఎలో చేయవలసి ఉంటుంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మిగతా వారికి ఏ సాంప్రదాయం ప్రకారం యిచ్చారో దాసుగారికి ఆ విధముగానే అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక్కడ ఉన్న రూల్సు. సాంప్రదాయం అనుమతించవు. మినిస్టరుగారి రిప్లయి చెప్పిన తరువాత ప్రొసీజరు ప్రకారం చేద్దాం.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మబ్బు రామిరెడ్డి గారికి యిచ్చారు. ఆయన పేరు లేదు. అదే విధముగా ఈయనకు కూడా అవకాశం ఇవ్వండి. ఆ జిల్లాకు చెందిన యం.యల్.ఏ.

శ్రీ సి.దాసు:- మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. నా దగ్గర కొన్ని ఫాక్టుఁలు ఉన్నాయి. నాకు అవకాశం యివ్వండి. నాకు ఒక పద్ధతి, యింకొకరికి యింకొక పద్ధతి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పేరు ఉన్నవారికి పార్టీకి ఒక్కరు చొప్పున అవకాశం యిచ్చాము. మీ పేరు లేదు. అందుచేత మీకు యివ్వడానికి వీలు లేదు. మబ్బు రామిరెడ్డి గారిది తిరుపతి నియోజకవర్గము. ఆ నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యునికి మాట్లాడడానికి అవకాశం యిచ్చే కన్వెన్షను ఉంది...

శ్రీ సి. దాసు:- నేను ఆ జిల్లా వాడిని. నేను బ్రాహ్మిన్ని....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ నియోజకవర్గానికి చెందిన యం.యల్.ఏ.కు అవకాశం యివ్వడం అలవాటు.

శ్రీ సి. దాసు:- నాకు కూడా అవకాశం యివ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- 304లో నా పేరు ఉంది. నాకు వెరిఫై చేసి చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెరిఫై చేశాము. మీ పేరు లేదు. అంత ఇంపార్టెంట్ అయితే క్వశ్చను ఫారములో యివ్వండి.

శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి:- అధ్యక్షా, తిరుపతిలో జరిగిన సంఘటన గురించి చాలామంది గౌరవనీయులైన సభ్యులు మాట్లాడినారు. పెద్దలైన ఎక్స్ మినిష్టరు శ్రీ యతిరాజారావు మాట్లాడుతూ "ఈనాడు" పేపరులో దొంగతనం విషయం వచ్చేకా కాని ఎవరికి పైకి చెప్పలేదు; అని అన్నారు. ఈనాడు పేపరులో, మిగతా పేపర్సులో - అక్కడ సంఘటన జరిగిన తరువాత యిద్దరు ఆఫీసర్సును, ఆరుగురు ఎటెండర్స్‌ను సస్పెండు చేశారు. డి.జి.పి.ని, సి.బి.సి.ఐ.డి. చేత ఎంక్వైరీ చేయమని కాల్‌ఫర్ చేశారు. ఎంక్వైరీ రెండు మూడు రోజులనుంచి జరుగుతున్నది. ఈ విధముగా దొంగతనం జరగకుండా ఉండడానికి ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో సభ్యులు సూచనలు యిస్తే స్వీకరించడానికి నేను రెడీగా ఉన్నాను. మబ్బు రాంరెడ్డిగారు మంత్రిగారు శ్రద్ధ తీసుకోలేదని అంటున్నారు. ఆ విధముగా నేను ఊరుకునే మనిషిని కాదో ఏమో వారికి తెలియదు

ఏమో. వారు తిరుపతి యం.యల్.ఏ. కనుక వారిని కూడా సహకరించాలని కోరుతున్నాను హౌస్ కమిటీ ఎంక్వైరీకి సిద్ధముగా ఉన్నానని తెలియచేస్తున్నాను.

Mr. Deputy Speaker:- The House is adjourned for 15 minutes for Tea. 11.5 ఉ

(The House then adjourned for Tea)

(టీ బ్రేక్ తరువాత, శాసనసభ తిరిగి సమావేశమైనది) 12.30 మ.

(ఉప సభాపతిగారు అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమములు

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, కండలేరు రిజర్వాయర్ విషయం ఇదివరకే ఐదుసారులు పోస్ట్‌ఫోన్ అయింది. అది చాలా ముఖ్యమైన సమస్య కొన్ని వందల కోట్ల రూపాయలు దుర్వినియోగమయినాయి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 28 నాటికి పోస్ట్‌ఫోన్ చేశాము. ఈరోజు మిగిలి పోయిన మిగతా ఐటమ్స్ కూడా 28 నాటికి పోస్ట్‌ఫోన్ చేశాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కండలేరు ఇప్పటికే ఐదుసారులు పోస్ట్‌ఫోన్ చేయడం జరిగింది. అది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. దయచేసి రేపటికి పోస్ట్‌ఫోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆల్ రైట్. వుయ్ కన్సిడర్. రేపు ఏమైనా దీనికన్నా ముఖ్యమైనవి వున్నాయేమో చూడాలి. చూసి చెబుతాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మన ఆర్థిక శాఖామాత్యులవారు 1990-91 సంవత్సరానికి, అన్ని పద్దుల క్రింద లావాదేవీలను బట్టి 60 కోట్ల 13 లక్షల రూపాయలు లోటు వుంటుందని, అంచనా వేసిన గత సంవత్సరం ప్రారంభ లోటు 136 కోట్ల 43 లక్షల రూపాయలు లెక్కలోకి తీసుకుంటే 1990-91 సంవత్సరం 196 కోట్ల 56 లక్షల రూపాయలలోటుతో బడ్జెటును ప్రతిపాదించారు. అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారు సభలో లేకపోవడం అన్యాయమండి.

(ఇంటరప్షన్స్)

Sri M. Padmanabham:- I am noting it down.

Mr. Deputy Speaker:- Another Minister is noting it down. You please continue.

(Interruptions from TDP Members)

Mr. Deputy Speaker:- There have been number of precedents.
(At this stage the Minister for Legislative Affairs Sri D.K. Samarasimha Reddy entered the House)

Sri D.K. Samarasimha Reddy:- He is in a meeting. I was also in a meeting concerning the TTIs. That is also important. It is a burning problem. If you don't know the problem, kindly try to understand it. We are here to note it down. We will reply every point.

సభా సమక్షములో ఉంచిన పత్రములు

Mr. Deputy Speaker:- All the Papers included in the agenda are deemed to have been laid on the Table.

1. re: Annual Report of M/s. Republic Forge Company Ltd.

A copy of the 31st Annual Report of M/s. Republic Forge Company Limited for the year 1988-89 together with the Audit Report and the Comments of the Comptroller and Auditor-General of India, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

2. re: A.P. Liquor Rules, 1970 - Amendment to.

A copy of the amendment issued to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970 vide G.O.Ms.No.922, Rev. (Ex-III) Department dt. 13.9.1989 as required under Sub-Section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

3. re: Annual Report of A.P. State Textile Development Corporation Ltd.

A copy of the 6th Annual Report of Andhra Pradesh State Textile Development Corporation Limited for 1980-81, in compliance with Sec. 619-A(3) of the Companies Act, 1956.

ప్రభుత్వ రంగసంస్థల సమితి (1989-90) నివేదికలను సభా సమక్షములో ఉంచుట. - - - -

A copy in each of the 21st, 22nd and 23rd Reports of the Committee on Public Undertakings of Eighth Legislative Assembly which were presented to the Deputy Speaker on 12.11.1989 under Direction No. 1 issued by the Speaker dated the 2nd February, 1972.

## 1990–91 సంవత్సరానికి బడ్జెట్‌పై సాధారణ చర్చ

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఈ సందర్భంలో [illegible] ప్రతిపక్ష సభ్యులు, [illegible] అధికార పక్షమునుండి గౌరవనీయ సభ్యులు పాలడుగు వెంకట్రావుగారు కొన్ని [illegible] చెప్పారు. నేను దానితో ఏకీభవిస్తూ, వున్న విషయం [illegible], [illegible] ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానము. అందువల్ల, కేంద్ర బడ్జెటుకు [illegible] రాష్ట్రాలు ఆధారపడి వుండవు. సాధ్యము కాదు అది. తప్పనిసరిగా, [illegible] ఉంటాయి. అందువల్ల దాన్ని సపోర్టు చేస్తూ, మన మంత్రిగారు కొత్త [illegible] లేకుండా, చాలా సామాన్య ప్రజలయొక్క, ఆశయాలకు, ఆశలకు అను గుణంగా [illegible] ప్రవేశపెట్టారని వారు చెప్పారు. దురదృష్టకరం. ఇది చాలా వాస్తవ [illegible] విషయమని చెప్పకతప్పదు. నేను లెక్కలతో సహా సోదాహరణంగా చెబుతాను. [illegible] ఆర్థికమంత్రిగారు కూడా చెప్పారు. 8వ ప్రణాళిక యొక్క జాతీయ లక్ష్యాలు [illegible] నిర్ణయం కానందువల్ల, మేము మాకు తోచిన పద్ధతిలో ఈ బడ్జెటును చేయవలసి వచ్చిందని ఆర్థిక మంత్రిగారు చెప్పిన ఉవాచ – బడ్జెటు ప్రసంగములో ఉంది తమరు పరిశీలన చేయండి. ఆ పాపాలన్నింటికి కారణం ఎవరు? ఈవాళ ఈ రాష్ట్రములో అధికారంలోవున్న కాంగ్రెసే దీనికి బాధ్యత వహించవలసిన అవసరం వుంటుంది. ఆ పాపాలు రాష్ట్రాలను, దేశాన్ని, కట్టి కుదుపుతున్నాయి. గౌరవనీయ సభ్యులు [illegible]ంతో నేను చెప్పిన దాన్ని ఆలోచన చేసి చెప్పమనండి. ఇది కాదని అంటే నేను అంగీకరిస్తాను. [illegible] మన కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న ఆర్థిక విధానము, సామాన్య [illegible] పన్నులు, స్వదేశీ, విదేశీ అప్పులు లోటు బడ్జెటు విధానము, ఈ మూడు [illegible] అనుసరించడంవల్ల, మన దేశం అప్పులతో కూరుకొనిపోయి, అత్యంత [illegible]మైన పరిస్థితిలో దిగజారింది. 41 శాతం, గత ప్రభుత్వము అంచనా [illegible] కారణా[illegible], [illegible] రేఖకు దిగువన వున్నారని, కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వము రాజీవ్‌గాంధీగారి హయాము లోనే అంగీకరించిన సత్యమిది. ఈ లోటు బడ్జెటు ఎట్లా పెరుగుతూ వచ్చిందో హనుమంతుని వాలంలాగా, నేను లెక్కలు ఇస్తాను తరువాత. ఈవాళ అప్పుల భారం ఎంత పెరిగింది? స్వదేశీ, విదేశీ అప్పులు అనేవి 1 లక్ష కోట్లు విదేశ రుణం, 2 లక్షల కోట్లు స్వదేశీ రుణం అంటే దాదాపు 3 లక్షల కోట్లు ఈ దేశము అప్పులపాలైందని [illegible] సగటున ఒక్కొక్క వ్యక్తియొక్క తలకాయను తాకట్టు పెట్టి ఎంత అప్పు చేశారో దీన్నిబట్టి అర్థం చేసుకోవలెనని మనవి చేస్తున్నాను. ఈవేళ మరొక మాటతో చెప్పకోవాలి అంటే దేశం మొత్తంమీద మన ప్రణాళిక ఆర్థిక వ్యయంలో ఒక సంవత్సరకాలం ఎంత పెడుతున్నాము ఎంత డబ్బుని విదేశీ అప్పులు తీర్చడానికి వడ్డీలకు ఖర్చు పెడుతున్నాము, దాదాపు 17 వేల కోట్ల రూపాయలు దానిని వడ్డీ రూపములో చెల్లిస్తున్నాము అసలే ఫాయిదాల గాక, అంతే మన జాతీయ ఆదాయంలో ఇంకా అప్పులు తీర్చడానికి అప్పులు తెచ్చుకుని అప్పులు తీర్చుకునే పరిస్థితి దౌర్భాగ్యస్థితికి దిగజారడంవల్ల రాష్ట్రంలో ఆర్థికపరిస్థితి అస్తవ్యస్తం అయింది. అది వాస్తవమైనటువంటి సత్యము. అందుకని నిన్న నేషనల్ ఫ్రంటు ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ ప్రభావం కూడ మన రాష్ట్రంమీద పడకుండా ఉండదు. మనది ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానం అని నేను ముందే మనవి చేశాను. అందువల్ల నిన్న గౌరవనీయ సభ్యులు పాలడుగు వెంకటరావుగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈవేళ కేంద్ర బడ్జెట్ నేను దానిలోనికి పోను. ఆ కేంద్ర బడ్జెట్ కొన్ని విషయాలలో

సామాన్య, మధ్యతరగతి ప్రజలపైన పడే పన్నులు అన్నీ మేము ఆ విషయాలు అంగీకరిస్తాము. దీనిని మా పార్టీ స్పష్టంగా ఖండించింది. ఆ పన్నులు గాని అట్లాగే పెట్రోలు ధర గాని ప్పుడు డీసిల్ ధరగాని దానికి సంబంధించినంతవరకు మేము వ్యతిరేకిస్తాము. కాని కేంద్ర బడ్జెటులో 49 శాతము గ్రామీణ ప్రాంత, అత్యంత దయనీయంగా ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతానికి కేటాయించారు అనేది మనం గమనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మన బడ్జెటులో, నేను లెక్కలతో చెబుతాను తరువాత, బలహీన వర్గాలవారికి, చేతి వృత్తులవారికి వాళ్ళకి సంబంధించినంతవరకు చాల ప్రోత్సాహకరమైన మాటలు గట్టిగా ఉన్నాయి. గవర్నరుగారి ప్రసంగంలో కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందని ఒక విధాన ప్రకటన చేశారు. ఆ ప్రకటనకి కృతనిశ్చయంతో ఆర్థిక మంత్రిగారు తయారుచేసిన బడ్జెట్కి సంబంధం లేదు. ఒకవిధంగా అది విరుద్ధంగా కూడ ఉంది. వారు చెప్పిన మాట వారే ఖండించుకున్నట్లుగా ఉందని చెప్పి నేను మనవి చేస్తున్నాను, దానికి నేను వస్తాను. అందువల్ల 8వ ప్రణాళిక జాతీయ లక్ష్యాల నిర్ణయం కానందున సమగ్రమైన బడ్జెట్ మేము తయారు చేయలేక పోయాము అని చెప్పి ఒక వాక్యం వ్రాసుకున్నామో దానికి కారణం నిన్న మొన్నటి దాకా అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వమే అని చెప్పి చెప్పక తప్పదు. ఒక్కొక్క రంగాన్ని తీసుకుని చెబుతాను. మన ఆర్థిక మంత్రిగారు టి.డి.పి. హయాములో రెవిన్యూ లోటు పెరుగుతూ వస్తుంది. రెవిన్యూ లోటు రావడం వల్ల మన రాష్ట్రం దివాళా తీసే పరిస్థితికి దిగజారింది అని చెప్పి చెప్పారు. కాని అధ్యక్షా, బడ్జెట్ ఇన్ బ్రీఫ్లో వారే చెప్పారు. 87–88, 88–89లో కోట్లగా మిగులు బడ్జెట్ సర్ప్లస్ ఉంది, అని చెప్పి చెప్పారు. కాని ఈవేళ 350 కోట్లు రెవిన్యూ లోటు ఉంది, మీరు ఏమి చెబుతున్నారు. మీరు ఇప్పటికి 3, 4 నెలల నుంచి అధికారంలో ఉన్నారు. మీరు చూపించింది ఎంత అంటే 90–91 ఆఖరికల్లా 325 కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ మీరు చూపిస్తూ ఉన్నారు. మరి దీనిని పూర్తి చేసేందుకు ఏమి చర్య తీసుకోబోతున్నారు? ఒక విషయం మనవి చేస్తున్నాను. దీన్ని ఏరకంగా పూర్తి చేస్తారో ఆర్థిక మంత్రిగారు చెప్పలేదు. ఇంకొక ముందు కూడ ఈ 198 కోట్లు రూపాయలు లోటు బడ్జెట్ పూర్తి చేయడానికి ఏమీ చెప్పకుండా వదలిపెట్టి ఉంచారు. ఇది కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని అధికారంలో ఉన్న కాంగ్రెస్కి ఒక అలవాటు ఏమిటంటే మధ్యలో ఆర్డినెన్సులద్వారా పన్నులు వేసే అలవాటు ఉంది. అవి పడవు అనేటటువంటి గ్యారంటీ లేదు. ఆ గ్యారంటీ ఇస్తారా? ఏరకంగా ఈలోటు పూడ్చుకుంటారు అనేది ఏ మాత్రం కూడ ఇందులో చెప్పలేదు అధ్యక్షా. పోతే ముఖ్యంగా ఇంకొక భాగము ఏమిటంటే బడ్జెట్వారీగా మనం విడివిడిగా చూసుకున్నట్లయితే 1990–91 సంవత్సరంలో ప్రణాళిక పెట్టుబడి 1445 కోట్లుగా చూపెట్టి గత సంవత్సరం ప్రణాళికా వ్యయం ఖర్చుగాని దానిని 172 కోట్లను ప్రణాళికేతర ఖర్చుగా మార్చామని కాబట్టి 90–91 వార్షిక ప్రణాళిక 1617 కోట్లుగా భావించవచ్చు అని చెప్పారు. భావించడం ఎంతైనా భావించవచ్చు. 1617 కోట్లేం ఇంకా కొంతచేసి 18 1/2 కోట్లు అని చెప్పవచ్చు. దీనికి వనరులు ఏమిటి? దీనికి కేటాయింపులు ఏమిటి? ఈ విషయం చెప్పకుండా చాల గట్టిగా చెప్పుకునే దానికి 1617 కోట్లుగా చెప్పుకోవచ్చు అని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఇది అంకెల గారడీ. అంతకంటే మరొక మాటలో చెప్పాలి అంటే తరువాత వస్తాను. అంతకంటే మార్గము లేదు. ఇది అంకెల గారడి అని చెప్పక తప్పదు అని మనవి చేస్తున్నాను. నేను ముందే మనవి చేశాను. గవర్నరుగారి ప్రసంగంలో విధాన

ప్రకటన చేశారు. ఆ విధాన ప్రకటనలో స్పష్టంగా చెప్పారు. రాష్ట్రం దివాళా తీసింది అని చెప్పి చెప్పడంతోబాటు రాష్ట్రంలో అస్తవ్యస్థ పరిస్థితి ఏర్పడింది అని వైట్ పేపరులో చెప్పారు. ఆ అస్తవ్యస్థ పరిస్థితిలో ఏర్పడి దానిని అంతా బాగు చేసే కార్యక్రమం మేము పెట్టుకున్నాము, ఇది మేము బాగు చేస్తాము అని చెప్పి చాల స్పష్టంగా చాల కృత నిశ్చయంతో – ఈ మాట నేను ఎందుకంటున్నాను అంటే కృతనిశ్చయం, కృతనిశ్చయం అని చెప్పి పది సార్లు నొక్కి చెప్పుకున్నారు. గవర్నరు ప్రసంగంలో. ఉదాహరణకు, వ్యవసాయము, విద్యుచ్ఛక్తి, పారిశ్రామిక రంగం, వీటన్నిటికి ఈ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించే – అంటే గతములో మీరు చాలబాగ చేసినట్లు, పోయిన టి.డి.పి. ప్రభుత్వము చేయనట్లు, –ఆ పాత పరిస్థితిని పునరుద్ధరించి నిర్లక్ష్యానికి గురి అయిన రంగాలకు తగిన న్యాయం చేకూరుతుందని. చెప్పారు గవర్నరుగారి ప్రసంగం 5వ పేజీ మొదటి పేరా మొదటి మూడు లైనులలో. పరిశీలించమని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇది ఈ క్రింది విషయాలు చూస్తే ది ఎంత బూటకమో నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. 89–90లో టి.డి.పి. ప్రభుత్వము వ్యవసాయ రంగానికి 60 కోట్లు కేటాయించింది. ఇది ప్రణాళిక ఖర్చులో 4.8 శాతము. మరి తమ హయాములో తమరు కేటాయించింది ఎంతండి? 42 కోట్లు. మీరు చెప్పిన బడ్జెట్‌లోనే ఉంది. ఇది ప్రణాళిక ఖర్చులో 2.9 శాతము. మరి ఏమిటి, దీనిలో ఈ రంగానికి మీరు ఇచ్చినటువంటి ప్రాధాన్యత అని నేను అంటున్నాను. పోనీ మీరు చెప్పినట్లు ప్రణాళికేతర వ్యయం కూడ 172 కోట్లు ఇందులో తీసుకువచ్చి 1617 కోట్ల రూపాయలు అని మీరు చెప్పినా అది నిజంగా వస్తే మీ గమనం లోనికి వచ్చినా గిచ్చినా అక్కడికి కూడ 57 కోట్లు మాత్రమే ఉంటుంది. అంటే 3.5 శాతము. గత ప్రభుత్వం కేటాయించింది 4.8 శాతం. మీరు కేటాయించింది 2.9 శాతము విడిగా చూస్తే లేదూ అనుకుంటే ప్రణాళికేతర వ్యయం కూడ కలుపుకుంటే 3.5 శాతం. ఇది వాస్తవమైనటువంటి విషయం. ఏమిటి మీ కృత నిశ్చయం. సెలెక్టు చేయబడినటువంటి ఈ రంగాన్ని పునరుద్ధరించడానికి మీరు అనుకున్నటువంటి చర్యలు ఏమిటి అని నేను అడుగుతున్నాను. అంకెల గారడి తప్ప, మాటల గారడి తప్ప, ఇక పారిశ్రామిక రంగం, అధ్యక్షా, 89–90లో ఈ రంగానికి టి.డి.పి. ప్రభుత్వం ప్రణాళికా వ్యయంలో 4.4 శాతం కేటాయించింది అంటే సుమారు 50 కోట్లు రూపాయలు ప్రణాళికా వ్యయంలో చేర్చింది. ప్రస్తుతం మీరు చెప్పినటువంటి స్కీములో ప్రణాళికేతర స్కీము కూడ కలుపుకుంటే మీరు కేటాయించింది 4.1 శాతము, ఇది వాస్తవమా కాదా అని తెలుతుంది. ఇకపోతే ఇరిగేషన్ రంగం. ఇరిగేషన్ అనేది అత్యంత ప్రాధాన్యత రంగం. ఎందుకని నేను అంటున్నాను అంటే గవర్నరు ప్రసంగంలో మీరు చెప్పినటువంటి మాటలలో ప్రధానంగా వ్యవసాయము, విద్యుచ్ఛక్తి, ఇరిగేషను వగైరా ఇలాంటి రంగాలన్ని గతములో మేము చేసిన దానికంటే ఈవేళ అధ్వాన్న పరిస్థితి చేసుకువచ్చారు అని చెప్పి మీరు చెప్పినటువంటి మాట ఏమిటంటే దానికి కేటాయించిన దానిలో 89–90లో మీరు కేటాయించింది 24 శాతం అంటే గతములో గత ప్రభుత్వం 23 శాతము కేటాయిస్తే నాడు కేటాయించింది. ఆనాడు కేటాయించినటువంటి డబ్బు తక్కువే కేటాయించారు. అందులో 60 కోట్లు ఈవేళ మీరు ఎక్కువ కేటాయించారు ఇరిగేషన్‌కి. ఎక్కువ కేటాయించారు. ఈ 60 కోట్ల రూపాయలు అంటే ఈవేళ రూపాయ విలువ. అందుకని ఇరిగేషన్ రంగంలో చూస్తే 60 కోట్ల రూపాయలు. రూపాయి విలువ ఈవేళ ఏ స్థాయికి పడిపోయింది గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి ఎంత పడిపోయిందో ద్రవ్యోల్బణం దృష్ట్యా చూసుకుంటే మనకు స్పష్టంగా కనబడుతుంది. కేవలం ఒక శాతం.

అదా మీరు ఇచ్చే ప్రాధాన్యత అని చెప్పి నేను అడుగుతున్నాను. ఇకపోతే పారిశ్రామిక రంగం తీసుకుందాము. 89-90లో దీనికి ప్రణాళిక ఖర్చులో సుమారు 4.4 శాతము ఈ పారిశ్రామిక రంగానికి తెలుగుదేశం ప్రభుత్వం కేటాయించింది. మీరు కేటాయించింది 4.1 శాతము అని చెప్పి. ఇకపోతే ఇందులో ఒక విషయం చెప్పకుండా మీరు దాచి పెట్టారు. అది ఏమిటంటే ఈ రాష్ట్రంలో చిన్న పెద్ద పరిశ్రమలు కలుపుకుని 13000 పరిశ్రమలు మూత పడ్డాయి. అప్పుడు మీరు ఇటు ఉన్నారు. అప్పుడు మీరు ప్రశ్నించారు మాతోబాటు. అప్పుడు వీరు అక్కడ ఉన్నారు. ఇందులో 90 పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. ఈ పెద్ద పరిశ్రమలలో కూడ నేను అడుగుతున్నాను. ముఖ్యంగా వెనుకబడినటువంటి ప్రాంతాలలో ఉన్నటువంటి పరిశ్రమలు దెబ్బతిన్నాయి. రాయలసీమ తీసుకోండి, కర్నూలు జిల్లాలో పేపరు మిల్లు, ఎ.పి. కార్బైడ్సు, తుంగభద్ర ఇండస్ట్రీస్, ఈ మూటి మీద సుమారు 10 వేల కుటుంబాలు ఆ ఒక్క జిల్లాలో ఆధారపడి ఉన్నారు. అధ్యక్షా, వాళ్ల కర్మ ఏమిటి? ఇక గుంటూరు భజరంగా జ్యూట్‌మిల్లు. ఎ.పి. రేయన్సు, డి.బి.ఆర్. మిల్స్ అదేవిధంగా కాగజ్‌నగర్ వీటి అన్నిటిని గురించి ఒకమాట చెప్పారా? సిర్‌పూర్ సర్‌సిల్కు ఫ్యాక్టరీ మూతపడి ఎన్నిరోజులు అయింది. మీరు ఇక్కడ ఉండగా ఏమి అడిగారు? ఈవేళ మీరు ఏమిచెబుతున్నారు? ఒకమాట చెప్పారు? ఈ రంగానికి మీరు ఇచ్చే ప్రాధాన్యత ఏమిటి అని నేను అడుగుతున్నాను. విత్తమంత్రిగారు చెప్పాలి. (విత్తమంత్రిగారు) స్వయంగా ఉంటే ఏమి చెప్పేవారో, ఈ నోట్ చేసుకున్నవారు సరిగానే అందజేస్తారనుకుంటాను. వీటిని తెరిపించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? వీటివల్ల ఎన్ని కుటుంబాల వారు నిరుద్యోగు లయ్యారు. ఎంతమంది బజారున పడ్డారు అని నేను అడుగుతున్నాను.

ఇరిగేషన్ వ్యవహారము చూసుకుంటే ఇందాకే నేను చెప్పాను తెలంగాణా ప్రాంతము వెనకపడింది. వెనకపడింది అని చెప్పి అనేక సందర్భాలలో వారు ఇక్కడ కూర్చున్నప్పుడు ఒక రోజల్లా చర్చ జరిగింది. ఈవేళ గౌరవనీయ రెవిన్యూ మంత్రిగా ఉన్న సమరసింహా రెడ్డిగారు నా ప్రక్కనే సహచరులుగా కూర్చున్నారు. నేను అడిగాను. ఆంధ్రప్రదేశ్ కావడం వల్లనో తెలంగాణాకు అన్యాయం జరిగింది ఖచ్చితముగా నేను రుజువు చేస్తాను అన్నారు. నేను కొన్ని ప్రశ్నలు వేశాను. దీనిమీద స్టాండ్ అయి ఉన్నాను. ఆ మినిట్స్ కూడా చూడవచ్చు. శ్రీశైలం ఎడమ కాల్వ, శ్రీరాంసాగర్ రెండవ దశ – 5 లక్షల 68 వేల ఎకరాలు సాగవుతుంది. నల్లగొండ జిల్లా తెలంగాణా ప్రాంతములో సాగవుతుంది. దీనికి సంబంధించినంతవరకు ఆనాడు ప్రశ్నించారు. ఒక్క ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి రు.60 కోట్లు అదనముగా కేటాయించారు. కాని వీటిని ఏమి చేయదలచుకున్నారన్నది ఇందులో ఒక్క మాటయినా చెప్పారా? ఇవన్నీ మీరు ప్రాధాన్యత, కృత నిశ్చయము అని 10 సార్లు అన్నారే! అట్లాగే విద్యుచ్ఛక్తి రు. 446 కోట్లు కేటాయించామని, రు. 161 కోట్లు అదనముగా కేటాయించామని మన విత్తశాఖామంత్రిగారు చాలా గట్టిగా చెప్పారు. అయ్యా, విత్తశాఖమంత్రిగారు కొత్తగా బడులు పెడితే మీ దగ్గర ఇక లెక్కలు నేర్చు కోవాలి మేము. ఎందుకంటే ఇందులో రు. 236-కోట్లు ఎలక్ట్రిసిటీ బోర్డు వారు సమకూర్చుకోవాలట. వీరు కేటాయించినది రు. 210 కోట్లు. గత ప్రభుత్వం రు. 235 కోట్లు కేటాయిస్తే మీరు రు. 210 కోట్లు కేటాయించారు. కాబట్టి లెక్కలు మీ దగ్గర నేర్చుకోవాలి. అప్పుడు ఏది ఎక్కువో, ఏది తక్కువో మాకు అర్థమవుతుంది. 3 x 3 అంటే 9 అనేది సూత్రం. 3 x 3 = 10 అంటే మేము సమాధానం చెప్పగలిగేది ఏమీ లేదు.

రు 210 కోట్లు మీరు ఇచ్చి ఎలక్ట్రిసిటీ బోర్డువారికి రు· 236 కోట్లు సమకూర్చు కోమంటే అప్పులు తేవాలి· పన్నులు వేయాలి· మీరు ప్రాధాన్యతా రంగాలని చెప్పారు· ఈ ప్రాధాన్యతా రంగాలకు మీరు కేటాయించినది ఏమిటని నేను ప్రశ్నిస్తున్నాను? అట్లాగే గత ప్రభుత్వం లక్షకు పైగా వ్యవసాయ కనక్షన్స్ ఇచ్చింది· మీరు ఎన్ని ఇస్తారో చెప్పలేదు– అయోమయం ఇందులో· కేశోరామ్ సిమెంట్ కంపెనీ 610 హెచ్·పి· నియమ నిబంధనలకు విరుద్ధముగా చౌర్యము చేస్తే, దొంగతనం చేస్తే – అదనపు యంత్రాలను ఉపయోగించి చేస్తే గత ప్రభుత్వం ఏమి చేసింది అన్నారు· గత ప్రభుత్వం పబ్లిక్ రంగానికి ఎగ్జెంప్షన్ ఇస్తే మీరు వేరికి ఎగ్జెంప్షన్ ఇచ్చారు· ఆర్థికశాఖామాత్యులు నిన్న ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ రైతు ఇల్లీగల్ కరెంటు తీసుకుంటే హార్స్‌పవర్‌కు రు· 1500 తాటవలచి.వసూలు చేస్తామని చెప్పారు· అయ్యా, 600 హెచ్·పి· దొంగతనం చేసిన వారిని ఎన్ని తాటలు వలుస్తారు· ఎన్ని సార్లు వలుస్తారు అన్నది చెప్పమని అడుగుతున్నాను· ఏమిటి మీరు ఇచ్చిన కనక్షన్స్ – మీకై మీరే ప్రశ్నించుకోండి· గౌరవ కాంగ్రెస్ సభ్యులు ఆలోచించుకోండి – మీ ప్రభుత్వం ఎటు పోతోంది· మీ ప్రయాణం ఎటు పోతోంది అనేది ఆలోచించుకోమని నేను మనవి చేస్తున్నాను·

శ్రీ వి· శివరామకృష్ణారావు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్······

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారి రిప్లయిలో చెప్పవచ్చు – డోంట్ ఇంటరప్ట్

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– నేను చెప్పిన లెక్కలు అన్నీ కూడా ఆర్థికశాఖామాత్యులు ఇచ్చిన లెక్కలలో తీసుకున్నవే· గతములో గవర్నర్‌గారి ప్రసంగములోవి, బడ్జెట్ బ్రీఫ్‌లో మీరు ఇచ్చినవే చెప్పాను· ఆ లెక్కలు అవాస్తవమైతే చెప్పండి నేను అంగీకరించి కూర్చుంటాను· ఆ రంగాలకు సంబంధించినంతవరకు ఉదాహరణలు చెప్పాను· ఇకపోతే వర్షాభావ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే వ్యూహంలో భాగంగా మీరు నిర్ణయించి చేసుకున్నది ఎంత అంటే గత ప్రభుత్వం ఏ లక్ష్యాన్ని నిర్ణయం చేసిందో అదే లక్ష్యాన్ని మీరు నిర్ణయం చేశారు· ఆ వ్యూహంలో భాగంగా గత ప్రభుత్వం మైక్రో వాటర్ షెడ్స్ 132 చేసింది· అదే మీరూ చెప్పారు· అంతకన్నా అదనంగా చెప్పలేదు· కాదంటే విత్తశాఖా మంత్రిగారు చెప్పండి·

ఇక మంచినీటి సదుపాయం చూసినట్లయితే ముఖ్యంగా గవర్నరుగారి ప్రసంగములో ఈ విషయాన్ని, హైదరాబాదు విసయం గురించి చెప్పారు· అదే విధంగా రూరల్ ఏరియాస్ గురించి చెప్పారు· మీరు ఇందులో కేటాయించినది ఎంత అంటే రు· 66 కోట్లు· గత ప్రభుత్వం కేటాయించినది ఎంత అంటే రు· 71 కోట్లు – ప్రణాళికా వ్యయంలో 5·2 శాతం వారిది అయితే మీది 4·6 శాతం· కాబట్టి, ఈ రంగానికి మీరు ఇచ్చిన ప్రాధాన్యత ఏమిటి? మాటలలో కృతనిశ్చయము అనే మాట గట్టిగా నొక్కి చెప్పడం తప్ప – దీనిని ఆలోచించమని మనవి చేస్తున్నాను· ఇంకొక ఉదాహరణ చెపుతాను· భూమి అభివృద్ధి పథకాలు ఉన్నాయి· భూమి అభివృద్ధి పథకాలకు గత ప్రభుత్వం 50 వేల హెక్టార్లు లక్ష్యముగా పెట్టుకొని జనవరి నాటికి 80వేల హెక్టార్లు పూర్తి చేశారు· మీ కృతనిశ్చ యములో ఎంత చేస్తారో చెప్పలేదు· ఒక్క మాట కూడా చెప్పలేదు· అంటే మరి ఏమిటి ఈ కృతనిశ్చయం? విత్త శాఖామంత్రిగారు సెలవివ్వాలి·

ఇక ఉపాధి కల్పన, నిన్న గౌరవసభ్యులు చెప్పారు. మన రాష్ట్రములో దాదాపు నిరుద్యోగ సైన్యం 30 లక్షలకు చేరింది అన్నారు. ఈ నిరుద్యోగ సైన్యములో లక్షమందికి మేము స్వయం ఉపాధి కల్పన కలగచేస్తామని చెప్పారు. ఇందులో రు.25 కోట్లు కేటాయించారు. గౌరవసభ్యులు పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పారు. అయ్యా, ఈ స్వయం ఉపాధి పథకానికి సంబంధించి ఒక్కొక్కరికి చేరేది రు. 2500. ఇందులో ఎన్నో వైరవేలు ఉంటాయి అన్నది మనకు తెలుసు. మహాచేరితే రు. 2వేలు. అంటే ఒక లక్షమందికి స్వయం ఉపాధి పథకం అంటే ఇది ఎంత అపహాస్యమైన పద్ధతని నేను అడుగుతున్నాను. తతిమా 29 లక్షల నిరుద్యోగ సైన్యం మాట ఏమిటి?

ఇక ప్రజారోగ్యం. ఇందులో కూడా మీ లోపం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. గత ప్రభుత్వం 2.7 శాతం కేటాయిస్తే మీ ప్రభుత్వం ఈనాడు 1.3 శాతం కేటాయించింది అంటే ప్రజారోగ్యం పట్ల మీకు ఉన్నంత ప్రేమ కొట్టొచ్చినట్లు కనపడుతోంది ఈ లెక్కలు చూస్తే. వాస్తవమైనటువంటి విషయం, చూడండి కావాలంటే. ఇక బలహీన వర్గాలకు కేటాయింపులు, గృహనిర్మాణం వగైరా ... చెప్పారు. మళ్ళీ చెప్పింది చెప్పడం చర్విత చరణం అవుతుంది. నేను ఆ వివరాలలోకి పోదలచుకోలేదు. 1.50 లక్షలు ఇళ్ళు ఆయన కట్టించాడు. మీరు లక్ష కట్టిస్తారా లేక 50 వేలు కట్టిస్తారా అనేది ఎందుకు చెప్పరు? మీరు ఆన్సర్ చెప్పవచ్చు – ఏమని అంటే గత ప్రభుత్వం చేసిన పాపం అని. తెలుగుదేశం ఆరేడు సంవత్సరాలు ఉంది. అది కూడా భారతదేశములో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభించిన విషవలయంలో ఒక భాగమే. అది యదార్థమైనది. కాదనలేనిది. మనది ప్రజాశికాబద్ధ ఆర్థికవిధానం. ఇది వాస్తవమైన విషయం. కాబట్టి, మీరు ఇచ్చిన కేటాయింపులు, దీనికి వివరణ ఇస్తారా? ఏమిటి మీరు ఇచ్చిన కేటాయింపులు? బలహీన వర్గాలకు చెందిన చేనేత పారిశ్రామికులు 30 లక్షలమంది ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదని గౌరవనీయ రెవిన్యూ మంత్రి సమరసింహారెడ్డిగారు, వక్ఫ్ మంత్రి జానీగారు ఈ బెంచీలలో కూర్చున్నప్పుడు చాలా పెద్ద ఎత్తున అడిగారు. అయ్యా, మీరు కనీసం సానుభూతి వాక్యమైనా వ్రాశారా? విత్త మంత్రిగారిని అడుగుతున్నా, పోతే విద్యా రంగం పరిస్థితి కూడా అంటే వుంది. దాని పరిస్థితి కూడా అధ్వాన్నం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఇప్పటికే వారు చెప్పింది 45 పేజీలు పట్టింది. అది చదవడానికి ఒక రోజు పడుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నేను మాట్లాడడం మొదలుపెట్టి 15 నిమిషాలు కాలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– వారు పనికివచ్చే మాటలు వ్రాయలేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– వారి అద్దాలతో చూస్తే అనవసరంగా కనపడతాయి. మా అద్దాలతో చూస్తే అవసరం అనిపిస్తాయి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఇక భూ సంస్కరణలు అంటే కాంగ్రెస్ దృష్టిలో బూటకపు సంస్కరణలు అని అనిపిస్తుంది. మాటలు చెప్పడం మా వంతు, చేతలలో వాళ్ళకి వాళ్ళే, సున్నకు సున్న మా వంతు అంటున్నారు. ఇది ఎందుకు చెపుతున్నానంటే

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూగారు 4 కోట్ల 60 లక్షల ఎకరాలు అని చెప్పారు. తరువాత ఇందిరాగాంధీ హయాము వచ్చేసరికి 40 లక్షల ఎకరాలు మాత్రం వున్నాయని అన్నారు. చివరకు ఎంత పంచారంటే 30 లక్షల ఎకరాలు పంచారు. ఆ 30 లక్షల ఎకరాలలో ఒక్క పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోనే 12 లక్షల ఎకరాల భూమి పంచ బడింది. మొన్న ఎన్నికలకు ముందు రాజీవ్‌గాంధీగారు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భూసంస్కరణలు చాలా పెద్ద ఎత్తున అమలుచేయాలని పెద్ద ఎత్తున లెటర్స్ వ్రాశారు. ఇక్కడ ఏడేళ్లపాటు వేరే పార్టీ వుండింది. ప్రజాస్వామ్యం పేరుతో గుత్తాధిపత్యంతో నిరంకుశంగా ఈ దేశాన్ని కాంగ్రెస్ పాలించింది. ఇక్కడ ఏడేళ్ల తరువాత మళ్లీ మీరు వచ్చారు. ఇప్పటికైనా ఈ భూ సంస్కరణల చట్టాన్ని చిత్తశుద్ధితో అమలుపరుస్తారా అని అడుగుతున్నాను. అమలుపరిస్తే దానిగురించి ఎందుకు చెప్పలేదు అని అడుగుతున్నాను.

(అంతరాయము)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, వెంకటేశ్వరరావుగారు, నేను గతంలో కూడా శాసన సభ్యులుగా ఉన్నాము. అయనంటే నాకు సంపూర్ణమైన గౌరవం. ఆయన చాలా ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికి చాలా విషయాలు చెప్పారు. అవి రిపీట్‌చేస్తూ ఈ ఆగస్ట్ హౌస్ సమయాన్ని వృధాచేయదలుచుకోలేదు. మీకు వివరంగా తెలుసు, నాకు కొద్ది కొద్దిగా తెలుసు. నా చిన్నప్పుడు కమ్యూనిస్టు ప్రభుత్వం గనక వస్తే ఆవు, దూడ, 5 ఎకరాల పొలం ఇస్తారని వినేవాళ్లం. నేను అప్పటికి చాలా చిన్నవాణ్ణి, అర్థం చేసుకొనేందుకు కూడా నాకు శక్తి సరిపోయేది కాదు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అలా మామీద అవాస్తవమైన ప్రచారం చేశారు. మేము అధికారంలోకి వస్తే ఏమి చేస్తామో చేసి చూపించాము. పశ్చిమబెంగాల్‌కు వెళ్లి చూడ మనండి. అక్కడ 12 లక్షల ఎకరాలు పంచడం జరిగింది.

శ్రీ కె. బాపిరాజు:- వెంకటేశ్వరరావుగారు సహజంగా చాలా ప్రశాంతమైన మనిషి. ఒక్కసారి ఆవు, దూడ అనగానే ఆయన మూడ్ మారిపోయింది, భాష మారిపోయింది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- మూడ్ మారలేదు. అక్కడికి వెళ్లి చూడమనండి.

శ్రీ కె. బాపిరాజు:- ఆవు, దూడ, 5 ఎకరాల పొలం ఇస్తామన్న నినాదం వున్నప్పుడు నా వయస్సు చాలా చిన్నది, అర్థం చేసుకోలేని వయసు. అప్పుడు అనుకొనే వాణ్ణి, మనదేశంలో ఎన్ని ఎకరాలు వున్నాయి. ఎంతమంది జనాభావున్నారు. 5 ఎకరాల కాడికి ఏ రీతిలో ఇస్తామన్నారు అనుకొనేవాణ్ణి. ఒక్క ఆవే కాదు. దూడతో సహా ఆవు ఇస్తామనేవారు. అంటే ఎన్ని దూడలు వున్నాయి, వాటి వరుస ఏమిటి అని అనుకొనేవాళ్లం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆ మాట కమ్యూనిస్టులు అనలేదు. మీరే సృష్టించారు.

శ్రీ కె. బాపిరాజు:- అనకపోతే ఫరవాలేదు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- మేము ఆ మాట చెప్పలేదు. కావాలని ఆనాడు అసత్యపు ప్రచారం చేసింది కాంగ్రెస్. ఆ ఘనత కాంగ్రెస్‌ది పశ్చిమబెంగాల్‌కు వెళ్లి చూడండి

కేరళకు వెళ్లి చూడండి. ఒక కమిటీని వేసి అక్కడికి వెళ్లి చూడండి. భూ సంస్కరణలు ఏ చిత్తశుద్ధితో అమలుపరిచారో తెలుస్తుంది. వారు స్పందించారు కమిటీని వేయమని కోరుతున్నాను

(శ్రీ ఎన్.వి. కృష్ణయ్యగారిచే అంతరాయము)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, గత ప్రభుత్వం 1989–90లో 15,230 ఎకరాల భూమిని పంచిపెట్టింది. అది మీరు ఇచ్చిన లెక్కలలోనే ఉంది. అందుకోసం 11.2 కోట్లు ఖర్చుపెట్టారని మీరు ఇచ్చిన లెక్కలలోనే ఉంది. అంటే ఇది ప్రణాళికా వ్యయంలో 0.9 శాతం. మీరు 1990–91లో కేటాయించింది కేవలం 5.3 కోట్లు అంటే 0 37 పర్సంట్. అంటే జీతాలకు కూడా సరిపోదు. గవర్నరుగారి ప్రసంగంలో చెప్పినట్లు మీ కృతనిశ్చయం ప్రకారంగా లక్ష్యం నిర్ణయించడంలోగాని, సూచనచేయడంలోగాని ఒక్క మాట రాలేదు. సభ్యులు ఆవేశపడకపోతే భూ సంస్కరణల విషయంలో ఒక్క ఉదాహరణ మాత్రం చెపుతాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాములోని లెక్కలు చెపుతాను. భూ సంస్కరణల చట్టం హైకోర్టుకు పోయింది. అక్కడనుంచి సుప్రీంకోర్టుకు పోయింది. చట్టానికి సవరణ వచ్చింది. మీరు చెప్పిన లెక్కల ప్రకారం 12 లక్షల 80 వేల ఎకరాల దాకా దొరుకుతుందని చెప్పారు. మీ హయాములో సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. సవరణలు చేయలేదు. తరువాత వీరి (తెలుగుదేశం పార్టీ) హయాము వచ్చింది. అప్పుడు మీరు ఇటు వున్నారు. అప్పుడు మీరు ఏమి చెప్పారంటే 1983లో సవరణ తెచ్చి భూమి పంచిపెడతామన్నారు కాని 5 సంవత్సరాల కాలంలో వారు సంస్కరణలు తేలేదు అన్నారు. అక్కడ వారు ఒక చట్టం చేయబోతున్నాం అన్నారు. కాని విచిత్రం ఏమిటంటే వారు ఇక్కడ వుండి, వీరు అటువైపు పోయారు. భూమిని సామాన్య మానవుడికి పంచే అవకాశం లేకుండా ఇల్లీగల్ బేనామీ ట్రాన్సాక్షన్స్ అన్నింటిని చట్టబద్ధం చేసి పద్ధతిలో బిల్లు తెస్తే దానికి మేము సవరణను ప్రతిపాదించాము. ఏమిటి అంటే స్టాండర్డ్ హోల్డింగ్‌లో 1/3 వుంటే మిగతాది తీయాలి అని చెప్పాము. ఎందుకంటే చేతులు మారినా సన్నకారు, చిన్నకారు రైతులకు ఎఫెక్టు కాకూడదని చెప్పాము. అయితే ఇద్దరూ కలిశారు, దానికి వ్యతిరేకంగా ఓటుచేశారు. కాబట్టి నేను చిత్తశుద్ధి లేదనే పెద్ద మాట చెపుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 1982లో పౌర సంబంధాల శాఖ డైరెక్టరు ప్రకటించారు సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక 8 లక్షల ఎకరాల భూమి పంచిపెట్టవచ్చని చెప్పారు ఈవేళ గ్రామీణ ప్రాంతాలలో కోట్లాది మంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ భూమిని మీరు బయటకు లాగి పంచిపెట్టినట్లయితే కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున ఇచ్చినా 4 లక్షల మందికి ఉపాధి చూపించవచ్చు. కాబట్టి ఆ పని చేస్తారా? అలాగే దేవాలయాల భూములు వున్నాయి. ఆ ప్రభుత్వం వున్నప్పుడు కూడా మేము విమర్శించాం. అవి కూడా పంచినట్లయితే మరో లక్షన్నర మందికి, అంటే మొత్తం 5, 6 లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చు. పోతే లోటు లోటు అన్నారు. గత ప్రభుత్వము వారి లోటు 1989–90 సెంట్రల్ బడ్జెట్‌లో రు.11,300 కోట్లు అయితే చివరికి దాన్ని రు 14,206 కోట్లు అయింది 1990–91 సంవత్సరానికి రు. 7 వేల కోట్లు చూపించారు అని యీ సందర్భంలో నేను చెప్పదలచుకున్నాను. కేంద్రప్రభుత్వంలో రాష్ట్రాలకు వాటా ఉంటుంది. దీన్ని ఎగగొట్టడానికి ఎన్ని మార్గాలు ఉన్నాయో, అన్ని మార్గాలు అవలంభించి ఎగగొట్టారు. 8వ ఫైనాన్సు కమీషన్

తన రిపోర్టు ఇవ్వడం ఒక సంవత్సరం ఆలస్యం చేసిందనే పేరుతో రాష్ట్రాలకు రావలసినటు వంటి వందలాది కోట్ల రూపాయలు ఎగగొట్టారు. ఇది వాస్తవమా? దాని ప్రభావం రాష్ట్రాలపై పడకుండా ఉంటుందా? లోటు బడ్జెట్ కాకుండా ఎట్లా ఉంటుందని అడుగు తున్నాను. అదేవిధంగా అతివృష్టి, అనావృష్టి వస్తే కేంద్రప్రభుత్వము గ్రాంట్లు ఇవ్వాలి గాని గత మూడు సంవత్సరాలనుంచి ఇవ్వడం లేదు. అతివృష్టి, అనావృష్టితో జరిగిన నష్టం రు. 2,500 కోట్లు అయిందని కేంద్రప్రభుత్వం కూడా అంగీకరించింది. ఈ రాష్ట్రానికి గ్రాంట్లు ఇవ్వకపోగా ప్రణాళికా ఖర్చులోని భాగమే కొంత కేటాయించి దీనికి కూడా లెక్కలు చెప్పాలి అన్నారు. ఈ లోటు బడ్జెట్ అనేది రాష్ట్రాలు దివాళా తీయడానికి అందులో కేవలం ముఖ్యంగా కాంగ్రెసేతర ప్రతిపక్షాలు ఉన్న రాష్ట్రాలు దివాళా తీయడానికి కక్షకట్టుకుని చేశారు. ఇది వాస్తవం కాదాయని అడుగుతున్నాను. గత కేంద్ర ప్రభుత్వం చేసిన పాపాలకు ఫలితమని అడుగుతున్నాను. నేను లెక్కలు కూడా ఇచ్చాను. ఈ రాష్ట్రానికి డబ్బులు రాకుండా ఉండడానికి ఏమి చేస్తున్నారంటే, రాష్ట్రాలకు ఆదాయం రాకుండా పన్నులన్నీ కేంద్రప్రభుత్వం విధించింది ఆనాడు. ఇది వాస్తవమైన విషయం. రాష్ట్రాల రెవిన్యూ లోటును పెంచడానికి తోడ్పడింది. రాష్ట్రాలను ఆర్థికంగా విషవలయంలోకి నెట్టారు. రాష్ట్రాలు బలంగా ఉంటేనే కేంద్రం బలంగా ఉంటుంది. ఈ పద్ధతిలో రాష్ట్రాల హక్కులను హరించింది. శాంతిభద్రతల గురించి ఒక్క మాట చెప్పుతాను.

(ఇంటరప్షన్)

శాంతిభద్రతల విషయంలో రాష్ట్రప్రభుత్వం ఒక్క మాట చెప్పలేదు. కాంగ్రె అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ కక్షతో ప్రతిపక్షాల మీద దాడి చేసింది. కాదు అంటే లెక్కలు ఇస్తాను విచారించండి? కాంగ్రె అధికారంలోకి వచ్చిన తరువాత 110 రోజులలో 32 కిడ్నాప్‌లు, 60 దోపిడీలు, 13 బస్సులను తగలపెట్టడం జరిగింది. ప్రతిరోజుకు ఒక రాజకీయ హత్య లెక్క వేసుకుంటే, ప్రతి రెండు రోజులకు ఒక దోపిడీ, మూడు రోజులకు ఒక కిడ్నాప్, ప్రతి వారానికి ఒక బస్సును తగలపెట్టడం జరిగింది. ఇవాళ తెలుగుదేశం, సి.పి.ఐ. సి.పి.ఎం. బి.జె.పి.లను లక్ష్యంగా పెట్టుకుని దాడులు చేస్తున్నారు. లెక్కలు ఇస్తాను. విచారించండని అడుగుతున్నాను. ఇంకా మిగతా శాంతిభద్రతల విషయం చూస్తే హైదరాబాదు పై భాగంలో ఉన్న పటాన్‌చెరువు దగ్గర ఒక ఫ్యాక్టరీ మీద 50 మంది మారణాయుధాలతో దాడిచేశారు. ఎక్కడ ఉన్నాయి శాంతిభద్రతలు అని అడుగుతున్నాను ఐదుగురిని చంపారు. 50 మందిని గాయపరిచారు. నక్సలైట్ల గురించి ఒక్క మాటకూడా చెప్పలేదు. కల్లోలిత ప్రాంతాలను తొలగించడం జరిగింది. మేము వ్యతిరేకమే దానికి, అంతవరకు ఉన్న చట్టాలు చాలు. రెండవ విషయం ఏమిటి అంటే, విచారణ లేకుండా జైళ్లలో నిర్బంధించడం. దీనికి కూడా మేము వ్యతిరేకమే. ఈ పరిస్థితులలో ఒక చర్య తీసుకున్నారు మాకు అభ్యంతరం లేదు. కానీ, ఒక విధాన ప్రకటన చేస్తామని అన్నారు. మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించింది అన్నారు. గౌరవసభ్యులు కొంతమంది ప్రసంగించారు. మేము నక్సలైట్ల వ్యక్తిగత హత్యలకు వ్యతిరేకం. ఇవాళ అనేక జిల్లాలలో శాంతిభద్రతలు ఉన్నాయా? మీ చేతిలో ఉందాయని అడుగుతున్నాను. మీరు పరిపాలన చేస్తున్నారా కొన్ని జిల్లాలలో అని అడుగుతున్నాను. మీ పోలీసుగాని, మీ రెవిన్యూగాని మీ చేతిలో లేదని చెప్పదలచుకున్నాను. ఇది వాస్తవమైన విషయం. అందుకని

ఇది ఏరకంగా కూడా ప్రోగ్రెసివ్ బడ్జెట్ కాదు. గత ప్రభుత్వం చేసిన కేటాయింపులకంటే తక్కువగా ఉన్నాయి. దీనికి కారణం, ఇప్పటిదాకా కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం అనుసరించినటువంటి తప్పుడు రాజకీయ విధానంవల్ల దేశం సంక్షోభంలో పడింది. నిర్మాణాత్మకంగా భూసంస్కరణలను అమలు పరుస్తామన్నారు. చిత్తశుద్ధి ఉందా అని అడుగుతున్నాను. కేటాయింపులు పెంచండి ఇరిగేషన్‌కు. ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు యీ బడ్జెట్‌లో కేటాయించాలని మనవి చేస్తున్నాను. యీ అవకాశం కలిగించినందుకు మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గౌరవనీయులైన రోశయ్యగారు 7 సంవత్సరాల తరువాత కాంగ్రెసు పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత బడ్జెట్‌ను రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టకముందు చాలా సందర్భాలలో రాష్ట్ర ఆర్థికపరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, దివాళా తీసిందని చాలా సందర్భాలలో చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఒకదశలో మేము అనుకున్నాము రోశయ్యగారు అసలు బడ్జెట్ ప్రతిపాదించకుండానే వెళ్ళిపోతారేమోననే భయం కూడా ఉండింది. తరువాత వారు ఏదో ఒక బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కాంగ్రెసుపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వారిలో ఒక దురభిప్రాయం ఏర్పడింది. అది ఏమిటంటే - గత 7 సంవత్సరాలుగా తెలుగుదేశం ప్రభుత్వమును ఒక విదేశీయులకు చెందినపార్టీ తమ ప్రభుత్వాన్ని నడిపినట్లుగా దానిపైన కాంగ్రెసు పార్టీ దండయాత్ర చేసి విజయాన్ని సాధించినట్లు, యీ ఆంధ్రరాష్ట్రం యొక్క పరిపాలనను అస్తవ్యస్తంగా చేసినట్లుగా భావించారు. కాబట్టి, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో వారు చేసినటువంటి విధానాలుగాని, వారు తీసుకున్న కార్యక్రమాలను అన్నిటినీ సమూలంగా తీసేసి సరికొత్త కార్యక్రమాలు చేస్తామనే దృక్పథంతో ప్రకటనలు చేశారు. ఆ చర్యలు తీసుకుంటున్నారు. ఇది అప్రజాస్వామిక పద్ధతి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారుతాయి. ఇటలీదేశంలో దాదాపు 50 ప్రభుత్వాలవరకు మారాయి. ఒక ప్రభుత్వం మారినప్పుడు, గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నింటినీ ప్రజాసంక్షేమం దృష్ట్యా నూతన ప్రభుత్వం చేపట్టడం జరుగుతుంది. అంతే తప్ప గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను రద్దుపరచడం అనే సాంప్రదాయం మంచిది కాదని మీద్వారా మనవి చేస్తున్నాను. నూతన ప్రభుత్వం వచ్చినతరువాత గవర్నర్‌గారి ప్రసంగంలో కానివ్వండి. ఇతర సందర్భాలలో కూడా, ఈ రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధికి ఎటువంటి ప్రణాళికా విధానం, ఎటువంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందనేది ఒక్క మాట కూడా యింతవరకు చెప్పలేదు. రాష్ట్రం దివాలా తీసింది. దివాలా తీసింది అంటూ ఈనాడు రోశయ్యగారు ఆ రాష్ట్రానికి ఒక దిశ అంటూ లేకుండా, దివాలాకోరు బడ్జెటును ఈ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టారు. దానితోబాటుగా గత ప్రభుత్వం చేపట్టినటువంటి కొన్ని కార్యక్రమాలు, ఉదాహరణకు రెండు రూపాయలకు కిలో బియ్యం, మాండలిక వ్యవస్థ, గౌతమ బుద్ధుని విగ్రహ ప్రతిష్ఠాపన వంటి కొన్ని కార్యక్రమాలను రద్దు చేయాలనే భావన వారి హృదయంలో ఉంది. రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ విధానాలను ఆపాలనీ, బుద్ధవిగ్రహ ప్రతిష్ఠాపన జరుగకూడదనీ, జరిగినట్లయితే యావత్ ప్రపంచంలో శ్రీ యన్.టి.రామారావుగారికి కీర్తి వస్తుందని, అదే విధంగా మాండలిక వ్యవస్థను తిరోగమింప చేయాలనీ, ఈ విధమైనటువంటి ఆలోచనలు వారికి వచ్చాయి. కానీ

ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం వల్ల నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టలేక పోతామనే భావం కొంతమందికి వుండవచ్చు. రెండు రూపాయలకు కిలో బియ్యం, ఇతర అనుత్పాదక కార్యక్రమాలవల్ల కోట్లకొలది రూపాయలు ఖర్చవుతున్నాయనే బాధ వుండవచ్చు. నేను కూడా ఎన్నో సందర్భాలలో చెప్పాను నాకూ బాధవుంది. కానీ సమాజంలో అట్టడుగున వున్నవారికోసం, కాంగ్రెస్‌పార్టీ పరిపాలన తరువాత, ప్రథమంగా ఈ రాష్ట్రంలో ఈ సంక్షేమ కార్యక్రమాలను పెట్టడం జరిగింది. తద్వారా బడుగు వర్గాల ప్రజలు ఎంతో హర్షం ప్రకటించారు. వారికొరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో చెప్పినటువంటి విషయాలను ఎలాగూ చేసేది లేదు. వాళ్ళకు చేసే ఆలోచన కూడా లేదు. వారి ఎన్నికల ప్రణాళికలో కూడా సమాజానికి సంబంధించని విషయాలెన్నో పెట్టారు. ఇక వీరికి మిగిలింది కిలో రెండు రూపాయలకు బియ్యం, మిగతా వాటి మీద ఎటాక్ చేయడం.

ఒక గౌరవసభ్యుడు:- మీరు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూశారా?

(ఇంటరప్షన్స్)

మీకు ప్రజలు మేనిఫెస్టో చూసే అధికారం యిచ్చారు. మేనిఫెస్టో చూసే తిరుగులేని అధికారం యిచ్చారు. ఇక పిరికితనం ఎందుకూ అని అడుగుతున్నాను. ధైర్యంగా రెండు రూపాయలకు కిలోబియ్యం పథకాన్ని తీసివేయండి. ఆర్థిక పరిస్థితి బాగా లేదు. దివాలా తీసిందని మీరు అంటున్నారు. దివాలా అంటే ఏ విధంగా దివాలా తీసింది?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇంటరప్ట్ చేస్తున్నందుకు క్షమించాలి. మా మనసులో ఏమి ఉందో, దాన్ని ధైర్యంగా వ్రాశాము. ఇప్పుడదంతా చెప్పి రెచ్చగొట్ట దలచుకోలేదు. వారు ధైర్యస్థులు కదా. వారు ఏమి చెప్పారో, దానిమీద నిలబడేవారు కదా. వారి మనసులోని మాటను ధైర్యంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా ఈ యావత్ భారతదేశంలో, స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి వున్న కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీసి, చెప్పిన ప్రకారం రైతులను క్రొత్త ప్రభుత్వం (కేంద్రంలో) ఋణ విముక్తులను చేసింది. కేంద్ర ప్రభుత్వం అన్న మాటకు, ఛాలెంజ్‌కు కట్టుబడింది.

Sri D.K. Samarasimha Reddy:- Sir, probably he has not read the Budget properly. If he reads the Budget, he will find what riders are there. If you just look at that, it is totally non-est, It is full of absurdities. Take the realities as they are.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు చెప్పేది ఏదో స్పష్టంగా చెప్పండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- కేంద్ర బడ్జెటును గురించి కూడా ఇక్కడ చర్చించే అవకాశం తమరు కలిగిస్తారా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– తమ ప్రక్కన కూర్చున్న సభ్యుడు లేవనెత్తిన దానికి నేను చెప్పాను· ఐ యాం థాంక్‌ఫుల్ టు నర్సిరెడ్డి· ఏక సభ్యుడు కదా· వారిని వారే సమర్థించుకోవాలి· ఏమి చేస్తాము? నాకు అభ్యంతరం లేదు· ఆయన ప్రక్కన కూర్చున్న వారు సమస్య లేవనెత్తిన దానికి సమాధానం చెప్పాను· నా అంతట నేను లేవదీయలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, వారు పొరబడుతున్నారు· నేను ఒక్కడినే కాని భారతదేశాన్ని పరిపాలిస్తున్నాను· ఒక్కడినే అయినా నా పరిపాలనలో వున్నారు· మరచిపోతే ఎలా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అంతా కలగూరగంప, అతుకుల బొంత·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అతుకుల బొంత, కలగూర గంప ఎవరో ప్రజలే నిర్ణయిస్తారు? సమరసింహారెడ్డిగారు కాదని మనవి చేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– సభను డిస్టర్బ్ చేసింది శాసనసభా వ్యవహారాల మంత్రిగారే·

(శ్రీ డి· శ్రీపాదరావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– తమ అనుమతితోనే, యింటరప్టు చేసినందుకు క్షమించవలసిందిగా కోరుతూ, మాట్లాడాను·

శ్రీ సిహెచ· విద్యాసాగరరావు:– సమరసింహారెడ్డిగారి షర్టుకూడా అతుకుల బొంతే అధ్యక్షా, గౌరవనీయులు, చెన్నారెడ్డిగారి పరిపాలనా దక్షతను నేను శంకించను· వారికి మంచి అడ్మినిస్ట్రేటర్‌గా ఈ రాష్ట్రంలో గౌరవం ఉంది· వారు తిరిగి పరిపాలనకు వచ్చిన తరువాత, ఇంతకుముందు నేను చెప్పినట్లుగా, గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టి నటువంటి సంక్షేమ కార్యక్రమాల కోత ఎత్తివేసే ఆలోచన వున్నట్లుగా కనబడుతోంది· వారు మాట్లాడే సందర్భాల్లో కూడా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గత ముఖ్యమంత్రిగా వున్నటువంటి యన్·టి·రామారావును ఏ విధంగా సూటిపోటీ మాటలతో బాధించాలి అనే అంశంమీద వారు గవర్నర్‌గారి స్పీచ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడిన సందర్భంలో కానివ్వండి· వారు బయట ఎన్నో కార్యక్రమాల సందర్భంలో మాట్లాడేటప్పుడు కానివ్వండి· సూటిపోటీ మాటలతో వ్యక్తిగతంగా కించపరచే విధంగా మాట్లాడుతున్నారు· నాకు అభ్యంతరం లేదు· అది పర్సనల్ యిష్యూ· గతంలో యన్·టి·రామారావుగారి ఫొటోలు మండల ఆఫీసుల్లో పెట్టుకోవడం కానివ్వండి· మిగతా పోస్టర్స్ విషయంలో కానివ్వండి· వాటి విషయంలో చాలా విమర్శించారు· అప్పుడు ప్రతిపక్షంలో వున్న డాక్టర్ మైసూరారెడ్డిగారు, సమరసింహారెడ్డిగారు ప్రతిరోజూ యన్·టి·రామారావుగారి ఫొటోలు చంకన పెట్టుకొని, వాటి విషయం ప్రస్తావించేవారు· చెన్నారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌లో అధికారానికి వచ్చిన ఈ కొద్ది మాసాల్లోనే ఏ బహిరంగ సభలో ఏమి మాట్లాడినా ఫొటోస్
1·30 తీసి, పిక్చర్స్ తీసి మారుమూల గ్రామాలకు, మండల ఆఫీసులకు ఎందుకు పంపుతున్నారు?
ని· ఇందులో ఏం చెప్పేది ఉంది? పాలసీ క్రింద కోట్లాది రూపాయలు·····

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా,.....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- ఇట్లా వారు అడ్డం రావడం ఏం మర్యాద?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రజల సొమ్ముతో లక్షలాది కాఫీలను ప్రింట్ చేసి...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మేము ప్రజల సొమ్ముతో ఫొటోలను ఆఫీసులలో పెట్టమని చెప్పలేదు. ప్రజల సొమ్ముతో పచ్చ రంగు కొట్టుకోలేదు. బజాప్తాగా - వచ్చే సమాచారంకానీ ఉపన్యాసాలు కానీ మామూలుగా, వస్తున్న సంప్రదాయ ప్రకారం వచ్చేవే.

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ డి. శివరామరాజు, శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, ఇంకా కొందరు సభ్యులు లేచి అభ్యంతరం తెలిపారు)

డా. ఎస్. వేణుగోపాలాచారి:- మాకు ఇచ్చిన డైరీలలో కూడా ఉంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నన్ను ఎందుకు జాతక చక్రాలు చెప్పనిస్తారు? ఆయన (చంద్రబాబునాయుడు) మానుంచి వెళ్లినవారే.

(ఇంటరప్షన్స్)

జిల్లా సెలక్షన్ కమిటీలో తాము నడిపిన భాగోతాలు చెప్పాలా? జాతకచక్రం చూస్తే బయట పడుతుంది. *** ఉంటే బయట పడాలి.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ధైర్యం ఉంటే చెప్పమనండి. మగాడయితే, ధైర్యముంటే, దమ్ముంటే ఎంక్వయిరీ వేయమనండి. మాకూ తెలుసు....

(ఇంటరప్షన్స్)

(ప్రతిపక్ష సభ్యులనుంచి తీవ్ర అంతరాయం)

డా. ఎస్. వేణుగోపాలాచారి:- ** అనే మాట ఎక్స్‌పంజ్ చేయండి.

ఛైర్మన్:- ప్లీజ్ రెస్యూం యువర్ సీట్స్. కన్‌ఫ్యూజన్ ఉంది సబ్జెక్ట్.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రిగారు ** అని మాట్లాడడం సభ్యులను రెచ్చగొట్టే విధానం తప్ప మరొకటి కాదు. దయచేసి వారు ఆ మాటలు ఉపసంహరించుకోవాలి. అప్పుడే ఈ సభలో గల్లంతు లేకుండా ఉంటుంది. లేదా తమరు ఎక్స్‌పంజ్ చేయండి.

---

**Expunged as ordered by Chair.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- ** అనేది అన్‌పార్లమెంటరీ అని డిక్లేర్ అయితే ఎక్స్‌పంజ్ చేయండి. ఇది అన్ పార్లమెంటరీ కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధికారం ప్రజలు వారికి కట్టబెట్టారు. వారికి ** ఉంటే విచారణ జరిపి నేరస్థులను రుజువు చేయమనండి. అనాడయినా సరి వారన్నమాట ఉపసంహరించుకోమనండి. క్షమాపణ చెప్పమనండి. ఆయన బాధ్యతగల మంత్రి. ** అంటే ఎట్లా ఎలవ్ చేస్తారు?

ఛైర్మన్:- ఐ విల్ గో త్రూ ది రికార్డ్స్.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆయనకి ధైర్యం ఉంటే, **, ** ఉంటే ఎంక్వయిరీ వేసి ప్రూవ్ చేయమనండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఆయనకి ధైర్యముంటే, ** ఆయన చేసిన భాగోతానికి అనాడు ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డిగారు.....

(ఇంటరప్షన్స్)

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయన చేసిన అవినీతి కుంభకోణానికి తొలగించారో లేదో చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వాళ్ల నాయకుడు చేసినదేమిటో, తులాభారాల సంగతి........

(ఇంటరప్షన్స్)

సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ రోజు వారినుండి మేము నీతులు వినాలా? 'అవసరమయితే మా మామ మీద కూడా పోటీ చేస్తాను' అన్న పెద్దమనిషి. 'మా మామ అవినీతిపరుడు, ఆయన మీద కూడా పోటీ చేస్తాను' అని చెప్పిన మాట ధైర్యముంటే ఒప్పుకోమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధికారం ఆయన చేతిలో ఉంది. ధైర్యం ఉంటే సాహసముంటే కమిటీ వేయమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సారాయి వ్యాపారం చేసే వ్యక్తి... మాకు చెప్పడం ఏమిటి?

(అధికార, ప్రతిపక్ష సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

గట్టి లేవు. ఈ గవర్నమెంటు వారికిది, ఏం మాట్లాడతారు?

** Expunged as ordered by the Chair.

డా॥ ఎస్. వేణుగోపాలాచారి:- ** అనే మాట ఎక్స్‌పంజ్ చేయండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- **.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇది కూడా ఎలవ్ చేస్తారా?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- ఎంక్వయిరీ చేయించమనండి.

ఛైర్మన్:- విద్యాసాగర్‌రావుగారూ, మీరు కంప్లీట్ చేయండి లేదా నేను అడ్జర్న్ చేస్తాను.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- 'అవినీతిపరులు మాట్లాడకండి' 'మీ నాయకుడు బోగస్' ఏం మాట్లాడతారు?'

(ఇంటరప్షన్స్)

డా॥ ఎస్. వేణుగోపాలాచారి:- ** అనేది రికార్డునుంచి తొలగించాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- హౌస్‌ని మీరు ఆర్డర్‌లో పెడితేనే నేను మాట్లాడతాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, విద్యాసాగరరావుగారు తమ ఉపన్యాసాన్ని కొనసాగించాలంటే, సమరసింహారెడ్డిగారు మాట్లాడినవీ, ఇరుప్రక్కల మాట్లాడినవి అన్నీ ఎక్స్‌పంజ్ చేస్తేతప్ప సభ సక్రమంగా నడవదు. 1.4 మ.

ఛైర్మన్:- రికార్డు తెప్పించుకొని అవసరం అయితే పరిశీలన చేయడం జరుగుతుంది. In the meantime, I will go through the records and take a decision.

Sri N. Yethiraja Rao:- But in the meantime everything will go to press.

Chairman:- No. Nothing should go to the Press.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారిని కానీ ఎవరిని కానీ నేను అనాలని అనడం లేదు. రాష్ట్ర ఆర్థికపరిస్థితి దివాళా తీసిందీ అన్నటు వంటి అంశం గౌరవమంత్రి రోశయ్యగారు కానీ, ముఖ్యమంత్రిగారు కానీ ఎన్నో సందర్భాలలో చెప్పారు. ఒకవైపు అలా అంటూనే - గతంలో ఎన్.టి.రామారావుగారు సమాచార పౌర సంబంధ శాఖకు చెందిన డబ్బు లక్షలాది, కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారూ, వారి ఫోటో మారుమూల గ్రామ పంచాయతీలలో ఎన్నో సందర్భాలలో

** Expunged as ordered by Chair.

పెట్టడం జరిగిందే అన్నారు కాబట్టి నేను ఒకటి అడుగుతున్నాను దివాళా తీసిందే అన్న పద్ధతిలో కనీస మర్యాదను పాటించకుండా సమరసింహారెడ్డిగారు మాట్లాడుతూ ఈ పుస్తకం పబ్లికేషన్ గురించి మాకేమీ సంబంధం లేదూ అనడం జరిగింది ఈ ప్రచురణ కూడా డైరెక్టర్, సమాచార పౌర సంబంధశాఖ, హైదరాబాదు వారిదే. ఈ ప్రతులు ఎన్నో లక్షలు, కోట్లు కొట్టించి, ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించినారు. దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థను ఇంత చిన్నాభిన్నం చేయడానికి అధికారం ఎవరిచ్చారు? అంత ధైర్యం ఎక్కడిది? ఆయన ఫోటో వేయించుకొన్నారని ఎన్నోసార్లు అన్నారు. ఇప్పుడు అంత అవసరం ఏమి వచ్చింది? అంత చరిత్రాత్మకమయిన ఫిలాసఫీ ఉన్నదా ఈ పుస్తకాలలో? ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు చాలా చక్కగా మాట్లాడతారు ఎన్నో విషయాలూ చెప్పనూ వచ్చు అది వేరే విషయం. కానీ వారు మాట్లాడిన ప్రతి మాటా, ఏది ఎక్కడ మాట్లాడినా, ఎప్పుడెప్పుడు మాట్లాడినా అవన్నీ కూడా పుస్తక రూపంలో ప్రింట్ చేయించి మండలాలకు పంపుతున్నారు. అంతేకాదు – చాలా బాధాకరమయిన విషయం ఏమంటే – మా లెజిస్లేటర్లకు డైరీలు ఇస్తున్నారు. దానిమీద మా పేర్లు కొట్టించి ఇస్తున్నారు. అందులో ఏ మహాత్మాగాంధీ గారి ఫోటోనో ఉండాలి కానీ చెన్నారెడ్డిగారి ఫోటోతో ఇవ్వడం ఏమిటి? ఇదేమి సంప్రదాయం? మీరు మర్చిపోయారా అవన్నీ? ఒక్కసారి మీ నియంతృత్వ పోకడలను గుర్తు చేస్తున్నాను. అది క్షేమం కాదని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

రైతులకు ఇచ్చే పాసు పుస్తకాలు తయారయ్యాయి. వారికి ఇవ్వడం జరిగింది. అయితే ఆ పుస్తకాల మీద గతంలో ముఖ్యమంత్రిగారి ఫోటో ఉన్నదన్న కారణం చేత ఆ పుస్తకాలు వెనుకకు తెప్పించుకొని ఆ ఫోటోలే చింపివేసి, మళ్ళీ చెన్నారెడ్డిగారి ఫోటో పెట్టి పంపిస్తున్నారు. ఇదేమి అవసరం. రైతు ఫోటో పెట్టండి. మీకు ఎందుకు ఆ ఉత్సాహం? దీనితోబాటు మిగతావారి ఆలోచనలన్నీ కూడా పుస్తకాలలో చెప్పిన మాటలలో కానివ్వండి, చెన్నారెడ్డిగారు ఎన్నో సందర్భాలలో వచ్చిన విషయాలతో కానీ కొత్త మాటలు ఏమీ కనపడడం లేదు. దానికి ప్రాధాన్యత ఏముంది? రాముడు, లక్ష్మణుడు అన్నదమ్ములు అని చెప్పడానికి ఇంత పుస్తకాలు ఎందుకు? చిన్న చిన్న భాషలో, చిలిపి భాషలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇన్ని లక్షల రూపాయలు వెచ్చించారు దీనికి బాధ్యత ప్రభుత్వమే వహించాలి.

వారు చెప్పినటువంటి ప్రసంగాలలో – ఒకవైపు కేంద్ర ప్రభుత్వం బడ్జెటు రూపొందించక ముందే, బడ్జెటు ప్రెజెంటేషన్ చేయకముందే, రైతులను రుణభారం నుంచి విముక్తి చేయమని ప్రకటన చేయడం అందరికీ తెలుసు. ఆంధ్రరాష్ట్రంలో ఈనాడు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వాడూ తలలు వంచుకోవలసిన బాధ్యత ఏర్పడింది ఈ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఆకలి చావులూ, రుణాల బాధలు భరించలేక – కరీంనగర్‌లో సత్యనారాయణగారి వంటి వారే కాక – ఎంతోమంది ప్రతి రైతులు ఎన్నో చోట్ల ఆత్మ హత్యలు చేసుకొన్నారు. ఆ రుణభారం నుంచి విముక్తి కలిగించే చట్టాలు ఎన్నో ఉన్నాయి. శ్రీమతి ఇందిరాగాంధీగారు ఉన్నప్పుడు తీసిన చట్టాలను కూడా మీరు మర్చిపోయారు. అవన్నీ మర్చిపోయి రైతుల రుణాల మాఫీకి, వారి నమ్మకాన్ని నిలుపుకోవడానికి మేము చట్టాన్ని తెస్తామూ అన్న, మాఫీ చేస్తాము అన్న ఒక్క అంశం ఇందులో చెప్పలేము. మిగతా

విషయాలన్నీ కూడా ఏదో ఆలోచనలో మళ్ళీ పునరుద్ధరిస్తామని చెప్పి తిరోగమన పద్ధతి చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొన్ని రాష్ట్రాల్లో వారి ఎన్నికల మ్యానిఫెస్టోలో – చావుదెబ్బ తినకముందు వాళ్ళ ఎనౌన్సు చేసారు మేము గెలిస్తే రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించారు. రుణాలు మాఫీ చేస్తామన్నారు అవన్నీ కూడా గుర్తుచేసుకొని తిరిగి ఆలోచన చేసుకోండి 7 సంవత్సరాల తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత ఇది మీ తొలి బడ్జెటు. కాస్త ప్రభుత్వానికి కష్టంగానే ఉంటుంది. అదీకాక 8వ పంచవర్ష ప్రణాళిక రూపుదిద్దు కొంటోంది. 8వ పంచవర్ష ప్రణాళికలో కూడా ఇదే మొదటి బడ్జెటు. కాబట్టి దీని రూపకల్పన చాలా కష్టంతో కుదుకొన్నదని మంత్రి రోశయ్యగారు సెలవిచ్చారు. ఎందుకంటే 8వ పంచవర్ష ప్రణాళిక పూర్తి కానంతవరకూ, కేంద్రం నుంచి మన రాష్ట్రానికి సంక్రమించే వనరులు కానీ, మిగతా ఆర్థిక సహాయం కానీ ఏ విధంగా ఉంటుందన్నది– 8వ పంచవర్ష ప్రణాళిక తరువాత దానికి అనుగుణంగా మనం కొన్ని కార్యక్రమాలు మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఈ బడ్జెటు తయారుచేయడంలో కానీ, బడ్జెటు ప్రజెంటు చేయడంలో కానీ ఖచ్చితంగా కష్టమే ఎవరికయినా. అది నేను కూడా ఒప్పుకొంటాను. నిన్న వెంకట్రావుగారు, మిగతా సభ్యులు మాట్లాడుతూ సెంట్రల్ బడ్జెటు గురించి రిఫర్ చేసారు. ఖచ్చితంగా రిఫర్ చేయవలసిందే. మన బడ్జెటు రూపు రేఖలు మారే అవకాశం ఉంటుంది. కాబట్టి బడ్జెటు తయారు చేయడంలో కష్టం అవుతుందని నేను కూడా భావిస్తున్నాను. అయితే 1990–91 ఆర్థిక సంవత్సరానికి రు. 196.56 కోట్ల లోటు చూపించారు. ప్రణాళికా పెట్టుబడిని 1400 కోట్లనుంచి 1251 కోట్లకు తగ్గించారు. తగ్గించకుండా ఉంటే ఖచ్చితంగా ప్రజలకు నమ్మకం. హుందాతనం ఉండేది బడ్జెటు లోటు పూడ్చడానికి ఎటువంటి కన్స్ట్రక్టివ్ కార్యక్రమాలు తీసుకోబోతోంది ఈ ప్రభుత్వం అన్న అంశం కూడా ఈ బడ్జెటులో చెప్పారు. కేంద్ర సహాయం మీద, తరువాత మార్కెటు రుణాల మీద బయటపడతామని చెప్పారు. స్పష్టమయిన అంశం [illegible] కానీ గౌరవనీయ రోశయ్యగారు ఈ బడ్జెటు తరువాత పన్నులు విధించక తప్పదు. [illegible] తప్పక విధిస్తారు. రెవిన్యూ వ్యయం క్రింద అభివృద్ధి, అభివృద్ధేతర పనులకు ఖర్చు వివరాల అంచనాలలో గత తెలుగుదేశం పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి పెద్ద తేడా కనిపించడం లేదు అది సహజం. 1989–90వ సంవత్సరంకు సవరించిన అంచనాల ప్రకారం అభివృద్ధి[illegible] పెట్టిన ఖర్చు గత ప్రభుత్వం 69.61 శాతం కాగా వచ్చే సంవత్సరం 1990–91వ సంవత్సరానికి గౌరవనీయులైన రోశయ్యగారు ప్రతిపాదించిన బడ్జెట్ దాదాపు అంతే వున్నది ఏమీ బేధం లేదు. అభివృద్ధేతర కార్యక్రమాల వ్యయం 1989–90వ సంవత్సరంలో 30.39 శాతంవుంటే 1990–91వ సంవత్సరం బడ్జెట్ అంచనాల ప్రకారం 30.53 శాతం వుంది. కాని విద్యుచ్ఛక్తి రంగానికి 1990–91 సంవత్సరంకు పెట్టుబడిని రు. 436కో[illegible] పెంచడం చాలా హర్షించదగ్గ విషయమని మనవిచేస్తున్నాను 1983వ సంవత్సరం తెలుగుదేశ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పవర్ మరియు ఇరిగేషన్ సెక్టార్ మీద చాలా నిర్లక్ష్యం చేసినారు కాబట్టి ఆర్థిక పరిస్థితి అధ్వాన్నం అగుటకు కూడ కారణభూతం అయింది కొంతవరకు. ప్రయారిటీ పిగ్జేషన్లో రోశయ్యగారు చాలా సమర్థ వంతంగా కేటాయింపులు చేసుకొన్నారు. దీనినిబట్టి కేవలం ఈ బడ్జెట్లో రోశయ్యగారు హీరోగా, మిగతా మంత్రులు జీరోగా మారిపోయారు. తెలంగాణాలో కావలసిన 400 కె.వి సబ్స్టేషన్ గురించిన ప్రతిపాదన కానీ, మిగతా ఎన్నో కార్యక్రమాల గురించి గాని బడ్జెట్లో

చెప్పలేదు. విద్యుత్, ఇరిగేషన్ రంగాలమీద గత ప్రభుత్వం కేటాయింపులు చేయలేదనే అంశం మీద సాధారణంగా విమర్శించడం జరుగుతుంది. కానీ నేను ఈ ప్రభుత్వానికి మనవి చేసేది తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ ఎన్.టి. రామారావుగారిని ఖచ్చితంగా అభినందించవలసిన అవసరం ఒక అంశం మీద ఉన్నది. తెలుగుదేశం సభ్యులు చెప్పలేదు. ఇ ఇ.సి. క్రింద – వారికి కూడా తెలుసు. గత 40 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను ఈ తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంగతి అందరికి తెలుసు. కరీంనగర్‌లో కూడా కొన్ని స్కీమ్స్‌వున్నాయి. 55 స్కీమ్స్‌కు యూరో ఎకనామిక్ కమ్యూనిటీ వాళ్ళు ప్రపంచ బ్యాంక్ సహాయంతో కొన్ని కోట్ల రూపాయలు ఇస్తాము. భారతదేశంలో ఏ రాష్ట్రం అయినా ముందుకు వచ్చి తీసుకోడానికి సిద్ధంగా ఉన్నధా అంటే తమిళనాడు ప్రభుత్వం. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ముందుకు రాలేదు. ఆంధ్రప్రదేశ్ అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం ముందుకు వచ్చి వాళ్ళ కేటాయింపులు చేసిన 55 స్కీములు గ్రౌండ్ చేయుటకు సిద్ధంగా వుండగా అందులో దాదాపు 13 స్కీములు పూర్తి అయినాయి. ఆ 13 మైనర్ ఇరిగేషన్ స్కీముల క్రింద వేలాది ఎకరాలు సాగులోకి వచ్చినాయి. ఈ 40 సంవత్సరాలలో లేని వింత అది. ఒకసారి వారు ఆలోచించుకోవాలి నిష్పక్షపాతంగా విమర్శించాలి. ఇరిగేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా చేసినందుకు వారు ఖచ్చితంగా అభినందనలు చెప్పాలి. ఇలాంటి కార్యక్రమాలను ఈ ప్రభుత్వం కూడా తీసుకోవాలి అని మనవి చేస్తున్నాను. కాంప్రహెన్సివ్ వాటర్ సప్లయి స్కీమ్స్ కేంద్రప్రభుత్వం దగ్గర వున్నాయి. ఆ స్కీమ్స్ వున్నాయో, లేదో మన అధికారులు తయారుచేసి చెప్పరు. అధికారులు చెప్పేవరకు మనకు తెలియదు. ఈ కాంప్రహెన్సివ్ వాటర్ సప్లయి స్కీమ్స్ ద్వారా ఎన్నో మారుమూల గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించడం కోసం ప్రణాళిక రచన చేయబడ్డది. ఈ స్కీమ్స్ అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం దగ్గర వున్నవి కాబట్టి వీటిని విడచిపెట్టకుండా ఖచ్చితంగా కేంద్రం నుంచి తీసుకువచ్చి అమలుచేయాలని మనవి చేస్తున్నాను గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ 55 స్కీమ్స్‌లను ప్రపంచ బ్యాంక్ సహాయంతో మనం పూర్తిచేసుకొంటున్నాము. దీనికి ఇప్పుడు దాదాపు 36 కోట్ల రూపాయలు కావలసిన అవసరం వున్నది. ముఖ్యంగా బడ్జెట్ కేటాయింపులలో లేదు. అసలు మరచిపోయినారు ఈ 55 స్కీములలో కొన్ని అయిపోయాయి. వాటిక్రింద వందలాది, వేలాది ఎకరాలు సాగులోకి వస్తాయనే ఆలోచన ప్రభుత్వానికి లేదా? ఆలోచన లేదే. అదే ఆలోచన తెలుగుదేశం అనే విదేశీయులు పరిపాలించినారనే భావన వారి బుర్రలో వుంది కాబట్టి వారు హృదయపూర్వకంగా ఆలోచన చేయడం లేదని మనవిచేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు రు. 34 కోట్లు బడ్జెట్‌లో ఖచ్చితంగా మంజూరు చేయాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఉత్పత్తి కొరకు బడ్జెట్‌లో 25 కోట్ల రూపాయలు కేటాయించారు. 29 లక్షల మంది నిరుద్యోగులు వున్నారని వారే అన్నారు ఇది ఒక ఉత్పత్తి చర్యగా వారు భావిస్తున్నారు. న్యాయానికి చర్చించడానికి బడ్జెట్‌లో ఏమీ లేదు. ఈ రు. 25 కోట్లు ఇస్తే ఎలా సరిపోతుంది? నేను లెక్కలలో ఆరితేరిన వాడినే. నేను డివైడ్ చేస్తే మనిషికి రు.89-28 పైసలు వస్తాయి. అది ఎక్కడికి వస్తుంది ఏ కార్యక్రమం–చేయదలచు కొన్నరు? ఏమయినా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెడతామనుకొన్నారా? లేక ఉపాధి కల్పనా కార్యక్రమాలు చేస్తామని అనుకొన్నారా? బడ్జెట్‌లో ఈ 25 కోట్ల రూపాయలు కేటాయించినప్పుడు గ్రామీణ ఉపాధికల్పనా కార్యక్రమాలు తీసుకువస్తాయనే ధైర్యంగా చెప్పేవారు. వారికి తెలుసు గతంలో మేము ప్రయివేట్ టిల్ ఇంట్రడ్యూస్ చేశాము, రూరల్

ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమును తీసుకురండి. ఈనాడు కోటిమంది రైతు కూలీలు రాష్ట్రంలో ఉన్నారు. వారు లేబర్ డిపార్టుమెంట్‌కు వెళ్లి చూస్తే దాదాపు 98 లక్షలమంది వున్నారు ఒక కోటి మంది రైతు కూలీలకు వారి శ్రమను ఉపయోగించుకోడానికి అనుగుణంగా వారు ఏమిపని చూపుతున్నారు? కోటిమంది గురించి ఆలోచన లేదే? 28 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. వారికి ఏదో చేస్తామనే ఆలోచన లేదు. ఏమయినా చేస్తామని చెప్పరు ఇది సమంజసం కాదని మనవిచేస్తున్నాను. గతములో విద్యుచ్ఛక్తి కొరత వల్లగాని, పారిశ్రామిక ఉత్పత్తి తగ్గడం వల్లగాని, పంటల దిగుబడి తగ్గడం వల్ల గానీ, ధరలు పెరగడం వల్ల గాని ఆర్థిక పరిస్థితి కొంత దెబ్బతిన్న మాట వాస్తవము కాని 1988-89వ సంవత్సరములో మాత్రము పంట దిగుబడి అంచనాలకు మించి ఫలితాలు రావడము కారణంగా రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం 17.4 శాతానికి వచ్చింది. ఇది ఎందుకు చెబుతున్నానంటే, తెలుగుదేశము ప్రభుత్వము అధికారము కోల్పోయిన తరువాత వారినుండి కాంగ్రెస పార్టీకి సంక్రమించింది ఏమిటి అనే అంశం వచ్చినప్పుడు that is 2·
the main subject-matter. కాబట్టి తలసరి ఆదాయం 17.4 శాతానికి వచ్చింది మ·
అలాగే తెలుగుదేశం పాలన చివరి సంవత్సరములో రెవిన్యూ పద్దులో చూపించిన లోటు సంవత్సరాంతానికి తగ్గిపోయింది. ఉదాహరణకు 88-89 సంవత్సరము రెవిన్యూ పద్దులో మొదట్లో అంచనా వేసిన 71.70 కోట్ల లోటు వాస్తవానికి 33.30 కోట్ల మిగులుగా మారిపోయింది. 71.70కోట్ల లోటు వస్తుందనుకుంటే వాస్తవానికి మిగులుగా మారి పోయింది. అదేవిధంగా 89-90లో 146 కోట్ల రివిన్యూ లోటు వుంటుందన్నప్పుడు, అంచనాలు వేసి చివరకు 357 కోట్లు వుంటుందని అంచనాలను సవరించడం జరిగింది కాని ప్రణాళికా వ్యయం తగ్గించడం వల్ల కాని మిగతా యింప్రూవ్‌మెంటు చర్యలవల్ల గాని మొత్తం బడ్జెటు లోటు మొదట వూహించిన 184.42 కోట్ల బదులు 103 23 కోట్లు వుంటుందని గౌరవనీయ రోశయ్యగారు అంచనా వేశారు మరి మీ వైట్ పేపరు సంగతి ఏమిటి? మీరే చెబుతున్నారు లోటు తగ్గిపోయిందని, మీ బడ్జెటు పుస్తకములో వ్రాస్తున్నారు తెలుగుదేశము ప్రభుత్వము బాధ్యతారహితంగా కొన్ని కార్యక్రమాలు వేయడం వల్ల ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థమైపోయింది, దివాళా తీసిందని చెప్పి ఒక వైట్ పేపరును మీరు తీశారు దాని అర్థం ఏమిటి? వైట్ పేపర్‌లో 184.42 ఫిగరు యిస్తూ, తెలుగుదేశము పార్టీ ఎన్నికల ప్రణాళికా సమయములో కొన్ని వాగ్దానాలు చేసింది. దానివల్ల 300 కోట్ల భారం యీ ప్రభుత్వం మీద పడింది మొత్తం కలుపుకుంటే 500 కోట్లు రావచ్చని అన్నారు. ఇప్పుడు కూడా ఆ 300 కోట్ల విషయము రోశయ్యగారు చెప్పలేదు. మీకు ఒకటి మనవి చేస్తున్నాను. ఒక రాష్ట్రాన్ని రాజకీయంగా దివాళా తీయించాలనుకుంటే కేవలము ఎన్ టి.రామారావుగారు, రోశయ్యగారు తలచుకుంటే కాదు. కేవలం వారిద్దరి వ్యక్తులతో రాష్ట్ర ప్రజల యొక్క ఆర్థిక వ్యవస్థ, సామాజిక, సాంఘిక వ్యవస్థ ముడిపడి లేదు. వారు దివాళాతీయిస్తామన్నా మీరు తీసింది అన్నా అది వాస్తవం కాదని మనవి చేస్తున్నాను. సెక్రటేరియట్‌లో అధికారులు యిచ్చినటువంటి అంచనాలనుబట్టి ఫిగర్సునుబట్టి మీరు తయారు చేసుకున్నారు. ఎంతోమంది స్థానికులు, రైతులు ఉద్యోగస్థులు, వారి కార్యక్రమాలు చేసుకుంటున్నారు. వారు ఉత్పత్తి చేస్తున్నారు నిష్పక్షపాతంగా మీరు ఎరువులు, మందులు యివ్వకపోయినా, కరంటు ఇవ్వకపోయినా, అప్పులు యివ్వక పోయినా వ్యవసాయ కార్మికులు, రైతులు తమ శ్రమను పెట్టుబడిగా పెట్టి రాత్రింబగళ్లు పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధిపరుస్తున్నారు కాబట్టి, మీరు దివాళాకోరు బడ్జెటును

ప్రవేశపెట్టి రాష్ట్ర ఆర్థికపరిస్థితి దావాళా తీసింది అంటారేమిటి? గ్రామాల్లో దివాళా తీశారంటే ఆ యింటికి ఎవరు కూడ పిల్లను యివ్వరు. రోశయ్యగారికి అవసరము లేక పోవచ్చు. మన రాష్ట్ర రాజకీయానికి సంబంధించి ఒకసారి దివాళా తీసిందని కేంద్రానికి, మిగతా రాష్ట్రాలకు ప్రాజక్టు వేస్తే మనకు వచ్చే వనరులు పోతాయి మన రీసోర్సెస్‌ను మొబిలైజ్ చేసుకునే పరిస్థితి లేకుండా పోతుంది. కేవలము గత ప్రభుత్వము మీద దుమ్ము పోయడానికి మీరు అవాస్తవాలను ప్రకటించకండి. ఈ రాష్ట్రములో వైట్ పేపరు ప్రకటించి తప్పుడు పద్ధతిన అందరిని డిసీవ్ చేశారు. అంతేగాదు, ఆ వైట్ పేపరు మీద చర్చ కావాలనే, క్లారిఫికేషన్సు కావాలని మా రవీంద్రనాథ రెడ్డిగారు అడిగారు. మీరు వైట్ పేపరులో 300 కోట్లు అని చెప్పారు. దాని వివరణ యివ్వండి అప్పటి ముఖ్యమంత్రి రామారావు గారు ఆ 300 కోట్లను గండిపేట మీద పెట్టాడా, విశ్వామిత్ర సినిమా మీద పెట్టాడా చెప్పండి. చెప్పలేదు ఇప్పటికీ చెప్పలేదు. బాధ్యత గల మంత్రిగారు, 300 కోట్లు ఖర్చు పెట్టారని అనవచ్చా? అటువంటి ప్రకటనలవల్ల అనుకోని విచిత్ర పరిస్థితిని అప్పుడు కల్పించి ఆ పార్టీ మీదదుమ్ము పోసి, తిరిగి బడ్జెటులో వాస్తవాలు చెబుతున్నారు ఏమీ కాలేదని. తెలుగుదేశము ప్రభుత్వము వల్ల ఎలాంటి దివాళాకోరుతనం సంక్రమించలేదని మీరే స్పష్టంగా చెబుతున్నారని మనవి చేస్తున్నాను.

పోతే ఎలక్ట్రిసిటీకి సంబంధించి మొదటనే మంత్రిగారిని అభినందించాను. మన రాష్ట్రంలో రోశయ్యగారు ఎంత బడ్జెటును అయితే కేటాయించారో అది ఖర్చు కావాలి. అది ఖర్చుఅయితే తప్ప మిగతా కార్యక్రమాలు చేయలేము. ఎలక్ట్రిసిటీని జనరేట్ చేసే భారం, బాధ్యత కేవలము రోశయ్యగారి మీదనే లేదు. అందరి మీద బాధ్యత ఉంది. ముఖ్యంగా ట్రాన్స్‌మిషన్ లైన్స్ మధ్యప్రదేశ్ నుండి, తమిళనాడు నుండి చూచుకున్నా - మన రాష్ట్రంలో మనకు ఎప్పుడైనా కరంటు కావలసి వస్తే అప్పుగా గాని లేకపోతే డబ్బు యిచ్చి కొనుకున్నా గాని - ట్రాన్స్‌మిషన్ లైన్సు సరిగా ఉండాలి అవి ప్రస్తుతం లేవు. మనకున్నటువంటి the only available line between Madhya Pradesh and Andhra Pradesh is Lower Sileru and Baramar వుంది. 220 కే.వి. లైను వుంది. అది కేవలం సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు తీసుకోడానికి పనికివస్తుంది. పీక్ అవర్స్‌లో - మిగతా సమయములో అవకాశం లేదు డబ్బులు యిచ్చినా కొనుక్కునే పరిస్థితి లేదు దానితోబాటు చంద్రాపూర్ నుండి రామగుండం వరకు 400 కే.వి. లైను యిదివరకే వచ్చేదివుండెను. ఎస్ టి.పి సి. కమాన్స్ చేయవలసి వుండెను. వారు చేయలేదు. దాని గురించి ఆలోచన లేదు. అది కమాన్స్ చేయకపోతే Even if other States are ready to spare electricity, we are not able to take for want of lines. అంతేగాకుండా వర్ధ మరియు నిజామాబాదు నుండి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీస్ వారు ట్రాన్స్‌మిషన్ లైన్సు వేసేదానికి ప్రపోజలు వుండెను. అది కూడ వేయలేదు. వాటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుంటూ ఎగ్జిక్యూటివ్ విషయము ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. యాక్చువల్ కాస్ట్ ఒక యూనిట్‌కి 85 పైసలు అవుతుంది. మిగతా రాష్ట్రాలనుండి తెప్పుకుంటే 95 పైసలు అవుతుంది. దానివల్ల దాదాపు 15, 16 కోట్లు అదనపు భారము పడుతుంది. కాబట్టి యీ అంశాల గురించి ఆలోచించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను ఇకపోతే థర్మల్, హైడ్రో ఎలక్ట్రిసిటీ జనరేషన్ ... గారు చెప్పారు,

ఫిగర్సు యిచ్చారు. గతములో ఒక పొరపాటు జరిగింది. థర్మల్, హైడ్రో ఎలక్ట్రిసిటీ 2·1
రేషియో 3:1 వుండాలనుకుంటున్నాము. కాని అది జరుగలేదు గతములో దానివల్ల మ·
బాధాకరమైనటువంటి పరిస్థితులు కలిగినవి గతంలో విద్యుచ్ఛక్తి యొక్క మొత్తం ఉత్పాదక శక్తి – స్థాపక శక్తి – థర్మల్ విభాగములో – 1980–81లో దాదాపు 55 పర్సెంటు వుంటే యిప్పుడు కేవలము 35 పర్సెంటుకు తగ్గింది. బాధ్యులు ఎవరైనప్పటికీ గణనీయంగా తగ్గిపోయింది. జలవిద్యుత్ శక్తి ఉత్పత్తి చూస్తే 55 శాతం నుంచి 67 శాతం వరకు పెరిగింది. ఏ మంత్రులు అయినా – కాంగ్రెస్ మంత్రులైనా, తెలుగుదేశం పార్టీ మంత్రులైనా వర్షాలు బాగా పడితే మనకు ఎలక్ట్రిసిటీ వస్తుంది. వర్షంమీద ఆధారపడే దుస్థితి మనకు ఏర్పడింది. మనకు ఉత్పత్తి అవుతున్న ఎలక్ట్రిసిటీలో దాదాపు 21 శాతం మనం పంపిణీలో నష్టపోతున్నాము. పాత టెక్నాలజీ, పాతపడిన యంత్రాంగం వలన 20 నుంచి 30 కోట్ల రూపాయలవరకు మనం నష్టపోతున్నాము. ఇవన్నీ చెకప్ చేసుకుంటే ఎన్నో కోట్ల రూపాయలు మనకు అదనంగా ఆదా అయ్యే అవకాశం ఉంది. విజయవాడ థర్మల్ స్టేషను గురించి, మణుగూరు, ముద్దనూరు థర్మల్ స్టేషన్సు గురించి చెప్పారు అన్నింటికన్నా ముఖ్యంగా కరీంనగర్‌లో స్థాపించాలని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూగారికి ఒక కోరిక ఉండేది. ఆ కోరికను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కనుక ఈ మంత్రిగారు తీర్చాలని మనవి చేస్తున్నాను. కరీంనగర్ జిల్లాలోని రామగుండంలో థర్మల్ స్టేషను స్థాపించడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది. 19–7–1965లో ఫౌండేషన్ స్టోన్ వేశారు మీరు. ఖమ్మం జిల్లాలోని మణుగూరులో థర్మల్ స్టేషను పెట్టాలని అన్నా, కరీంనగర్ జిల్లా రామగుండంలో థర్మల్ స్టేషను పెట్టాలని అన్నా మీకు అక్కడ బొగ్గు ఉంది, గోదావరి నీరు ఉంది. మీరు వాటిగురించి ఆలోచించడం లేదు మీరు బడ్జెటులో చెప్పలేదు. అసలు మీకు ఆ ఆలోచన లేదు. ఇప్పుడు అక్కడ బి స్టేషను అని ఏదైతే ఉందో దానిలో మీరు ఎంత అంటే అంత విద్యుచ్ఛక్తి జనరేట్ అయ్యే అవకాశం ఉంది. కనుక గౌరవనీయులైన మంత్రిగారు ఖమ్మం జిల్లాలోని మణుగూరులో కరీంనగర్ జిల్లాలో రామగుండంలో థర్మల్ స్టేషనులు స్థాపించడానికి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను ఈనాడు కొన్ని సూపర్ థర్మల్ పవర్ స్టేషన్సు ఉన్నాయి. తమిళనాడులోను, ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ జిల్లాలోను ఉన్నాయి. అక్కడినుంచి మనకు సరైన వాటా రావడం లేదు. ఎన్ టి·పి·సి·లో ఉత్పతి అవుతున్నటువంటి కరంటులో మన దక్షిణ భాగంలో లేకపోయినా గోవాకు ఎలక్ట్రిసిటీ ఇస్తున్నారు. ఎన్·టి·పి·సి·వారు ఎన్·టి·పి·సి·వారి యొక్క ప్రవర్తన మన రాష్ట్రంలో ఒక ఈస్టు ఇండియా కంపెనీ మాదిరిగా ఉంది. గతంలో శాసనసభలో ఒక ప్రశ్న అడిగితే వారు 4సంవత్సరాలు బాధపడుతూ సమాధానం ఇచ్చారు. లక్షల ఎకరాలు సాగు చేసే నీటిని మన దగ్గరనుంచి ఎన్·టి·పి సి· వారు తీసుకొంటున్నారు. మన ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారితో ఇరిగేషను డిపార్టుమెంటువారితో అగ్రిమెంటు లేకుండా నీరు తీసుకొనిపోతున్నారు. దానికి కొంత డబ్బు చెల్లించారట. ఎందుకు నీరు తీసుకొంటున్నారు? దానిమీద అయినా మీరు కొంత ఎలక్ట్రిసిటీ తీసుకోవచ్చు కదా. కరీంనగర్ జిల్లాలో ఉన్న కేసోరాం సిమెంటు ఫ్యాక్టరీకి ఎప్·సి·ఐ·కి మిగిలిన వాటికి తీసుకోవచ్చు. ఎన్ టి·పి·సి·లో మనకు వచ్చే వాటా కేవలం 27·8 శాతం మాత్రమే. ఇది సరిపోదని కేంద్రప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా ఇవ్వలేదు. ఇప్పుడు మనకు కావలసినటువంటి షేర్ మనం తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

కల్పాక్కం అణువిద్యుత్ కేంద్రంలో ఒక విచిత్రమైన ఆలోచన ఉంది. మన రాష్ట్రంలో చూడండి మిగిలిన రాష్ట్రాలలో చూడండి. వారు ఏవిధంగా సక్రమంగా పవర్ స్టేషన్లు ఉపయోగించుకొంటున్నారో చూడండి. ఆ కల్పాకం అణు విద్యుత్ కేంద్రంలో ఫస్టు ఫేజులో 235 మెగావాట్లు ఉత్పత్తి అవుతున్నది అదంతా తమిళనాడుకు సరిపోతున్నది. ఇక్కడ మన షేర్ ఇవ్వడం లేదు ఎన్.టి.పి.సి.లో తమిళనాడులో ఫస్టు ఫేజులో వచ్చేటటువంటి మొత్తం ఉత్పత్తి తమిళనాడు ప్రభుత్వం తీసుకొంటున్నది రెండవ ఫేజులో సగం తమిళనాడు తీసుకొంటున్నది. మిగిలిన సగం మన మూడు రాష్ట్రాలు పంచుకొంటున్నాయి. కల్పాకం అణు విద్యుత్ కేంద్రం రెండవ భాగంలో ఆంధ్రప్రదేశ్‌కు 40 మెగావాట్లు వాటా లభిస్తున్నది. నైవేలీ మొదటి భాగం ఉత్పత్తి చేస్తున్నటువంటి 600 మెగావాట్లలో మొత్తం తమిళనాడుకే పోతున్నది అందులో రెండవభాగం ఉత్పత్తి చేస్తున్న 630 మెగావాట్లలో కేవలం 97 మెగావాట్లే మాత్రమే ఆంధ్రప్రదేశ్‌కు లభిస్తున్నది. ఆయా రాష్ట్రాలలో వారు ఖచ్చితంగా ఉపయోగించుకొంటున్నారు. కాని మనకు రావలసిన షేర్ మనకు రావడం లేదు.

చమురు, సహజ వాయువుల కమిషను గురించి మంత్రిగారు ఎన్నో విషయాలు చెప్పారు సెంట్రల్ గవర్నమెంటు పర్మిషను ఇస్తున్నట్లు, ఎన్నో కార్యక్రమాలు తీసుకొని వస్తున్నట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఇవన్నీ మనం సాధించుకోవాలంటే మీరు అధికారులను మళ్ళీ కూర్చోబెట్టి డిస్కస్ చేయండి. ఈ రాష్ట్రంలో ట్రాన్స్‌మిషను లైన్ల బాధ ఉంది. కరీంనగర్‌లో 220 కే.వి. లైను వేద్దామని అనుకున్నా మీరు చేయలేక పోయారు. మన రాష్ట్రంలో మన అవసరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి మోటారు కనెక్షన్లు పెరిగిపోతున్నాయి. అందుచేత అన్ని పార్టీల నాయకులతో, అధికారులతో అవసరమైతే చర్చచేసి ప్రపంచ బ్యాంకునుంచి లోను తీసుకునేటటువంటి కార్యక్రమాలు ప్రారంభించి చేస్తే తప్ప మన బడ్జెటులో మీరు ఎంత పెట్టుకున్నప్పటికీ అది చాలవని మనవి చేస్తున్నాను.

ఇక లా అండ్ ఆర్డరు సమస్యకు వచ్చినప్పుడు లా అండ్ ఆర్డరు లేనే లేదు. కనుక చర్చ కూడా ఎవరికోసం చేస్తున్నామనే భావన ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొత్తం టోటల్ ఆంధ్రప్రదేశ్‌కు ఎక్స్‌టెండ్ అవుతుందా లేకపోతే కొన్ని జిల్లాలకేనా అనేటటువంటి భావన ఉంది. ఈనాడు లాండు రిఫారమ్సు ఈ ప్రభుత్వం చేయవలసిన అవసరం లేకుండా అక్కడ నక్సలైట్సులోని వివిధ వర్గాలవారు లాండు రిఫారమ్సు ఇంప్లిమెంటు చేస్తున్నారు రెవిన్యూ రికార్డ్సు తీసుకొంటున్నారు. ఈ విషయం రెవిన్యూ మంత్రిగారికి తెలుసు. వారికి తెలిసినా వారు ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. లాండు రికార్డ్సు తీసుకొని వారు పోర్జరీ చేస్తున్నారు. మీరు 10 ఎకరాల కన్నా ఎక్కువ ఉంది కనుక వేరే వారికి అది రిజిస్ట్రేషన్ చేయాలని అంటున్నారు. 10 ఎకరాలు ఉండాలనే చట్టం రెవిన్యూ మంత్రిగారు తీసుకొని వస్తే తీసుకొని రండి మన అసమర్థతవల్ల గ్రామాలలో వారు డిక్లేర్ చేసి వారు ఇంప్లిమెంటు చేస్తున్నారు. ఇది ప్రభుత్వము యొక్క అసమర్థతను స్పష్టం చేస్తున్నది నక్సలైట్సుపైన మీకున్నటువంటి వైఖరివల్ల శాంతిభద్రతల సమస్యలను పరిష్కారం చేయడంలో మీకున్నటువంటి వైఖరివల్ల ఈ రాష్ట్రంలో నేరాల సంఖ్య చాలా పెరిగి పోయింది. టైము లేదు కనుక నేను ఆ డిటెయిల్సులోకి పోవడం లేదు. కేవలం రెండు నెలల్లో 332 మర్డర్సు చేయించడానికి అవకాశం కల్పించింది ఈ ప్రభుత్వం. రేపులు 103

అయ్యాయి. ఈ రేప్‌లు జరగడానికి చెన్నారెడ్డిగారో, రోశయ్యగారో బాధ్యులని నేను అనడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం విఫలమయింది కాబట్టి ఈ అవకాశం తీసుకుని లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేయడం జరుగుతున్నదని మాత్రం చెప్పదలచుకున్నాను. కిడ్నాపులు, ఎబ్డక్షన్సు 153 అయ్యాయి. దొంగతనాలు 3528 జరిగాయి. అందులో తెలుగుదేశం సభ్యులు ఒకరి ఇంటిలో కూడా జరిగింది రాబరీస్ పెరిగాయి, డొకాయిటీస్ పెరిగాయి. ఎక్స్‌ట్రీమిస్ట్స్ గురించి ఫైరింగ్స్ గురించి అడిగితే ఐ.జి. నుంచి ఏ సమాచారం మాకు ఇవ్వడం లేదు. డౌరీ డెత్స్ కింద 70 మంది ఆడపడుచులు శాంతి భద్రతలు లేనందున చంపబడ్డారు ఉస్మానియా ఆస్పత్రిలో గానీ గాంధీ ఆస్పత్రిలో గానీ కాలిన గాయాలతో...

శ్రీ కె రోశయ్య:- ఐ.జి గారు సమాచారం ఇవ్వకపోవడం అనేది ఇప్పుడు కొత్తగా జరిగిందా ఇదివరకు నుంచి ఉన్నదేనా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను ఇదివరకు ఆలోచించలేదు. కాంగ్రెసు ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందని చెపుతున్నాను. I am not complaining with the earlier Government. It was very peaceful ఆస్పత్రులలో కాలిన గాయాలతో ఎడ్మిట్ అవుతున్న స్త్రీల విషయంలో ఎఫ్.ఐ.ఆర్. కూడా పెట్టడం లేదు. They are not at all furnished.

మిస్టర్ స్పీకర్:- మీరు ఎలా చెప్పగలరు?

Sri Ch. Vidyasagara Rao:- It was occurred to our mind as to what is happening in the State. There is no law and order. No case is being filled. Number of cases are coming there. బాల్‌రెడ్డిగారు మార్చురీ విషయంలో ఒక ప్రశ్న వేసివున్నారు. ఎలక్ట్రిసిటీ లేక జనరేటర్ లేక శవాలు కుళ్ళి వాసన వస్తున్నాయని చెప్పారు. మార్చురీకి ఎలక్ట్రిసిటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. రుణ విముక్తి గురించి ప్రభుత్వం ముందుకు రావాలి. గతంలో ఒక నిర్దిష్ట కాలంలో అసలు కడితే వడ్డీ మాఫీ చేశారు తెలుగుదేశం ప్రభుత్వంలో దానివల్ల ఎంతోమంది బెనిఫిట్ పొందారు. A daring step was taken by that Government and they have also reimbursed that amount of Rs.98 crores. ఈరోజు కేంద్రప్రభుత్వంలో దండావతేగారు.చెప్పారు. మేము చేస్తున్నాము-మీరు కూడా చేయండి, మేము సహాయం చేస్తాము కాబట్టి మీరు ముందుకు రండి - ఒక నిర్ణయం తీసుకుని మీ జవాబులో చెప్పండి. ఈ రాష్ట్ర రైతాంగానికి ఏమి ఇవ్వబోతున్నారని రైతుల రుణవిముక్తి చేయడానికి ముందుకు రావాలని కోరుతున్నాను. ఏ పార్టీ అయినా ఒక విషయం ఆలోచించాలి - పని పిల్లలు, వారు కాబోయే భావి భారత పౌరులు, లక్షలాది మంది, 14 సంవత్సరాల లోపు పిల్లలు, ఊరు ఊరా, వాడ వాడా తిరుగుతూ ఇతరులు పారేసిన కూడు తింటున్నారు. గనుల్లో, క్వారీల్లో ప్రమాదకరమైన స్థలాల్లో పనిచేస్తున్నారు అట్లా 14 సంవత్సరాలలోపు పిల్లలు ఎంతమంది ఉన్నారో సర్వే చేయించి, ఒక నివేదిక తయారు చేయండి Juvaline and Deliquency Act, Child Labour Publication Act, etc., మొదలైన లోపభూయిష్టమైన చట్టాలను సవరించండి. ఇటువంటి పిల్లల విషయంలో యూనిసెఫ్ వారు విజయవాడలో ఒక

సర్వే చేశారు. దాదాపు కొన్నివేల మంది బాల కార్మికులు ఉన్నట్లు కనుగొన్నారు. మీరు కూడా ఒక సర్వే జరిపించి యావత్ భారతదేశంలో ఒక కొత్త సాంప్రదాయం మొదలుపెట్టే విధంగా ఒక కార్యక్రమం తీసుకురండి. మార్కాపురంలో పలకల పరిశ్రమలో అయిదుకోట్ల రూపాయలతో స్వయం ఉపాధి కల్పించారు. అదేవిధంగా జిల్లాలవారీగా ఒక కార్యక్రమం తీసుకోండి. ఇటువంటి పిల్లలకు స్ట్రీట్ షెల్టర్సు పెట్టండి. అక్కడ పోలీసు రక్షణ పెట్టండి ప్రభుత్వం తరఫున రోటరీ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థలకు పిలుపు ఇవ్వండి. కొంత బడ్జెటు రీయంబర్స్ చేయడానికి వారిని సిద్ధం చేయండి డయాబిటీస్‌తో బాధపడుతున్న పిల్లలు ఉన్నారు. వారిని లోపల ఉంచి ఇన్సులిన్ ఇవ్వాలి. వారు బయటకు వచ్చి మందు లేక చచ్చిపోతున్నారు. వారిని బయటికి పోకుండా వార్డు బోయస్‌గా ఆస్పత్రులలో నియమించండి పిల్లలకు సంబంధించిన చట్టాలు ఎంతో లోపభూయిష్టంగా ఉన్నాయి- వాటి స్థానంలో ప్రగతిశీలకమైన చట్టాలను తీసుకురావలసిందిగా కోరుతున్నాను.

Chairman:- The House is adjourned to meet again at 8-30 A.M. tomorrow.

(The House then adjourned to meet again at 8-30 A.M., the next date i.e., Thursday, the 22nd March, 1990.)